RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 345 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, మార్చి, 22, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## సీఎం రేవంత్‌తో నాబార్డ్ చైర్మన్ భేటీ..

### తక్కువ వడ్డీకి రుణాలివ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్, మార్చి,21,తెలంగాణ పత్రిక : కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ అధికారులు భేటీ అయ్యారు. సీఎంకు శాలువాతో సత్కరించారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు, మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చైర్మన్‌ను కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని సీఎం కోరారు. కొత్త జిల్లాల్లో డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డ్ చైర్మన్ ప్రతిపాదించారు.

# 100 కోట్ల టన్నులు దాటిన బొగ్గు ఉత్పత్తి





న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 202324 (2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు) 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు.

## భారత్ తమ దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది..: బీఎల్‌ఏ



న్యూఢిల్లీ,మార్చి 21: పాకిస్తాన్ వరసగా దాడులకు గురవుతోంది. ముఖ్యంగా బలూచిస్తాన్‌లో "బలూచ్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్ఏ)" పాక్ ఆర్మీపై దాడులు చేస్తోంది. బలూచిస్తాన్ విముక్తి కోసం పోరాడుతోంది. కొన్ని రోజుల క్రితం, క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జఫర్ ఎక్స్‌ప్రెస్‌ని హైజాక్ చేసి, 200 మందికి పైగా పాక్ ఆర్మీ, ఐఎస్ఐ సిబ్బందిని హతం చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకే పాక్ భద్రతా సిబ్బంది కాన్వాయ్ లక్ష్యంగా బీఎల్ఏ విరుచుకుపడింది. ఈ ఘటనలో 90 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. అటు ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో పాక్ తాలిబన్లు తీవ్రంగా దాడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్, భారత్ ప్రమేయం ఉందని ఆరోపణలు చేస్తోంది. పాకిస్తాన్‌లో భారత్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని, తమ దేశాన్ని అస్థిర పరచడానికి ప్రయత్నిస్తోంది అక్కడి నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే

# "భాషా" సమస్యలు..

### ఇకపై భాష పేరుతో విభజన జరగకూడదు..

### తమిళనాడు హిందీ వివాదం నేపథ్యంలో షా వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ,మార్చి 21:** 'హిందీ' భాషపై తమిళనాడు, కేంద్రం మధ్య వివాదం చెలరేగిన నేపథ్యంలో శుక్రవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. భాష పేరుతో దేశంలో ఇప్పటికే తగినంత విభజనలు జరిగాయి, ఇకపై అది జరగకూడదు" అని ఆయన అన్నారు. జాతీయ విద్యా విధానంలో(ఎన్ఈపీ)లో భాగంగా త్రిభాష సూత్రం అమలుపై తమిళనాడుతో పెరుగుతున్న వివాదం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం భాషా సమస్యల్ని తీసుకువస్తున్నాయని ఆరోపించారు. రాజ్యసభలో ప్రసంగించిన అమిత్ షా, ప్రతీ భారతీయ భాష దేశానికి ఒక నిధి లాంటిదని అన్నారు. హిందీ ఏ భారతీయ భాషతోనూ పోటీ పడదని, అది ఇతర భాషలకు స్నేహితుడు మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ నుంచి రాష్ట్రాలతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కమ్యూనికేషన్లు వారి సొంత భాషల్లోనే జరుగుతాయని రాజ్యసభకు తెలియజేశారు. ఇటీవల, త్రిభాష విధానంపై తమిళనాడు ప్రభుత్వం అనుమానాలు వ్యక్తం చేసింది. "హిందీ"ని బలవంతంగా తమ రాష్ట్రంపై రుద్దేందుకు కేంద్ర ప్రయత్నిస్తోందని, ఇది ఆర్ఎస్ఎస్ ప్లాన్ అంటూ డీఎంకే ప్రభుత్వం, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు

## కర్ణాటక అసెంబ్లీలో...

# గందరగోళం

## 18మంది బీజేపీ ఎమ్మెల్యే సస్పెండ్

**బెంగళూరు,మార్చి 21:** కర్ణాటక అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 4 శాతం ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పీకర్ పోడియం వెల్‌లోకి దూసుకెళ్లేందుకు యత్నించారు. పోడియాన్ని చుట్టిముట్టి నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ఎంత వారించినా ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గలేదు. దీంతో 18 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి 6 నెలల పాటు సస్పెండ్ చేస్తూ స్పీకర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిణామంతో అసెంబ్లీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ మార్షల్ బయటకు పంపేశారు. దీంతో



ప్రభుత్వ తీరుపై బీజేపీ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. ప్రభుత్వ విధానాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.కాగా హనీట్రా ప్వ్యవహారంపైనా అంతకుముందు అసెంబ్లీ దద్దరిల్లింది. మంత్రులు సహా చాలా మంది అధికార పార్టీ నేతలపై ఆరోపణలు ఉండటంతో సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ ఎమ్మెల్యేలు ఆందోళన నిర్వహించారు.

# మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి



### - రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మార్చి 21:** వేసవిలో మంథని నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అధికారులకు దిశ, నిర్దేశం చేశారు. కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని కాటారం, భూపాలపల్లి డివిజన్లలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.సబ్ డివిజన్ పరిధిలో 30 బోర్లు నిర్మానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అవసరం ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు.కాటారం సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో మినీ స్టేడియం, చిల్డ్రన్ పార్కు నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు.గ్రామాలలో సోలార్ పవర్ ద్వారా నీటి మోటార్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.


# "అప్పులు ఆకాశంలో..అభివృద్ధి పాతాళంలో"

### - తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీల వినూత్న నిరసన

### - కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలవుతాయా? బీఆర్ఎస్ ప్రశ్నలు అంటూ బీఆర్ఎస్ ఆగ్రహం



**హైదరాబాద్, మార్చి,21,తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.58 లక్షల కోట్ల అప్పు చేసినప్పటికీ అభివృద్ధి పనులు శూన్యంగా ఉన్నాయని ఆరోపిస్తూ, ఎమ్మెల్సీలు ప్లకార్డులతో నినాదాలు చేశారు. "అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో" అంటూ నినాదాలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఎటువంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. "అప్పు రూ. 1,58,000 కోట్లు %–% అభివృద్ధి శూన్యం" అని రాసిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆరోపించారు. 'రూ. 1.58 లక్షల కోట్ల అప్పు చేసి ఎంత మంది మహిళలకు రూ. 2,500 ఇచ్చారు?" అని ప్రశ్నించారు. అలాగే, "ఎంతమంది వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇచ్చారు?" అని నిలదీశారు. అంతేకాకుండా, "రూ. 1.58 లక్షల కోట్ల అప్పు చేసి ఎంతమ ంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారు?" అని నినాదాలు చేస్తూ, యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీని గుర్తు చేశారు. "ఎంతమందికి తులం బంగారం ఇచ్చారు?" అంటూ 'కల్యాణమస్తు' పథకం కింద ఇచ్చిన హామీలపైనా ప్రశ్నలు సంధించారు.



## యాంకర్ శ్యామలకు హైకోర్టులో ఊరట..

హైదరాబాద్, మార్చి,21,తెలంగాణ పత్రిక : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టులో ఊరట దక్కింది.. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసినందుకు ఇటీవల హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం విదితమే కాగా.. దీనిపై హైకోర్టును ఆశ్రయించారు శ్యామల.. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత.. శ్యామలను అరెస్టు చేయవద్దంటూ పోలీసులను ఆదేశించింది.. దీంతో, ఆమెకు బిగ్ రిలీఫ్ దక్కినట్టు అయ్యింది..

## టిఆర్ఎస్ విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



సదాశివపేట, మార్చి 21,(తెలంగాణ పత్రిక ) అసంఘూతరంగా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమంటే అరెస్టు చేస్తారా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఈరోజు అసంఘూతరంగా కార్మికులైన భవనిర్మానం ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటే ముందస్తుగా ఇంటి వద్దకు పోలీసులు వచ్చి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి ప్రవీణ్ కుమార్ అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అని పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కార్మికుల గురించి అడిగితే పోలీసులను పెట్టి అరెస్ట్ చేయడం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తామంటే చలో హైదరాబాద్ వెళ్తామంటే ఇంటిదగ్గర ఉదయం ఆరు గంటలకు వచ్చి అరెస్టు చేశారు జిల్లా వ్యాప్తంగా ఉన్న అరెస్టు చేసిన సీఐటీయూ నాయకులను తక్షణమే విడుదల చేయాలని అసంతరంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ కూడా అరెస్ట్ చేశారు

## పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని

# తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి



తెలంగాణ పత్రిక మార్చ్ 21సంగారెడ్డి జిల్లా పదోతరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శుక్రవారం 21 నుండి వచ్చే నెల 2 వవరకు 10వ తరగతి పరీక్షలు. ఎలాంటి అక్రమాలు అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంగారెడ్డి పట్టణంలోని రిషి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. 21 నుండి వచ్చేనెల 2 తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి జిల్లాలో 122 పరీక్ష కేంద్రాలు, 22 వేల 423 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాల అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మరోసారి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పొలాలలో పారుతున్న కాలేశ్వరం నీళ్లు

# కేసీఆర్, హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం



నంగునూరు, మార్చి 21 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామంలోని రైతుల పొలాలకు కాలువల ద్వారా కాలేశ్వరం నీరు పరవళ్ళు తొక్కుతోంది. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కాళేశ్వరం నీళ్ళు తమ పొలాల్లో పారుతుండడంతో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. రంగనాయక సాగర్ నుండి రాజగోపాల్ పేట పెద్ద చెరువు చేరే కాలువ నుంచి రైతుల పొలాలకు కాలువల ద్వారా నీరు సరఫరా అవుతోంది. రైతులు మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో కరవును చూశామని, గత పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కరవు తీరిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టుల నిర్వహణలో అవగాహన రాహిత్యం వల్ల ప్రజలు కరవును ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయినా సిద్దిపేట నియోజకవర్గంలో కే సీ ఆర్ ఆశీర్వాదంతో హరీశ్ రావు కృషితో సాగునీరు అంది పంటలు సమృద్ధిగా పండుతున్నాయని కొనియాడారు. సిద్దిపేట నియోజకవర్గానికి హరీశ్ రావు లాంటి సమర్థవంతమైన నాయకుడు దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంన్నర గడుస్తున్నా ఆరు గ్యారంటీలు ఇప్పటివరకు అమలు కాకపోవడం సిగ్గుచేటని అన్నారు. గతంలో ఎండాకాలంలో చెరువులు కుంటలు మత్తళ్లు దూకడం చూడలేదని, ఆ ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీమంత్రి తన్నీరు హరీశ్ రావులకే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి కమల్ షరీఫ్, రంగు రాజు గౌడ్, పరమాండ్ల మల్లేశం, జాజాల చందు, కోనేటి పెద్ద సత్తయ్య, నీల నాగయ్య, లక్ష్మయ్య, ముంద్రాతి యాదగిరి, ఇజారుద్దీన్, పూస కనకయ్య, బిక్షపతి, మధు, తత్తరి నాగరాజు, మోహన్, నాగరాజు, బాలయ్య, మల్లేశం, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి రూ.3 లక్షల విరాళం



నంగునూరు, మార్చి 21 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట ప్రాథమిక పాఠశాల ప్రాథమిక సౌకర్యాలు కల్పన కోసం అదే గ్రామానికి చెందిన రాళ్ల బండి వెంకటరమణాచారి రూ. 3లక్షల విరాళం అందించారు. నర్మెట్ట గ్రామానికి చెందిన రాళ్ల బండి వెంకటరమణాచారి హైదరాబాదులో పారిశ్రామికవేత్తగా స్థిరపడ్డారు. ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ, గేటు నిర్మాణంతో పాటు అసంపూర్తిగా మిగిలిన వంటగదిని మరమ్మత్తు చేయడానికి దాదాపు రూ. 3లక్షలు వెచ్చించడానికి రాళ్ల బండి వెంకటరమణాచారి ముందుకు వచ్చారు. దీంతో వీటిని నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజిత కుమార్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, నర్మేట మాజీ ఎంపీటీసీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో గొప్ప మనసున్న వ్యక్తులు అందించే సహాయంతో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని పాఠశాల తరపున రాళ్ల బండి వెంకటరమణాచారికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వెంకటరమణాచారిని సన్మానించారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి....

## -టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, మార్చి 21(తెలంగాణ పత్రిక): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని బద్దిపడగ గ్రామంలో రూ. 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం నాడు టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్ తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ మంజూరు చేయించిన నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ అన్ని విధాల అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని వాపోయారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్న హరీశ్ రావు ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఆరోపణలు చేయడం తగదన్నారు. అన్ని గ్రామాలను ప్రభుత్వం సమాన స్థాయిలో అభివృద్ధి చేస్తుందని, ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, రాగుల కనకయ్య, చేర్యాల బాలయ్య, నీల రమేష్, డబ్బెట మహేష్, రేణుక, తారవ్వ, మణవ్వ పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు

## - కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల మాజీ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్ - కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు -అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆత్మ రాములుకు ఘనసన్మానం



నంగునూరు, మార్చి 21(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, ఏ పదవి ఎవరికి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నూతనంగా నియమితులైన సాదుల ఆత్మ రాములును కాంగ్రెస్ పార్టీ తరుపున మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్ ఎస్ య ఐ , యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో పని చేశారని గుర్తుచేశారు. న్యాయవాద వృత్తిని విజయవంతంగా కొనసాగిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయపరమైన సలహాలు ఇచ్చారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులపై తన వాదనలు వినిపించి, పార్టీ కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారన్నారు. ఆత్మ రాములు సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని తెలిపారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇదే నిదర్శనమన్నారు. త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తుందని, కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోజు రాములు, పోల్ రెడ్డి నగేష్, నవీన్, అభిరామ్, లడ్డు, మహేందర్, శ్రీధర్, బొజ్జ గోపి, రమేశ్ తదితరులుహాపాల్గొన్నారు.

# పరీక్ష లు బాగా రాయండి

## అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి ఎలాంటి ఇబ్బంది రావద్దు



కొల్చారం/ తెలంగాణ పత్రిక/మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం.కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.

విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈరోజు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 10402 హాజరు కావాల్సి ఉండగా, 10,373 మంది హాజరయ్యారని, వివిధ కారణాల చేత29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి...

## - బిక్షాటన చేసి నిరసన తెలిపిన పంచాయతీ కార్మికులు





నంగునూరు, మార్చి 21(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ సీఐటీయూ మండల కమిటీ శుక్రవారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా పెండింగ్ వేతనాలపై చర్చించారు. బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నానా తంటాలు పడుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న పంచాయతీ కార్మికులకు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా ప్రతినెల ఒకటో తారీకు నాడు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ ఎస్ ఐ, పి ఎఫ్ లు వర్తింపజేయాలన్నారు. జీవో నెంబర్ 51 రద్దు చేసి, జీవో నెంబర్ 60 అమలు చేస్తూ కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని కోరారు. లేనిచో ఈనెల 25 న ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో తమ రాష్ట్ర నాయకత్వం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా ఉద్యమిస్తామని, సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రెండు మూడు రోజులలో పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షుడు పిల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, ఉపాధ్యక్షురాలు జీడి కంటి కనకవ్వ, కార్యదర్శి బిళ్ళం బాలయ్య, అంకని పరుశరాములు, దేవులపల్లి రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# చద్దన్నం తింటే సంపూర్ణ ఆరోగ్యం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(తెలంగాణ పత్రిక) :రోజు చద్దన్నం తినడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని మన చద్దన్నం ఫ్రాంచైజ్ నిర్వాహకులు డాక్టర్ భాస్కర్ పసల, ఎస్. క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో గ్లోబల్ హీలింగ్ సెంటర్ ముందు వారు మన చద్దన్నం ఫ్రాంచైజ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చద్దన్నంతో ఏ కాలంలోనైనా మేలే జరుగుతుందని, ఎండాకాలలో మరింత బాగా ఉపయోగపడుతుం దన్నారు.చద్దన్నం పేగుల్లో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుందని తెలిపారు.పేగులను ఆరోగ్యంగా ఉంచటంతో పాటు రోగ నిరోధకశక్తిని కూడా పెంపొందిస్తుం దని చెప్పారు.శరీరానికి మంచి బలాన్ని అందిస్తుందన్నారు.గుండె, ఎముకల ఆరోగ్యానికి,బరువు తగ్గటంతో పాటు జీర్ణక్రియల సమస్యలు తగ్గుతాయని అన్నారు. మనం తినే ఆహారమే మన ఆరోగ్యానికి ఔషధంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ పోషకాలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలన్నారు.తమ వద్ద నాచురల్ ఆహార పదార్థాలు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వై.గిరి తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## విజ్ఞానశాస్త్ర విజయం

అనుకోని పరిస్థితుల్లో అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీత విలియమ్స్‌తో పాటు, ఆమె సహచర వ్యోమగామి బుచ్ విల్మోర్ క్షేమంగా భూమికి తిరిగిరావడం విజ్ఞానశాస్త్రం సాధించిన మరో విజయం! కేవలం ఎనిమిది రోజుల పరిశోధనల కోసం గత ఏడాది జూన్ ఐదున అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు వెళ్లిన సునీత, విల్మోర్‌లు అనూహ్యంగా 286 రోజుల పాటు అక్కడే ఉండాల్సి వచ్చింది. సొంత ఊరికి, అయిన వారికి ఆ మాట కొస్తే భూగోళానికే దూరంగా ఇంత సుదర్ఘీకాలం ఉండటమంటే మామూలు విషయం కాదు! నాలుగైదు రోజులు ఇంటికి దూరంగా గడపడమంటేనే మనలో చాలా మంది విలవిలలాడిపోతారు. అటువంటిది, ఎప్పుడు తిరిగివస్తారో, అసలు తిరిగి వస్తారో రారో తెలియని స్థితి! ఈ సందిగ్ధత, గందరగోళం మనకే కాదు, భూమికి సుదూరంగా ఎక్కడో అంతరిక్ష కేంద్రంలో ఉన్న సునీత, విల్మోర్‌లకు కూడా తెలుసు! కానీ, వారు ఏ నాడూ తమ మనోధైర్యాన్ని కోల్పోలేదు. అంతరిక్షంలో ఉండిపోయిన ఈ తొమ్మిది నెలల ఈ కాలంలో దిగులుతో కూర్చుండి పోలేదు. భావి తరాలకు ఉపయోగపడే ఎన్నో ప్రయోగాలను నిర్వహించారు. సునీత 900 గంటల పాటు అంతరిక్షంలో శాస్త్రీయ పరిశోధనలు చేశారు. ఈ క్రమంలో 62 గంటలకు పైగా స్పేస్ వాక్ చేసి ఆ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించారు. తమను తిరిగి తీసుకురావడానికి భూమిమీద ఉన్న సహచరులు చేస్తున్న ప్రయత్నాల పట్ల, విజ్ఞానశాస్త్రం పట్ల వారికున్న తిరుగులేని నమ్మకమే దీనికి కారణం. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 2024 జూన్ ఏడాది 13,14 తేదీల్లో వారు భూమికి తిరుగు ప్రయాణం కట్టాల్సి ఉంది. అయితే, వీరిని అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లిన వ్యోమనౌక 'స్టార్ లైనర్'లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారిని అదే వాహనంలో వెనక్కి తీసుకురావడం ప్రమాదకరమని నాసా భావించింది. అప్పటి నుండి ఎన్నో అవాంతరాలు! అంతా సిద్ధమైంది, ఈ సారి రావడం ఖాయమని అనుకునేలోగా మరో కొత్త సమస్య! దీంతో ఎప్పటికప్పుడు వారి తిరుగు ప్రయాణం వాయిదా పడేది! ఈ అవాంతరాలన్నీ దాటుకుని ఎట్టకేలకు బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని సముద్ర జలాల్లో వారు క్షేమంగా దిగడంతో ప్రపంచమంతా హర్షాతిరేకాలు వ్యక్తమైనాయి. అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమైన డ్రాగన్ వ్యోమనౌకలో వారు కూర్చున్న నిమిషం నుండి భూమి మీదకు క్షేమంగా చేరుకున్న చివరి క్షణం వరకు ప్రతి అంశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజానీకం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించగలగడం అపూర్వం! భూ వాతావరణంలోకి వ్యామనౌక ప్రవేశించిన సమయంలో ఉత్పన్నమైన 1,650 డిగ్రీల ఉష్ణోగ్రత, ప్లాస్మా పేరుకుపోవడం, కొద్దిసేపు కమ్యూనికేషన్ వ్యవస్థ స్థంభించిపోవడం, కొన్ని నిమిషాల పాటు ఏం జరుగుతుందో అర్ధంకాని ఉత్కంఠ, వీటన్నింటిని ఛేదిస్తూ రేడియోలో వినిపించిన కమాండర్ నిక్‌హేగ్ గొంతు, దీంతో కమాండ్ సెంటర్‌లో నెలకొన్న ఆనందం, చివరకు వ్యోమగాములు క్షేమంగా భూమికి చేరడాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలను వీక్షించేలా చేయగలిగింది మాయలు, మంత్రాలు కాదు! కేవలం విజ్ఞానశాస్త్రం మాత్రమే! దానిని మరింత ముందుకు తీసుకెళ్లి భావితరాలకు అందించే క్రమంలో ఎదురైన ఆటంకాన్ని సునీత, విల్మోర్‌లు ఇతర శాస్త్రవేత్తల సహకారంతో సమర్ధంగా ఎదుర్కున్న తీరుకు జేజేలు! భూమి గుండ్రంగా ఉందన్న వాస్తవాన్ని చెప్పినందుకు గెలీలియో అనుభవించిన శిక్ష, వ్యాధుల నివారణ పరిశోధనల్లో భాగంగా తన శరీరాన్నే ప్రయోగశాలగా మార్చిన లూయిపాశ్చర్ తెగువ నుండి, నిన్న మొన్నటి కరోనా సంక్షోభ నివారణ పోరు వరకు మానవాళి పురోగమనంలో సమిధలుగా మారిన విజ్ఞానశాస్త్ర యోధులును ఎందరిని చెప్పగలం! సుదర్ఘ ప్రయాణంలో మానవాళి అధిగమించిన మైలు రాళ్లను ఎన్నని లెక్కపెట్టగలం! అనంతమైన విశ్వాంతరాళపు నిగూఢ రహస్యాలను తెలుసుకొవాలన్న ఆకాంక్ష అనాదిగా ఉన్నదే. శాస్త్ర విజ్ఞానం మాత్రమే అందుకు దారి చూపగలుగుతుంది. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 2024 జూన్ ఏడాది 13,14 తేదీల్లో వారు భూమికి తిరుగు ప్రయాణం కట్టాల్సి ఉంది. అయితే, వీరిని అంతరిక్ష కేంద్రానికి తీసుకువెళ్లిన వ్యోమనౌక 'స్టార్ లైనర్'లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారిని అదే వాహనంలో వెనక్కి తీసుకురావడం ప్రమాదకరమని నాసా భావించింది. అప్పటి నుండి ఎన్నో అవాంతరాలు! అంతా సిద్ధమైంది, ఈ సారి రావడం ఖాయమని అనుకునేలోగా మరో కొత్త సమస్య! దీంతో ఎప్పటికప్పుడు వారి తిరుగు ప్రయాణం వాయిదా పడేది! ఈ అవాంతరాలన్నీ దాటుకుని ఎట్టకేలకు బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని సముద్ర జలాల్లో వారు క్షేమంగా దిగడంతో ప్రపంచమంతా హర్షాతిరేకాలు వ్యక్తమైనాయి. అంతరిక్ష కేంద్రానికి అనుసంధానమైన డ్రాగన్ వ్యోమనౌకలో వారు కూర్చున్న నిమిషం నుండి భూమి మీదకు క్షేమంగా చేరుకున్న చివరి క్షణం వరకు విజ్ఞాన తృష్ణ మెండుగా ఉన్న వారు మాత్రమే ముందుకొచ్చి ఎన్ని వైఫల్యాలు ఎదురైనా లెక్క చేయకుండా తమ అన్వేషణ కొనసాగిస్తారు. అందుకే. వారు ఆధునిక సమాజపు వైతాళికులు. సమాజాన్ని ముందుకు నడిపించింది అని చెప్పగల మూఢ విశ్వాసం ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. కానీ మన కళ్ల ముందు విజ్ఞానశాస్త్రం సాధించిన విజయాలను కూడా మూఢ విశ్వాసాలతో ముడిపెట్టడం ఆందోళనకరం! మానవాళిని మూఢత్వం వైపు, అంధకారం వైపు మళ్లించే ఆ తరహా కుట్రలు, కుయుక్తుల పట్ల అప్రమత్తంగా ఉండటం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

## ఆశా వర్కర్స్‌కు ఫిక్స్డ్ వేతనం రూ.18000 ఇవ్వాలి

### ఆశ వర్కర్స్ పనిభారం తగ్గించాలి -ఉద్యోగ భద్రత కల్పించాలి

### సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా- వినతి పత్రం

### -సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట, మార్చి 21,(తెలంగాణ పత్రిక ) పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలను ఇవ్వాలని, అనేక సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఆశ వర్కర్ల పైన పని భారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సదాశివపేట ఆత్మకూర్ మరియు సదాశివపేట పిహెచ్సి ల ముందు ధర్నా నిర్వహించి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆశా వర్కర్స్ గురించి కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఉస కూడా లేదు . బడ్జెట్లో నిధులు కేటాయించాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని హామీ ఇచ్చి సంవ త్సరం గడిచిపోయిన వారి గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమ న్నారు పెరిగిన ధరలకు అనుగుణంగా ఫిక్స్ వెతకం 18000 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చాలీచాలని జీతాలతో అధునపు పని భారంతో పని ఒత్తిడితో తీవ్రమైన సమస్యలు ఆశా వర్కర్స్ ఎదుర్కొంటున్నారు . గతంలో సమ్మె చేసినప్పుడు సమ్మె సందర్భంగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అవి ఇంతవరకు పరిష్కారం చేయలేదు. పారితోషకం పేరుతో ఆశా వర్కర్లను వెట్టిచాకిరి చేయించుకుం టున్నారు ఆదివారంగానే పండగపూట సెలవులు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్లో ఆశా వర్కర్స్ కు ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. అసెంబ్లీ సమావేశాల లోపు తప్పనిసరిగా హైదరాబాద్ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యశోద లావణ్య స్వరూప, మాధవి యాదమ్మ శ్రీవాణి స్వప్న అనసూయ బాలామణి మంజుల మల్లేశ్వరి నాగరాణి కవిత తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





తెలంగాణ పత్రిక మార్చ్ 21సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ సిబ్బందితో కలెక్టర్ సమీక్ష పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా , నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు , మున్సిపల్ కమిషనర్లతో కలిసి పట్టణం లోని డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి అవసరాలకు అనుగుణంగా తగినన్ని వాటర్ ట్యాంకులను సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యామ్నాయ నీటి వనరులను ఉపయోగించి పట్టణం , గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించా లని ,జిల్లా లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు . పట్టణ ప్రజలకు పరిశు భ్రమైన నీరు అందించడమే కాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అమృత జల్ 2.0 పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు ప్రతి రోజు తాగునీరు సరఫరా చేసే విధానాన్ని , రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను సందర్శించి వాటర్ క్లీనింగ్ ప్రక్రి య, నీటి నిల్వ వివరాలను అడిగితెలుసుకున్నారు . మిక్సింగ్, క్లోరినేషన్ ప్లాంట్ల నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగివుండాలని అన్నారు . సంగారెడ్డి పట్టణంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా, వేసవి కాలంలో పట్టణ పరిశు భ్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాతో పాటు పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను మెరుగు పర్చేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ , ఈ ఈ విజయలక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఎస్ సి వి కె చవాన్ , మునిసిపల్ డిప్యూటీ ఇంజనీ రింగ్ అధికారి ఇంతి యాజ్ అహ్మద్ , పబ్లిక్ హెల్త్ అధికారి కృష్ణ మోహన్ , ఏ ఈ రఘు వీర్ ,అద్దికారి అధికారులు, మున్సిపల్ అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

### ఆమనగల్లు గ్రామపంచాయతీ రికార్డులు సీజ్ చేసిన ఎంపీఓ జయలలిత



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 21:అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని ఎంపీఓ జయలలిత అన్నారు.వేములపల్లి మండలంలోని అమనగల్లు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని అమనగల్లు గ్రామ ప్రజలు ఇటీవల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు 2024 నవంబర్ 06 తేదీన ఫిర్యాదు చేశారు.డిఎల్పిఓ ఆదేశాల మేరకు వేములపల్లి మండల పంచాయతీ అధికారి జయలలిత శుక్రవారం ఆమనగల్లు గ్రామపంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులు,నిధుల దుర్వినియోగం నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు.వారి ఆదేశానుసారం తదుపరి చర్య రికార్డులను డిఎల్పిఓ కు సమర్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## జమిలీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి జవసత్వాలు -భాజపా నాయకులు కొంతం శ్రీనివాస్



పాలకుర్తి,మార్చి21(తెలంగాణ పత్రిక): ప్రపంచంలోనే పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన భారతదేశానికి నిరంతర అభివృద్ధికి జాతి సంరక్షణకు ధర్మబద్ధమైన ప్రజాపాలనకు జమిలి ఎన్నికలు అత్యంత అవసరమని బిజెపి పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.. ఒకే దేశం –ఒకే ఎన్నిక బిజెపి దృష్టి కోణం సమావేశానికి పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షత వహించగా ,భోనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ ఎన్నికలు అనేటివి 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ప్రజాస్వామ్య పండుగలా ఉండాలి. కానీ అనునిత్యం వస్తే అభివృద్ధి జరగక, నిధులు రాక , ప్రాంతీయ అసమానతలు, అవినీతి పెరిగిపోతుంది , వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల వ్యవస్థను వాడుకునే ప్రమాదం ఉంది. వీటన్నిటికీ చరమగీతం పాడి ప్రజాస్వామ్య పరిరక్షణకై ఒకే దేశం –ఒకే ఎన్నిక తీసుకురావడం జరిగింది అన్నారు.. విద్యావంతులు యువకులు, ప్రజాస్వామ్య వాదులు , సమాజం పట్ల తమ వంతు బాధ్యతగా ఈ ఎన్నికల వ్యవస్థ గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బా రాజశేకర్,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు,జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ దుంపల సంపత్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, మండల ఉ పాధ్యక్షులు సోసిటీ డైరెక్టర్ ఈర్ల రాజు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు యాదగిరి, ఎస్టీ మోర్చ మండల అధ్యక్షులు రవికుమార్,మండల నాయకులు పూజారి రమాకాంత్,యువ మోర్చ జిల్లా నాయకులు పూజారి మహేశ్,బెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సతీష్



తెలంగాణ పత్రిక మార్చ్ 21 మునిపల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మండల మునిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ , ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి మఠం వీరన్న ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమం



సదాశివపేట,మార్చి 21,(తెలంగాణ పత్రిక) సదాశివపేట పట్టణంలో 9వ వార్డులో వార్డు ప్రజల కోరిక మేరకు పిచ్చి మొక్కలు పాములు వస్తున్నాయని వాడి ఇంచార్జ్ మఠం వీరన్న దృష్టికి తీసుకెళ్లడంతో జెసిబి తో పరిశుభ్రంగా చేయించడం జరిగింది. వార్డ్ ఇన్చార్జి మఠం వీరన్న టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి,సిడిసి చైర్మన్ గడీల రామిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో వారి సహకారంతో పిచ్చి మొక్కలు తొలగింపు చేయడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణ



(తెలంగాణ పత్రిక రేగోడు మార్చ్ 21). మండల కేంద్రమైన రేగోడు లోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్త రెడ్డి, ఆర్ ఐ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబర రావు, పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వట్టుపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, నాయకులు పీర్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ఎల్పీ కార్యాలయంలో మాజి మంత్రి హరీష్ రావు ను కలిసిన ఎమ్మెల్యే మాణికరావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 2):ఈరోజు అసెంబ్లీ ఆవరణలోని బి ఆర్ ఎస్ ఎల్పీ కార్యాలయంలో మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారి పై ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హై కోర్టు తీర్పుతో హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేసిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు బిఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి యువ నాయకులు మిథున్ రాజ్ పాల్గొన్నారు

## పీపీని సన్మానించిన హుస్నాబాద్ బార్ అసోసియేషన్

నంగునూరు, మార్చి 21(తెలంగాణ పత్రిక):అదనపు జిల్లా కోర్టు పీపీగా నూతనంగా నియమితులైన న్యాయవాది సాదుల ఆత్మరాములును హుస్నాబాద్ బార్ అసోసియేషన్ శుక్రవారం సన్మానించింది. హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అద్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆత్మరాములును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యం కలుగనివ్వొద్దు..

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 21 (తెలంగాణ పత్రిక): పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్, ఎస్ ఆర్ కే డిజి హై స్కూల్, పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రశ్న పత్రాలు ఎన్ని గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరాయి... ఏమైనా సమస్యలు ఉన్నాయా హాజరు శాతం తదితరు వివరాలను పరీక్షల నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్, సెక్యూరిటీ, ఫర్నిచర్, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం అయినందున పరీక్ష రాస విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని పరీక్ష కేంద్రాలలో చల్లని త్రాగునీరు, ఫ్యాను, ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు అవసరమైన ఔషధాలు, మరుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి ఉన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పట్టణంలోని ఇందిరానగర్ జెడ్పిహెచ్ఎస్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు సమకూర్చిన సౌకర్యాలను, మరియు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాఫీగా పరీక్షలను నిర్వహించాలని పరీక్షల నిర్వహణ అధికారులను ఆదేశించారు.

# నాంపల్లి వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## - డాక్టర్ భవాని సేవలు అభినందనీయం



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 21: నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి వైద్య సేవలందిస్తున్నందుకుగాను పీహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ భవాని ని,సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్,ఈ డి డి,ఏ ఎన్ సి తో పాటు అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేయడమే కాకుండా ,ఏ ఆసుపత్రిలో లేనివిధంగా నాంపల్లి పీహెచ్సిలో 7 మంది ఇన్ పేషెంట్లు ఉండడం చూసి జిల్లా కలెక్టర్ ఆసుపత్రికి వచ్చిన ఇన్ పేషెంట్లతో మాట్లాడారు.ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని ?డాక్టర్ అందర్నీ పరీక్షిస్తున్నారా? అని అడిగారు .డాక్టర్ భవాని మేడం మంచి వైద్య సేవలు అందిస్తున్నారని అందువల్ల తాము నాగర్ కర్నూల్ నుండి ,హైదరాబాద్ నుండి వచ్చామని ఇద్దరు పేషెంట్లు కలెక్టర్ కు తెలిపారు.కాగా శుక్రవారం జిల్లా కలెక్టర్ హెచ్ సి ని సందర్శించే సమయానికే 73 మంది ఓపి పేషెంట్లు వైద్య సేవలు పొందడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని అభినదించారు.డాక్టర్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి రోగులు ఆసుపత్రికి వస్తున్నారని? అడిగారు. బాలికల హాస్టల్ కు రెగ్యులర్ గా వెళ్తున్నారా ? అక్కడ సమస్యలు ఏంటని ప్రశ్నించగా? విద్యార్థినిలు చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని డాక్టర్ భవాని సాగర్ జిల్లా కలెక్టర్ తెలుపగా, బాలికలు రక్తహీనతతో బాధపడకుండా వారికి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రి పరిధిలో ఇప్పటివరకు జరిగిన శిశు మరణాల సంఖ్యను అడిగగా గత సంవత్సరం డిసెంబర్ వరకు 6 కేసులు నమోదు కాగా, అనంతరం ఈ మూడు నెలల్లో ఎలాంటి శిశు మరణాలు లేవని డాక్టర్ తెలిపారు.శిశు మరణాలు లేకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని , రక్తహీనత లేకుండా మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ఎండకు వెళ్లకుండా తగువిధంగా తాగు నీటితో పాటు, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఆటో క్లేవ్, ఫీటల్ డాప్లర్ ,సర్జికల్ పరికరాలను మంజూరు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగది, డైనింగ్ ,తరగతి గదులు, భోజనం అన్నిటిని పరిశీలించారు. వంటగదితోపాటు, డ్రైనింగు, పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ,ప్రత్యేకించి గ్యాస్ స్టవ్ ను రోజు శుభ్రం చేయాలని సూచించారు. 5 వ తరగతి, 10 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలు ప్రత్యేకంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, క్రమ పద్ధతిలో లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్తినిలకు పలు ప్రశ్నలు వేయడం ద్వారా జవాబులు రాబట్టి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ వెంట నాంపల్లి తహసిల్దార్ జి .దేవా సింగ్, ఎంపీడీవో శ్రీనివాస శర్మ, ఎంపీఓ ఝాన్సీ, తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం
## - సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 21:ఆలేరు మండలం శర్బన పురం గ్రామంలో స్థానిక ఎన్నికలు–ఓటరు చైతన్యం పై శుక్ర వారం రోజున ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మరియు సిపిఎం పార్టీ ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ..ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధమని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో రాజకీయాలు పూర్తిగా డబ్బుమయమై,స్వార్థపూరితమై ఓటు వేసే ప్రజలను పాలకులు చిన్న చూపు చూస్తూ తమ బానిసలుగా భావిస్తూ డబ్బులు ఇస్తే మద్యం పోస్తే తాయిలాలిస్తే ఓటు వేస్తారని భావిస్తున్నారు,ఈ సంస్కృతి పోవాలంటే ప్రజలలో ఓటు హక్కును స్వతంత్రంగా, ఎవరి ప్రలోభాలకు గురికాకుండా నిస్వార్థంగా వినియోగించాలి.అప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుంది అని అన్నారు. పాలకులు ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి,అనేక ప్రలోభాలకు గురిచేసి ఓట్లు వేయించుకొని ప్రజల బాగోగులు మర్చిపోయి,అభివృద్ధిని మరిచిపోయి జనం నెత్తిన పన్నుల రూపేనా, నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ, ప్రజల పై మోయలేని భారాలు మోపుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి పరిస్థితిని చూస్తున్నాం, అందుకే ప్రజలు చైతన్యవంతమై తమ విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించి సరైన అభ్యర్థులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని రూపొందించుకొని 15 రోజులపాటు కళారూపాలు ప్రదర్శిస్తున్న ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా టీముకు అభినందనలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూద గాని సత్యరాజయ్య, శాఖ కార్యదర్శి కారే రాజు, శర్బనాపురం మాజీ సర్పంచులు సైదాపురం నరసయ్య, సూదగాని నరసమ్మ, సీనియర్ నాయకులు బుగ్గ ఎర్రయ్య, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు ,శివ, జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,బద్దం ముత్తిరెడ్డి, సూదగాని మల్లేష్,బుగ్గ నరసయ్య,గడ్డమీద యాదగిరి,రామచర్ల సిద్ధులు అంగడి యాదగిరి,అంగడి శీను, సైదాపురం బాబు,క్రాంతి, ధనుష్ పిఎన్ఎం కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా రాష్ట్రంలో ఛాంపియన్షిప్ సాధించిన డిఈ రూప్లా నాయక్ అభినందించి సత్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 21ఇరిగేషన్ డి.ఈ.రూప్లా నాయక్ హర్యానా రాష్ట్రంలో ఛాంపియన్షిప్ సాధించి ప్రత్యేకంగా గుర్తింపు సాధించడంతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఇరిగేషన్ డి.ఈ రూప్లా నాయక్ 2 మెడల్స్ ను సాధించినట్లు చెప్పారు.ఐదు కిలోమీటర్ల విభాగంలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డుతో,1500 మీటర్ల పరుగు పందెంలో మాస్టర్ గేమ్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్షిప్ 2025 ను దక్కించుకొని గోల్డ్, సిల్వర్ మెడల్ లను కూడా పొందినట్లు చెప్పారు. ఏఐసిఎస్ అథ్లెటిస్ స్టేట్ ఛాంపియన్షిప్ ను రూప్లా నాయక్ సాధించినట్లు వివరిస్తూ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఇంజ నరేష్ కుమార్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ సియం ?

## - బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 21: నేరేడుచర్ల మండల కేంద్రం జానల్ దీన్న గ్రామ పంచాయతీ పరిది లో శుక్రవారం నాడు ఉపాధి హామీ కింద పనిచేస్తున్న కూలీల ప్రదేశానికి వెళ్లి వాళ్ళని పరామర్శించిన అనంతరం బిర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రైతు కూలీలు ఎదురుచూస్తున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి పన్నెండు వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రకటించింది. పథకాన్ని ఆరంభించి నెలలు గడుస్తున్నప్పటికీ ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని అంతే కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడంలో ఎలాంటి మెలికలు పెట్టకుండా అందరికీ అందించాలని ఎన్నికల సందర్భంగా భూమిలేని కూలీలకు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు అందరికీ ఆత్మీయ భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయం యాంత్రీకరణ అయిన నేపథ్యంలో అనేకమంది వ్యవసాయ కూలీలు గ్రామాల్లో ఉపాధి దొరకక, అలాగే పిల్లల చదువుల నిమిత్తం దగ్గరలో ఉన్న పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి స్లమ్ ఏరియాలో నివసిస్తూ అత్యంత దుర్భర జీవితం గడుపుతూ ఆటో డ్రైవర్లుగా హొటలలో సర్వర్లుగా అపార్ట్మెంట్ల ముందు సెక్యూరిటీ గార్డ్ గా జీవనం వెళ్ళదీస్తున్నారని పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం లేకపోవడం వల్ల వారికి జాబు కార్డులు లేకుండా పోయాయని, కేవలం జాబ్ కార్డులు ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని ప్రభుత్వం సూచాయగా నిర్ణయించినట్లు తెలుస్తోందని దానివల్ల పట్టణ ప్రాంతంలో నివాసం ఉంటున్న వ్యవసాయ కూలీలకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జీలకర్ర రామస్వామి, మాజీ %వాపీజ% డైరెక్టర్ రామావత్ అశోక్ నాయక్ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు లంకెపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా

## - కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 21: రానున్న ఉగాది,రంజాన్ పండుగ సందర్భంగా కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టే వారిపై నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తున్నమని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరైన సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్,ఫేస్బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రం, యూ ట్యూబ్,మొదలగు వాటిని వేదికగా చేసుకుని ఇతర కులాల పట్ల ,మతాల పట్ల,వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు,విద్వేష పూరితమైన పోస్ట్ లు,ద్వేష పూరిత ప్రసంగాలు, రెచ్చ గొట్టే విధంగా పోస్ట్ లు,అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులు పెడితే తగిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమా లను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలన్నారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# భారతదేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ,ఎస్టీ వర్గీకరణ బిల్లుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం

## కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షులు బొడ్డు సాయి ఆధ్వర్యంలో పాలాభిషేకం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21 (తెలంగాణ పత్రిక ) : భారతదేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ,ఎస్టీ వర్గీకరణ బిల్లుకు శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచనల మేరకు పట్టణ యువజన అధ్యక్షులు బొడ్డు సాయి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారు మాట్లాడారు పది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలను పట్టించుకోలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ,బీసీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. గణన 42 శాతం ఉందని వారికి కూడా రిజర్వేషన్లు సమాన హక్కు ఉంటుందని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రిజర్వేషన్లను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, రుద్రంగి రవి,కాంగ్రెస్ పార్టీ యువజన నియోజకవర్గ అధ్యక్షులు కరీముల్లా బేగ్,అనంతుల యాదగిరి, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, అయూబ్ ఖాన్, సిరివెళ్ల శబరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి

## - సూర్యాపేట నియోజకవర్గంలో ఉన్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ముందంజలో రాణించాలి- మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(తెలంగాణ పత్రిక ) : నేడు మార్చి 21శుక్రవారం 10వ తరగతి పరీక్షలు మొదలైన సందర్భంగా,పదవ తరగతి పరీక్షలను రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ముందుగా ఆల్ ద బెస్ట్ ను తెలియజేసిన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు జరిగే పదవ తరగతి పరీక్షల్లో సూర్యాపేట నియోజకవర్గ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లోఅత్యధిక మార్కులను సాదించి రాష్ట్ర స్థాయి ర్యాంకులనుతీసుకురావాలని, అలాగే సూర్యాపేట జిల్లాలో ప్రథమ స్థానంలో విద్యార్థులు రావాలని ఆయన విద్యార్థులకు సూచనలు చేశారు.అలాగే చదువు ఒక్కటే భవిష్యత్తును మారుస్తుందని ప్రతి ఒక్కరు సమయాన్ని వృధాచేయకుండా కష్టపడి ఇష్టంగా చదివి పరీక్షలను రాయాలని, పరీక్షల్లో మంచి మార్కులను సాధించి పై చదువులకు వెళ్లి ఉన్నత స్థానంలో ఉంటూ మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని ఆయన అన్నారు.

## పరీక్ష లు బాగా రాయండి అని విద్యార్థులను కోరిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )మార్చి 21 :శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం భువనగిరి పట్టణం లోని గంజ్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించినారు.పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు.అన్ని గదులను కలెక్టర్ తిరిగి ఎలక్ట్రిసిటీ,తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణం గా పరిశీలించారు.పరీక్ష ల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కు పలు సూచనలు ఇచ్చి సజావుగా అన్ని పరీక్ష లు జరిగే లా మానిటరింగ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ చిత్ర పటానికి పాలాభిషేకం



మునగాల - ప్రతినిధి, మార్చి 21, (తెలంగాణ పత్రిక):బీసీలకు రిజర్వేషన్, ఎస్సీ వర్గీరణపై అసెంబ్లీలో బిల్లు ఆమోదంలో కీలక పాత్ర పోషించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటో కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. మునగాల మండలం కలవకోవ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ సంఘాలతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా మండవ చంద్రయ్య మాట్లాడుతూ బీసీ, ఎస్సీ కమిటీ ఛైర్మన్ గా ఉండి బిల్లు అసెంబ్లీలో ఆమోదం అయ్యేవరకు కృషిచేసి, బీసీ లకు 42 శాతం సామాజిక రాజకీయ ఆర్థికంగా రిజర్వేషన్ అమలుకు కృషిచేయడంలో ఉత్తమ్ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండవ సత్యనారాయణ, పనస పెద్ద శ్రీనివాస్ గౌడ్, మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ సిద్దుల నాగేశ్వరరావు, తుమ్మల వెంకటేశం గౌడ్, కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, వడిగా కనకయ్య అక్కెనపల్లి వీరబాబు మామిడి సురేష్ మండవ లక్ష్మీనారాయణ మండవ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షమే



మునగాల - ప్రతినిధి, మార్చి 21, (తెలంగాణ పత్రిక):తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజలపక్షమే ఉంటుందని కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మునగాల మండలం నర్సింహాపురం గ్రామంలో ఇటీవలి కాలంలో మృతిచెందిన షేక్ లాల్ బీ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు 50 కేజీ ల బియ్యం అందించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ పేదలకు, ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ ఆదుకుంటామన్నారు. సభ్యత్వ నమోదులో కోదాడ నియోజకవర్గం ముందు వరసలో ఉందన్నారు. సభ్యత్వం కలవారు మృతి చెందితే రు.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేమూరి సత్యనారాయణ, బీజేపీ నాయకులు జల్లా జనార్దన్ రావు, లాలమ్మ, ఉమర్, అజీజ్ మియా, హుస్సేన్, జన్ బీ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

మునగాల - ప్రతినిధి, మార్చి 21, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం విజయరాఘవపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మజురైన ఐదు లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులకు సూర్యాపేట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నిధులు మంజూరు చెపించిన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి లక్ష్మి నారాయణ, సుంకరి పిచ్చయ్య, మాల్సూర్, రమేష్, నాగేశ్వరరావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

### గ్రామాలలో తాగునీటి పనుల మరమ్మతుకు 5 కోట్ల 10 లక్షలు విడుదల

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 21: వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకుగాను, తాగునీటి బోర్లు, చేతిపంపులు, పైపులైన్లు, తాగునీటి ట్యాంకుల మరమ్మతు కు గాను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 827 తాగునీటి పనులు చేపట్టేందుకు డిఎంఎఫ్ టి నిధుల నుండి 5 కోట్ల 10 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిధులతో గ్రామాలలో తాగునీటి చేతిపంపులతో పాటు, బోర్లను రిపేర్ చేయించాలని, అదేవిధంగా పైపులైన్ల మరమ్మత్తు చేయించడం, సింగిల్ ఫేస్ ,త్రి ఫేస్ మోటార్ల మరమ్మత్తు , ఓహెచ్ఎస్ ఆర్ ల ను మరమ్మతు చేయించాలని ఆమె ఆదేశించారు .ఈ పనులన్నింటిని సంబంధిత ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, పనులు చేపట్టే ముందు పూర్తి అంచనాలు తయారుచేసి ముందస్తు అనుమతి తీసుకొని పనులు ప్రారంభించాలని ఆదేశించారు . పనులు పూర్తయిన తర్వాత ఫోటోలతో సహా బిల్లులు సమర్పించాలని ,గతంలో చేపట్టిన పనులు తిరిగి చేపట్టకూడదని, వేరే పథకాలలో చేపట్టిన పనులు డిఎంఎఫ్ టి నిధుల కింద చేపట్టకూడదని ఆమె స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేశారు .వేసవి లో తాగునీటి ఎద్దడి ఏర్పడకూడదన్న ఉద్దేశంతో జిల్లా ఇన్చార్జి మంత్రి అనుమతితో డిఎంఎఫ్టి ద్వారా నిధులు విడుదల చేయడం జరిగిందని, అందువలన ఎక్కడ తాగునీటికి సమస్య రాకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

### ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న గండూరి పావని కృపాకర్ కుఅభినందనలు





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(తెలంగాణ పత్రిక): ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మాజీ ఎమ్మెల్యే లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ దోసపాటి గోపాల్ , టెక్స్టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్, 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్లో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని వా రు ప్రారంభించి మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో డబ్బు కన్నా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం కొరకు తమ వంతు సహకారంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని ప్రజలంతా నమ్ముతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం కానీ సాయంత్రం కానీ అరగంట పాటు వ్యాయామం చేసేలా దినచర్యని రూపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు వ్యాధులకు సంబంధించిన 18స్టాల్స్ ఏర్పాటుచేసి 1200 మందికిఉచిత వైద్య పరీక్షలు నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టెక్స్టైల్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండూరి శంకర్ లయన్స్ క్లబ్ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు, దేవి రెడ్డి రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,దూలం నగేష్ ,కర్నాటి సురేందర్ ,కుమ్మరి కుంట్ల లింగయ్య, తల్లాడ రామచంద్రయ్య ,బెజగం ఫణి, సింగిరి కొండ ప్రదీప్ ,పావని యాదగిరి ,బజ్జూరి శ్రీనివాస్, కుక్కడపు బిక్షం ,ఇస్మాయిల్ సందీప్ ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

# సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము



అనంతగిరి,మార్చి,21(తెలంగాణ పత్రిక):- రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి ఆధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నాయిని, ప్రభుత్వం సంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రజకుల సంక్షేమానికి రూ:1000 కోట్లు కేటాయించాలని రజక సామాజిక కార్యకర్త గరిడేపల్లి రాము విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025-26 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. రజక వృత్తిదారులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్ తో సంక్షేమం సాధ్యం కోరుకుంటున్నారు . మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ-ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబిఘాట్లను, నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10 లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలని రాము కోరారు.

# గురుకులాల్లో ఆగని ఫుడ్ పాయిజన్ ఘటనలు

### - మారని కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి -ప్రభుత్వ నిర్లక్ష్యం పై కంచర్ల రవి గౌడ్ ధ్వజం



సిరిసిల్ల, మార్చి 21, (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని విలేకర్ల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగి 23 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు అని ఈ రోజు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండి పడ్డారు.తను మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్య క్యాంపస్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో 23 మంది విద్యార్దులు అస్వస్థతకు గురయ్యారు అని .బుధవారం ఉదయం హాస్టల్లో పప్పు అన్నం తిన్న విద్యార్దులు, ఉదయం 11 గంటలకు వాంతులు చేసుకున్నారు,

వెంటనే వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అని.కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీలో గురుకులాల పిల్లలను అద్భుతంగా చూసుకుంటున్నాము అని చెప్పిన మాటలు అన్నీ ఉత్తి మాటలే అని, క్షేత్ర స్థాయిలో పరిస్థితి దారుణంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు విమర్శిస్తున్నారు అని .విద్యాశాఖ నీ ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకొని విద్య సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవు. అని విద్యార్థుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తుంది. అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వరుసగా రోజుకు ఒక దగ్గర ఇలాంటి ఫుడ్ పాయిజన్ లు జరుగుతూనే ఉన్నాయి. పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించిన వందల మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యి ఆస్పత్రుల పాలు అయిన కొంచం కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదు.అని ముఖ్యమంత్రి కి డిల్లి కి పోయే శ్రద్ధ విద్యార్థుల మీద లేదు అని. రాజకీయం చేయడం మానేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి అని.అధికారులతో సమీక్ష నిర్వహించాలి అని ఇలాంటి ఘటనల కి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలి అని .మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరుగకుండా శ్రద్ధ చూపాలి అని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.అప్పటి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల కాలం లో గురుకులలని వసతి గృహాలను దేశం లో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో విద్యార్థులకు ఉచితంగా విద్య మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించి నెంబర్ వన్ గా తీర్చిదిద్దితే ..ఇపుడు వున్న పరిస్థితుల్లో విద్యార్థులను హాస్టల్ కి పంపాలి అంటేనే విద్యార్థుల తల్లితండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు .ఎక్కడ ప్రాణాలు గాల్లో కలుస్తాయి అని విద్య దేవుడు ఎరుగు కని మా పిల్లలు ప్రాణాలతో వుండాలి అని హా దేవుణ్ణి వేడుకుంటున్నారు అని ఆయన అన్నారు. ఇప్పటికీ అయిన ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వదిలి విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయాలి అని ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలి అని.లేని పక్షంలో లో కేసీఆర్ ,కేటీఆర్ నాయకత్వం లో విద్యార్థుల సమస్యల కోసం కొట్లాడటానికి భారత రాష్ట్ర సమితి ముందు వుంటుంది అని మళ్ళీ ఒకసారి ఈ ప్రభుత్వా న్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు ముగ్ధం అనిల్ గౌడ్. సమాల శ్రీకాంత్. గడ్డం రాకేష్.కస్తూరి సాయి. అసిం . అక్రం . వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్ రెడ్డి బృందం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 21 రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను మొదటిరోజు శుక్రవారం తెలుగు పరీక్ష సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్ రెడ్డి బృందం ఆకస్మికంగా సందర్శించారు. నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాజపేట ఎస్సై అనిల్ కుమార్ రఘునాథపురం రాజపేటలోని పరీక్షా కేంద్రాల పరిసరాలను పోలీసు బృందంతో కలిసి పరిశీలించారు. పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారుమూడు పరీక్షా కేంద్రాలలో ఇద్దరు బాలికలు గైర్హాజరైనట్లు ఎంఈఓ చందా రమేష్ తెలిపారు.అందులో ఒకరు ఇటీవల మృతి చెందాగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.పరీక్ష రాసేందుకు సెంటర్ లోకి వెళుతున్న సమయంలో ప్రతి విద్యార్థిని ఎంఈఓ చందా రమేష్ బృందం చెక్ చేశారు.

## పిల్లల బంగారు భవిష్యత్తు, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దేవే ప్రభుత్వ పాఠశాలలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 21:పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు క్రమశిక్షణ కల్గిన పౌరులుగా తీర్చిదిద్దేవే ప్రభుత్వ పాఠశాల అని రాజాపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సట్టు జయంత అన్నారు. శుక్రవారం నెమిల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనం పరిశీలించి సంతృప్తి చెంది పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం పౌష్టికహారం అందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి రోజు పేద పిల్లలకు రాగి జావా,కోడిగుడ్లు అందించేలా ప్రాధనోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవడం పట్ల అభినందించారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమ్మిలిత విద్య తో పాటు రవాణాభత్యం, స్టైఫండ్, రీడర్ సదుపాయాలు, సహాయాపకారణాలు ప్రభుత్వము అందిస్తుందన్న విషయాల పై అవగాహన కల్పించినారు.రికార్డులను పరిశీలించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నెమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ ఉపాధ్యాయులు మమత, భార్గవి,రజిత,సుజాత క్లస్టర్ రీసోర్స్ పర్సన్ జమాల్పురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు గులాబీ పూలు అందించి ఆల్ ది బెస్ట్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 21:నేరేడుచర్ల పట్టణ కేంద్రం నందు పరీక్షకేంద్రం జిల్లా పరిషత్ స్కూల్ నందు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ బి ఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ గులాబీ పువ్వులు అందించి శుభాకాంక్షలు తెలియజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ఉన్నత చదువులకు తొలిమెట్టు అయిన ఈ పరీక్షల్లో విద్యార్థులందరు మంచిలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నం అన్నారు ఈ కార్యక్రమం లో పాలకవీడు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య, జీలకర్ర రామస్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగండ్ల నగేష్, తకెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

గుండాల, తెలంగాణ పత్రిక: రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదలు కాగా మొదటిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల పరీక్ష కేంద్రం నందు 250మంది విద్యార్థులకు గాను 249 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ఒకరు గైహాజరైనట్టు మండల విద్యాశాఖ అధికారి మన్నే. అగ్గి రాములు తెలిపారు. పరీక్షల చీఫ్ సూపరెంటెడ్ పి. పద్మ, యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డైరెక్టర్, పరీక్షల స్క్వాడ్ టీం పి వెంకటేశం, ప్రశాంత్ రెడ్డి లు పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించారు.



## ప్రారంభమైన పది పరీక్షలు



గరిడేపల్లి,మార్చి 21(తెలంగాణ పత్రిక):మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు. శుక్రవారం నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయని,ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 8 పాఠశాల నుంచి 235 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. వీరి కోసం మండల వ్యాప్తంగా రెండు సెంటర్లో ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ లు,ఇద్దరు సెట్టింగ్ స్క్వాడ్ లు,ఇద్దరు చీఫ్ సూపర్డెంట్స్,ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు ఇన్విజిలేటర్లు 13 మంది,పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాలులోకి అనుమతించారు. స్పెషల్ ఆఫీసర్,ఎమ్మార్వో,డిప్యూటీ ఎమ్మార్వో,ఎస్ఐ, ఎంపీడీవో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు

## ఐటిఐ కళాశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలనజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 21:చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట వద్ద ఐటిఐ కళాశాల నిర్మాణం కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తనిఖీ చేశారు. 361 సర్వే నెంబర్ లో సుమారు 2 ఎకరాల స్థలంలో ప్రతిపాదిత ఐటిఐ కళాశాలను నిర్మించే నిమిత్తం ప్రభుత్వం స్థలాన్ని గుర్తించాలని ఆదేశించిన మీదట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చండూర్ ఆర్డీవో, తహసిల్దారులు 361 సర్వే నంబర్లో స్థలాన్ని గుర్తించగా, ఆ స్థలాన్ని పరిశీలించి ఐటిఐ కళాశాల ఏర్పాటుకు అనువైన పరిస్థితులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆర్డిఓ తో మాట్లాడుతూ ఐటిఐ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చాలి.




గుండాల, తెలంగాణ పత్రిక: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కాంట్రాక్టు ఉద్యోగులు ఆశా కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడి సందర్భంగా మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నాగారపు రమేష్, పెద్ద పడిశాల గ్రామానికి చెందిన సిఐటియు నాయకులు పోతరబోయిన సత్యనారాయణ ను పోలీసులు ఉదయం 5 గంటలకు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ముందస్తు అరెస్టులను ఖండించిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు




నర్సంపేట, మార్చి 21 (తెలంగాణ పత్రిక) : ముదిరాజుల సమస్యల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆ సమస్యలపై అసెంబ్లీని ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముట్టడిస్తారని ముందస్తు అరెస్టు చేయడం జరిగింది అరెస్ట్ అయిన వారిలో ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి దుగ్గొండి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్ ను అరెస్టు చేయడం జరిగినది

## ఇనుగుర్తిలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 21 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బి.సి రిజర్వేషన్లు పెంపు,ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదింప చేయడం చారిత్రకమని హర్షం ప్రకటిస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు,కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, జిల్లా,బ్లాక్,మండల,యూత్ నాయకులు సతీష్,బైరు అశోక్ గౌడ్,గుజ్జునూరి బాబు రావు,చిన్నాల కట్టయ్య,రావుల మల్లేశం,కదిర జగన్,కాలేరు శివాజీ,మల్లిషెట్టి శ్యామ్,కామినేని సురేష్,శ్రీనివాస్ రెడ్డి,తుమ్మనపల్లి సతీష్,మామిడి జనార్ధన్,బాణోత్ వీరన్న,దేవులపల్లి వెంకన్న, రాము సలీం,పడిత నాయక్, జగన్, గండు అజయ్,కొట్టం చరణ్,చందు, ఐలయ్య,మురళీ,చందర్,స్టాలిన్,కొయ్యాడి యకాంతం,భైరు శ్రీనివాస్,నరసింహా,నరేష్,నారాయణ, ప్రశాంత్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనలో
# ప్రజలంతాభాగస్వాములవ్వాలి

### - ధర్మసాగర్ పి హెచ్ సి ఆరోగ్య అధికారి డాక్టర్ గోపీనాథ్



ధర్మసాగర్ మార్చి 21 ( తెలంగాణ పత్రిక) :మార్చి 24 తేదీ సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ధర్మసాగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య అధికారి డాక్టర్ గోపినాథ్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై ముందస్తు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ఎండ్ టిబి(క్షయ) – 2025 కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజలందరికీ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని క్షయవ్యాధిని నిర్మూలించడంలో ప్రజలంతా భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా 2వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరం రావడం బరువు తగ్గిపోవడం ఆకలి తగ్గిపోవడం లక్షణాలు ఉన్నట్లయితే వారు వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని వ్యాధి నిర్ధారణ అయినట్లయితే టీబి మందులు ఆశా వర్కర్ల ద్వారా ఇప్పించడం జరుగుతుందని టీబీ వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తారని తెలిపారు. టీబి మందులు వాడుతున్న వారికి పోషకాహార సహాయం కింద నెలకు 1000 రూపాయలు చొప్పున 6నెలల కాలానికి అందిస్తారని తెలిపారు. ఈ సదుపాయాలను ఉపయోగించుకొని టిబి( క్షయ) వ్యాధిని నిర్మూలించడంలో ప్రజలంతా తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యప్రకాశ్ కరుణాకర్ జాతీయ టిబి నివారణ విభాగం సిబ్బంది సతీష్ కుమార్ కో ఆర్డినేటర్ దూడం నగేష్ ఏఎన్ ఎంలు ఆశాలు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 24న కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

### -డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు



కామారెడ్డి, మార్చి 21 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 24న కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ, షబ్బీర్ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, తెలంగాణ ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్, పిసిసి అబ్జర్వర్ వెంకట్ స్వామి హాజరైవుతారని మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు

### - మరో మూడు రోజులు ఎండనుంచి రిలీఫ్- మూడు డిగ్రీలు తగ్గనున్న టెంపరేచర్- తెలంగాణలో ఉరుములు, మెరుపులతో ఈదురుగాలుల బీభత్సం తప్పదా..!?



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయి. పది దాటితే బయటికి వెళ్లాలంటే జనం భయపడిపోతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ లో మార్చి 22 నుంచి మూడు రోజుల పాటు వాతావరణం పూర్తిగా మారిపోతుంది. వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావారణ శాఖ తెలిపింది. ఇక తెలంగాణ రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు, బలమైన ఈదురుగాలులు, వడగళ్ల తుఫానులు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. మార్చి 22న సెంట్రల్, నార్త్ తెలంగాణతో ప్రారంభమై మార్చి 23, 24న దక్షిణ, తూర్పు తెలంగాణ వరకు విస్తరించే అవకాశం ఉంది. తూర్పు తెలంగాణలో తీవ్రమైన తుఫానులు సంభవించే అవకాశం ఉంది. మార్చి 22, 23 తేదీల్లో తెలంగాణలోని మంచిర్యాలు, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, దిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల్‌లలో కూడా ఈదురు గాలులుతో కూడిన తుఫానుకు అవకాశం ఉంది. మరో వైపు ఇదే 22, 23 తేదీల్లో హైదరాబాద్ నగరంతో పాటు



మరో 17 జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, హన్మకొండ, వరంగల్, జనగాం, మేడ్చల్, యాదాద్రి, సూర్యాపేట, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, వనపర్తి , నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వడగండ్ల వానలు, బలమైన గాలులు కూడా వీచే అవకాశం ఉంది. అయితే ఎండలు, తీవ్రమైన వేడితో సతమతమవుతున్న తెలంగాణ వాసులకు వాతావరణం చల్లబడి కొంత ఊరట లభించనుంది. రాష్ట్రంలో పలుచోట్ల మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు, తుఫాను సంభవించే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది.

# ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-21 నిజామాబాదు జిల్లా కేంద్రంలోని స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రే కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ పి పద్మావతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ పిల్లలు పుట్టడానికి నివారణ చర్యలు లేవని గర్భ విచ్ఛిత్తి మాత్రమే మార్గమని తెలిపారు. డౌన్ సిండ్రోమ్ పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ప్రేమ అనురాగాలు, ఎక్కువ శ్రద్ధ పిల్లల పట్ల చూపించినట్లయితే ఆ పిల్లల్లో మార్పు వస్తుందని, ఆ పిల్లల పట్ల చిన్నచూపు చూడవద్దని కోరారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లయితే ఇద్దరు పిల్లలకు సమానమైన తెలివితేటలు ఉండవని, అట్లాగే డౌన్ సిండ్రోమ్ పిల్లలు కొంచెం తెలివి తక్కువగా ఉంటారని, వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. డౌన్ సిండ్రోమ్ పిల్లల అభ్యున్నతికి జ్యోతి, సిద్దయ్యలు, స్నేహ సొసైటీని ఏర్పాటు చేసి ఇలాంటి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అభినందించారు. పిల్లలు వారు వేసిన డ్రాయింగ్స్, పెయింటింగ్స్ చాలా బాగున్నాయని, నార్మల్ పిల్లలు కంటే కూడా బాగా వేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ పిల్లలు దేవుడిచ్చిన వరమని తల్లిదండ్రులు భావించినప్పుడు ఆ పిల్లల అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని ఇలాంటి పిల్లలను ప్రత్యేక పాఠశాలలో చేర్పించినప్పుడు వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని మనం ఈరోజు చూసినట్లయితే స్నేహ సొసైటీలోని పిల్లలు యోగా చేశారు డాన్స్ చేశారు. డ్రాయింగ్ చేశారు ఇంకా ఎన్నో రంగాల్లో ముందున్నారని వారికి విద్యాబుద్ధులు అందించిన స్నేహ సొసైటీని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ స్త్రీ పురుషుల్లో 23 జతల క్రోమోజోములు ఉంటాయని 21వ క్రోమోజోములోని ట్రైజోమ్ వల్ల డౌన్ సిండ్రోమ్ పిల్లలు పుడతారని ఒక క్రోమోజం అధికంగా ఉండటం వల్ల డౌన్ సిండ్రోమ్ పిల్లలు పుడతారన్నారు

డౌన్ సిండ్రోం పిల్లల్లో సాధారణంగా మైల్ స్టోన్స్ అన్ని ఆలస్యంగా అభివృద్ధి చెందుతాయని కానీ వారికి సహకారాన్ని అందిస్తే వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. అవినాష్, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి పిల్లల తల్లిదండ్రులు మానసిక మానసిక వికలాంగ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న డౌన్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.




## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(తెలంగాణ పత్రిక) : సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి కి సూర్యాపేట జర్నలిస్టులు శుక్రవారం వైట్ హౌస్ లో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి, బిక్షం రూథర్, మామిడి శంకర్,శ్యామ్, మామిడి సైదయ్య,బాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణ



గంగాధర, మార్చి 21 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండల నూతన ఎస్సైగా వంశీకృష్ణ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా తల్లితండ్రులు గమనించాలి అని మాదక ద్రవ్యాలు వాడిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామనీ తెలిపారు. మండల ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా మధ్యవర్తి తో తావులేకుండా నేరుగా పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని వారికి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కి ఘన స్వాగతం



గజ్వేల్ టౌన్, మార్చి 21,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర కార్యక్రమం శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. పాదయాత్ర గజ్వేల్ చేరుకున్న సందర్భంగా స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షుడు రాజా గౌడ్,తూంకుంట నర్సారెడ్డికి ఘన స్వాగతం పలికారు. రాజా గౌడ్ మాట్లాడుతూ నర్సారెడ్డి చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర విజయవంతం కావాలని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,గౌడ సంఘం నాయకులు జంగం రమేష్ గౌడ్, రేగొండ గౌడ్, నక్కరాములు గౌడ్, జంగం వెంకట్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో

### రైతుల పంట పొలాలకు అందని చెరువు నీళ్లు



పాలకుర్తి,మార్చి21(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం లోని ఈర వెన్ను గ్రామంలో గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆయకట్టు రైతుల పంట పొలాలకు చెరువు నీళ్లు అందటం లేదని సిపిఎం మండల నాయకులు ఏదునూరి మదార్ అన్నారు. గురువారం ఈరవెన్ను గ్రామంలో సాయి చెరువు తూము నుండి వచ్చే నీటిని సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా మదారు మాట్లాడుతూ గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆయకట్టు కింద ఉండే సుమారుగా 300 ఎకరాల పంట పొలాలకు సాయి చెరువు ఆయకట్టుకల్వను మరమ్మతు చెయ్యకుండా దేవాదుల కాలువకు అడ్డుగా ఉన్నందున సాయి చెరువు నుండి వచ్చే నీరును పట్టించుకోకపోగా రైతుల పంట పొలాలకు నీరు అందకపోవడం వల్ల రైతులు యాసైంగి పంటకు చెరువు మీద ఆధారపడేటువంటి రైతులకు నీరందక నానా ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. నేటి ప్రభుత్వం సాయి చెరువుఆయకట్టు కల్వను పట్టించుకోని నిర్మాణం చేపట్టి రైతులకు నీరు అందించే చర్యలు తీసుకోవాలని లేనియెడల రైతాంగాన్ని ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు కొనుకోటి బుచ్చయ్య, జక్కుల సోమన్న, కొంతం మహేందర్ తో పాటు రైతులు పాల్గొన్నారు

## క్షయ వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించిన డిఎంహెచ్వో



మార్చి 21 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం మార్చి 24 క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాలలోని మెడికల్ కళాశాలలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాముఖ్యతలపై మాట్లాడారు. క్షయ వ్యాధి పూర్తిగా నయం చేయదగిందని దీనికోసం సరైన సమయంలో చికిత్స అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
### - ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



సిరిసిల్ల, మార్చి 21(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీ ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం ఓటర్ నమోదు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే నేరమని, మోసపూరిత ఉద్దేశాలతో రెండు చోట్ల ఓటు హక్కు కల్గి ఉండే ఓటర్ల వివరాలు ఆదారాలతో అందిస్తే తప్పనిసరిగా విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని , లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి రాజేశ్వర్ భాజాపా పార్టీ ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్లో అలరించిన చిన్నారుల నృత్యాలు...

### - గ్రాడ్యుయేషన్ డే కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ శోభారాణి..







తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 21. వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గురువారం సాయంత్రం ఆల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిణి శోభారాణి హాజరయ్యారు. చిన్నారుల డ్యాన్సులతో స్కూల్ ప్రాంగణం దద్దరిల్లింది. చిన్నపిల్లల నృత్యాలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను సంబర ఆశ్చర్యాలకు గురిచేశాయి. ఎల్కేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మని లో భాగంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను ముఖ్య అతిథులైన మండల విద్యాధికారిని శోభారాణి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు నర్సరీ నుండి టెన్త్ వరకు జానపద, ఫోక్, సినిమా పాటలకు నృత్యాలు చేస్తూ, తల్లిదండ్రులను, గురువులను మైమరిపించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శోభారాణి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు మొదటగా విద్యార్థుల ప్రవర్తన గమనించాలని, పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత పిల్లలతో కాసేపు సరదాగా గడపాలని, వారి సమస్య ఎవరు చెప్పుకోలేక, మానసికంగా కృంగిపోయి, చదువుల్లో వెనుక పడుతున్నారని, సెల్ ఫోన్లు ఎక్కువగా పిల్లలకు ఇవ్వవద్దని, సెల్ ఫోన్ వల్ల చదువుపై శ్రద్ధ తగ్గుతుందని, తల్లిదండ్రులు పట్టించుకోకపోవడం వల్ల పిల్లలు చిన్న వయసులోనే గుట్కాలకు, చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని, విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటుగా, తల్లిదండ్రులు కీలక బాధ్యత వహించాలని, అప్పుడే పిల్లలు చదువులో రాణిస్తారని, విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా చదువుతోపాటుగా, క్రీడలు, కల్చరల్ ఆక్టివిటీస్ లలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ గ్రూప్ చైర్మన్, స్కూల్ డైరెక్టర్ సెంట్ థామస్,స్కూల్ హెచ్ఎం మనోజ్, ఉపాధ్యాయురాలు నిషా, తదితర ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు...



తెలంగాణ పత్రిక ప్రతినిది, వీణవంక, మార్చి 21 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభం కాగా, వీణవంక మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక, జడ్పిహెచ్ఎస్ గన్ముకుల, జడ్.పి.హెచ్.ఎస్ చల్లూరు లో ఎస్ఎస్సి సెంటర్లు ఏర్పాటు చేయగా, మూడు సెంటర్లలో 311 మంది విద్యార్థులకు కేటాయించగా, మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షలో 310 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒక్క విద్యార్థి గైహాజరు అయినట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బంధవస్తు ఏర్పాటు చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షర అభ్యాసం...



రాయికల్ మార్చి 21(తెలంగాణ ప్రతిక):రాయికల్ మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో 2,8 అంగన్వాడి ప్రీస్కూల్ పిల్లలకి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి అక్షరాభ్యాసం చేయించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సేవలు తప్పకుండా వినియోగించుకోవాలని మరియు ప్రతి కుటుంబం నుండి చిన్న పిల్లలని అంగన్వాడికే పంపాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, రమాదేవి , ఆయమ్మలు, ప్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీ సహకారంతో సెస్ పరిధిలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన జర్మనీ బృందం





సిరిసిల్ల టౌన్ మార్చి 21(తెలంగాణ పత్రిక) సెస్ పరిధిలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు పరిశీలనకు జర్మనీ నుంచి స్టడీ టూర్ బృందం శుక్రవారం సిరిసిల్లకు వచ్చింది. ఇందులో రెండు వింగ్ లు ఉండగా ఒకటి సోలార్ ప్యానల్ కు సంబంధించి రెండోది అగ్రికల్చర్ సహకార రంగం కు సంబంధించిన బృందం ఉంది. జర్మనీ నుండి రెండు బృందాలుగా డా . రఘు నేతృత్వంలో వచ్చిన ప్రతినిధి బృందం గురువారం హైదరాబాదులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి ఈ రోజు సిరిసిల్లకు వచ్చారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సభ్యులు, ఎం.డి, ఇతర అధికారుల బృందం వారిని సాదరంగా ఆహ్వానించారు. స్టడీ టూర్ లో భాగంగా వచ్చిన ఆ బృందం పెద్దూరులోని సబ్ స్టేషన్లను సందర్శించారు. మామిడిపల్లిలో వ్యవసాయ క్షేత్రాలను పరిశోధనలో భాగంగా పరిశీలించారు. దీనిలో భాగంగా సెస్ పరిధిలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు జర్మనీకి చెందిన సహకార బ్యాంకు ప్రతిపాదించగా , సెంట్రల్ గవర్నమెంట్ 30 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30%, జర్మనీ ప్రభుత్వం 40 శాతంతో కలిసి సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఈ బృందం వచ్చినట్లు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు వెల్లడించారు. ఈ బృందం మళ్లీ ఒకటి, రెండు సార్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనుకూల అంశాలు, డి పి ఆర్ తయారీ తరువాత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. సోలార్ పక్షాన సేవాన్ మిగతావారు అగ్రికల్చర్ పక్షాన ఈ స్టడీ టూర్ లో పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టు వచ్చే అవకాశం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ఖచ్చితంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బృందంలో డాక్టర్ రఘు, సేవాన్ రెబెకా, మార్టిన్, డాక్టర్ సెబాస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంకుస్ పల్లి, రెడ్డిపల్లి-2 సెంటర్ ల లో ప్రీ స్కూల్ మేళ...





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 21 వీణవంక మండలం లోని అంకుస్ పల్లి, రెడ్డిపల్లి -2 అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం ప్రీ స్కూల్ మేళ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీచర్లు సరిత, వినోద లు మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు , బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల (3 నుండి 6 సంవత్సరాలు )అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అందిస్తూ, ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కూడా ఆర్ బి ఎస్ కే వారి సహకారంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయా సెంటర్ల ప్రీస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన బిఆర్ఎస్ యూత్ నాయకులు...



వేములవాడ,మార్చి,21, తెలంగాణ పత్రిక. బీసీ జాతీయ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా నియమితమైనటువంటి వేములవాడ నియోజకవర్గానికి చెందిన దండు వినోద్ కు నేడు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ వేములవాడ యువజన విభాగం ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి సన్మాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్ మరియు యువజన నాయకులు మంతే సందీప్, కొమిరే వెంకట సాయి,లింగం రాకేష్,శివ సాయి, రమేష్,వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఉగాది పురస్కారాలకు, ఉమెన్స్ డే దరఖాస్తుల ఆహ్వానం..






జగిత్యాల మార్చి 21(తెలంగాణ ప్రతిక):అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందజేయనున్న ఉగాది స్వర్ణ నంది మరియు ఇంటర్నేషనల్ సేవా స్ఫూర్తి అవార్డు, పవర్ ఆఫ్ పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 64 కళల్లో ప్రతిభ కలిగిన స్త్రీ మరియు పురుషులకు అవార్డ్స్ కోసం మార్చి 28వ తేదీలోపు దరఖాస్తు తెసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఏప్రిల్ 5న తరుణి బంకెట్ హల్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 6302908528 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# వ్యవసాయంలో మహిళా రైతులకు మేకనైజేషన్ స్కిము ద్వారా పనిముట్లు

మల్లాపూర్ మార్చి 21 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలసబ్ మీషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ (ఎస్ఎం ఎ ఎం ) స్కీమ్ కింద మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని దీనిలో భాగంగా క్రింద తెలిపిన వ్యవసాయ పనిముట్లు

1. భ్యాటరీస్ప్రేయర్స్-8
2. పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ -8
3. రోటవెటర్స్-4
4. కల్టివేటర్స్ -5

వ్యవసాయ పనిముట్ల కొరకు మహిళా రైతులు మల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలేరని పత్రిక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తు చేసుకొనుటకు

1. అప్లికేషన్ ఫారం
2. పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్



3. ఆధార్ కార్డు జిరాక్స్
4. పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం మల్లాపూర్ నందు ఇవ్వగలరు అని వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తలు బిఆర్ఎస్ సమావేశానికి కరీంనగర్‌కు కదలిరండి..

**- వీణవంక మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 21.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చే కరీంనగర్ వీ కన్వెన్షన్ హాల్ లో జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశము ఆదివారం మార్చి 23 న ఉదయం 10:00 గంటలకు కలదని, వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచన మేరకు ప్రతి గ్రామము నుండి ముఖ్య కార్యకర్తలతో సమావేశంనకు హాజరు కాగలరని కోరారు.



# ఆకలి అను పేదవారికి అన్నం పెడదాము మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**- పేదలకు అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ.**

వేములవాడ,మార్చి,21, తెలంగాణ పత్రిక.మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1428 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేటి అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత, వెంక టేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి



సహకారం అందించాలను. దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, వొడ్యాల వేణు, గజ్జెల శ్రీనివాస్, ప్రతాప నటరాజు, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, అరిసెల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వేములవాడ,మార్చి,21, తెలంగాణ పత్రిక. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



# మధ్యాహన్న భోజన కార్మికులను విస్మరించిన ప్రభుత్వం

**- కార్మికులకు మొండి చెయ్యి చూపించిన అసెంబ్లీ బడ్జెట్.**
**- మధ్యాహన్న భోజన కార్మికులకు కనీస వేతనం 10000 , రూపాయలుఅమలు చేయాలి.**
**- జిల్లా సిఐటియు డిమాండ్.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహన్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా కూడా ఆ దిశగా మధ్యాహన్న భోజన కార్మికుల విషయంలో పదివేల రూపాయలు అమలు చేయడం లేదు. అసెంబ్లీ సమావేశాలు బడ్జెట్ లో కూడా మధ్యాహన్న భోజన కార్మికుల ప్రస్తావన రాకుపోవడం చాలా దురదృష్టకరం మాది ప్రజా పాలన ప్రభుత్వాము అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరి కార్మికుల విషయంలో మెతక వైఖరి అవలంబిస్తుంది. అధికారంలోకి వచ్చే



ముందు వాగ్దానం ఇచ్చి ఇప్పుడు మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు గారడి ప్రభుత్వం అని ఈ బడ్జెట్లో తేలిపోయింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నడుస్తున్న సందర్భంలో ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10 వేల రూపాయలు ప్రకటించాలని పత్రిక ముఖంగా జిల్లా మధ్యాహన్న భోజన రంగం కార్యదర్శి గురజాల శ్రీధర్,సిఐటియు పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది.

# బోయినిపల్లి మండలం లో దంచికోట్టిన వాన

**- వర్షం కురవడం వల్ల కొంత మేరకు ఊపిరి పీల్చుకున్న రైతులు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంతో పాట గ్రామాలలో ఈ రోజు ఉరుములు మెరుపులతో



రెండు మూడు గంటలపాటు వర్షం విపరీతంగా కురిసింది కురిసిన వర్షానికి ఎండిపోయే పొలాలకు కాస్త ఊపిరి పోసినట్టయింది అనుకోకుండా కురిసిన వర్షం వల్ల రైతులకు కొంత ఊరట లభించింది

# 23న సిరిసిల్లలో మెగా శాకాహార ర్యాలీ...

సిరిసిల్ల టౌన్ మార్చి 21(తెలంగాణ పత్రికపిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్, పిరమిడ్ సేవాదళ్, ది పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో సిరిసిల్లలో మెగా శాకాహార ర్యాలీని ఆదివారం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సిరిసిల్లలో జిల్లా అధ్యక్షులు వేముల యాదగౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు మల్యాల కళావతి తదితరులతో కలిసి మీడియాతో శుక్రవారం మాట్లాడారు. మూగజీవాల సంరక్షణ కోసం మానవాళి సంరక్షణ కోసం ఈ మెగా శాఖాహార ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చిన్ననాటి నుంచే మెడిటేషన్ చేయాలని ఉందని కానీ అలా చేయకుండా చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని ఆవేదన చెందారు. శాఖాహార ప్రాధాన్యత ధ్యానం ఆవశ్యకత అంశాలపై స్థానిక పద్మనాయక కళ్యాణ మండపం లో జరిగే ర్యాలీకి అన్ని ఆధ్యాత్మిక సంస్థలు శాఖాహార ప్రియులు పెద్ద ఎత్తున హాజరు




కావాలని కోరారు. ఇందులో యాద గౌడ్, కళావతి లతోపాటు జక్కని భూపతి, చిక్కుడు రాజయ్య, జక్కని శివప్రసాద్, బొల్లి సురేష్, గుడ్ల పావని, సామల గీత, లక్ష్మక్క, బల్యాల రాజు, గడ్డం మనోజ్, ఆడెపు శారద, సుజాత, కోళ్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ప్రశాంతంగా మొదలైన పదో తరగతి పరీక్షలు

వేములవాడ,మార్చి,21, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి.పట్టణంలో ఆరు పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహిస్తున్నారు.ఆరు పరీక్ష కేంద్రాల్లో 1243 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని మండల విద్యాశాఖ అధికారి బన్నాజీ తెలిపారు.



# పెద్ద మనసుతో నా బిడ్డను కాపాడండి...

మల్లాపూర్ మార్చి 21 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం, మొగిలిపేట గ్రామానికి చెందిన చిన్నారి పేరు గడ్డం విజయలక్ష్మి వయసు 10 సంవత్సరాలుహొలీ పండగ రోజు ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ప్రహరీ గోడ కూలీ మీద పడటంతో తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని అపేక్స్ హాస్పిటల్ లో జాయిన్ చేయడం జరిగింది. పరీక్షల అనంతరం తలలో ఎముకలు గుచ్చుకోవడం వల్ల ఆపరేషన్ చేయాలి అందుకు గాను 3 నుండి 4 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అసలే నిరుపేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని అత్యంత నిరుపేద కుటుంబ పరిస్థితి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ కూతురు ప్రాణాలు కాపాడండి అని వారి తల్లితండ్రులు వేడుకుంటున్నారు ..కావున చిన్నారి మీద దయతో మీకు తోచిన సహాయం చేసి ప్రాణాలు



కాపాడండి అని తల్లిదండ్రులు వేడుకున్నారుఫోన్ పే , గూగుల్ పే నెంబర్ : తోకల విజయ 8374143023 తోచినంత సహాయం చేయమని వేడుకున్నారు.

# నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్ల, మార్చి 21(తెలంగాణ పత్రిక)సిరిసిల్ల జిల్లా చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్లను నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ




మాట్లాడుతూ, సమగ్ర శిక్ష శాఖ, సంక్షేమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు అందించిన ఆర్డర్ల వస్త్ర ఉత్పత్తిని నిర్ణీత సమయంలో పూర్తిచేసి సప్లై చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి సంబంధిత ఆర్డర్ ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద చీరల పంపిణీ కోసం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు వచ్చిన ఆర్డర్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో గడువులోగా ఉత్పత్తి చేసి సప్లై చేయాలని అన్నారు.ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారి రాఘవరావు, టెస్కో ప్రతినిధి శంకరయ్య,వస్త్ర పరిశ్రమ వ్యాపారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో 10వ తరగతి మొదటి రోజు పరీక్షలు ప్రశాంతం..



**మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి**

మల్లాపూర్ మార్చి 21 2025 (తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలుగా మండలంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాతారం మరియు రాఘవపేట్ మొత్తం కలిపి మూడు పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని మొత్తం విద్యార్థులు 423 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాశిన్నట్లు ఎంఈఓ దామోదర రెడ్డి తెలిపారు. మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు 9 గంటల వరకే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారని ఎంఈఓ తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 సమయం వరకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు వచ్చేటప్పుడు పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులు ,పెన్సిల్, స్కేల్, మాత్రమే తీసుకురావాలని ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని వారు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 కోడ్ అమల్లో ఉందన్నారు. పరీక్ష రాసే



విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రాల్లో మంచినీటి, నీడ, విద్యుత్, మెడికల్, తదితర ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి 100% ఉత్తీర్ణు కావాలన్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యాశాఖ కొత్తగా పదవ తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్లెట్ తో పాటు ఓఎంఆర్ షీట్ కొత్తగా ప్రవేశపడుతున్నారని విద్యార్థులు జాగ్రత్తలు పాటించి రాయాలన్నారు. ఈ మూడు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్కాడ్ తనిఖీ చేశారని తెలిపారు . అలాగే 35 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మతోన్మాద బీజేపీ ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి

**- రాజ్యాంగ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలి**

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 21:దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం చేయాలని కుట్ర చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు దేశ ప్రజలంతా ముక్తకంఠంతో కంకణ బద్ధులై ఉండాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. పార్లమెంటు స్థాయిలో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువచ్చి దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు.దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని ఏకత్వానికి గండి కొట్టే విధంగా లౌకిక వ్యవస్థకు భంగం కలిగించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలనే బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి, రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కంకణబద్ధులు కావాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి నరేంద్ర మోడీ దేశాన్ని అప్పుల దేశంగా మారుస్తున్నాడని,గతంలో 80 లక్షల కోట్ల అప్పు ఉంటే తాజాగా 150 లక్షల కోట్ల అప్పుచేసిన బిజెపి కార్పొరేటు వ్యవస్థలకు కొమ్ముకాస్తుందన్నారు. గతంలో అనేకసార్లు నల్ల డబ్బు వెనక్కు తీసుకొస్తామని ప్రజలను నమ్మించిందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి నిరుద్యోగుల ఉసురు పోసుకుందన్నారు. గత పది ఏళ్ల క్రితం రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆత్మ గౌరవం కాకుండా ఆత్మవంచన పాలన




జరిగిందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు అనేక ప్రయత్నాలు చేసి ఎంతోమంది ఉద్యమకారులపై అనేక అక్రమ కేసులు పెట్టారని ఆనాటి పరిలో పెట్టిన కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కోరారుకాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కొంత ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఇంకా అనేక హామీలను నిలబెట్టుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ప్రవేశపెట్టిన అంకెలు గారడీ కాకుండా అమలు పరిచే దిశగా తమ పాలన కొనసాగాలన్నారు విద్యా వైద్యం స్వయం ఉపాధి అవకాశాల కోసం తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నామని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రేషన్ కార్డుల వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు.కడుపు నిండిన వారికి కాకుండా ఆకలితో అలమటిస్తున్న వారికి తక్షణమే లబ్ధి చేకూర్చే విధంగా ఉండాలని పేర్కొన్నారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ వంటి చిరుద్యోగులకు గత మూడు నెలల నుంచి ఆరు నెలలుగా జీతాలు రాకపోవడం శోచనీయమన్నారు వెంటనే జీతాలతో పాటు మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలు కూడా చెల్లించాలని ఎస్సీ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని, బీసీలకు 42% రిజర్వేషన్ హర్ష నియర్ మీనని దానికి సంబంధించిన బడ్జెట్ సైతం సంపూర్ణంగా విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు బీసీ బిల్లు విషయంలో పార్లమెంటులోనూ తమ చిత్తశుద్ధి నిరంబి నిరూపించుకోవాలని అన్నారు.వేసవికాలంలో సాగు తాగునీటి కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇప్పటికే పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి సాగు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని చాడా వెంకటరెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్,అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మీ,టేకుమల్ల సమ్మయ్య,బత్తుల బాబు,పైడిపల్లి రాజు,బ్రామండ్ల పెల్లి యుగంధర్,పిట్టల సమ్మయ్య, కంతాల శ్రీనివాస్ రెడ్డి,గొడిషెలతిరుపతి,మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ సూచనలతో పాఠశాలకు వంట సామాగ్రి అందించిన తహసీల్దార్



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 21.కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఇటీవల సందర్శించగా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంట సామాగ్రి పాడైపోయిందని పాఠశాల యాజమాన్య కమిటీ కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసిల్దార్ నవీన్ కుమార్ కు అవసరమైన సామాగ్రి అందించాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వంత ఖర్చుల ద్వారా ఇరవై వేల రూపాయల విలువైన మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,ఆకుల సతీష్, పెరుమండ్ల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, మార్చి 21,(తెలంగాణ పత్రిక) సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగంలో పని చేసి మరణించిన వారి వారసులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన సిరిగిరి నర్సింహులు అనే ఉద్యోగి అనారోగ్య కారణాలతో 2020 సంవత్సరంలో మరణించగా, వారి కుమారుడు సిరిగిరి రాజుకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అలాగే అదే విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన నగునూరి నాంపల్లి అనారోగ్య కారణాలతో 2023 సంవత్సరంలో మరణించగా అతని భార్య నగునూరి లత కు ఉద్యోగ నియామక పత్రం కలెక్టర్ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండగా, ఈరోజు నియామక పత్రాలను అందజేసినందుకు ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## తార ఆర్ట్స్ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత బుచ్చయ్య కు సన్మానం



**- ఐఎన్టీయూసి, సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "బుచ్చయ్య" కు పొగడ్తల జల్లులు.**



గోదావరిఖని: మార్చి 21 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈ మధ్యకాలంలో తార ఆర్ట్స్ అకాడమీ అందజేసిన సేవా పురస్కార్ స్వీకరించిన సింగరేణి ఆర్జీవన్ సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి కుందూరు బుచ్చయ్య సేవలను గుర్తు చేస్తూ శుక్రవారం ఉదయం సెక్టర్ 1 సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసులో ఎస్సీ వరప్రసాద్, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఐఎన్టీయూసీ నాయకులు, బుచ్చయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు బుచ్చయ్య చేసిన సేవలను గుర్తిస్తూ ప్రశంసించారు. కరోనా కష్టకాలంలో ఇంటి సభ్యులే పట్టించుకోని ఆనాటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవ చేయడం మానవతా హృదయపు గొప్పసేవకు తార్కానమని కొనియాడారు. రాబోవు రోజుల్లో విధుల్లో, సేవలో ఇతర రంగంలో గొప్ప పేరు తెచ్చుకొని మరిన్ని అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కచ్చుకాయల సదానందం, గుండేటి శ్రీను, పూసాల శ్రీనివాస్, తుమ్మ రవి, మల్లేష్, తిరుపతి, రాజయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగుసార్లు గెలిచి ఏం లాభం...?

**- బడ్జెట్ కాపీలు చదివి మాట్లాడాలి...**
**- జిల్లాకు కేటాయింపులు తెలుసుకో...**
**- గంగులకు కాంగ్రెస్ నేత పురుమల్ల సూచన..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 21:వరుసగా నాలుగుసార్లు గెలిచానని గొప్పలు చెప్పుకోవడం కాదు .. బడ్జెట్ లో ఏ జిల్లాకు ఎన్ని నిధులు కేటాయిస్తారో తెలుసుకున్న తర్వాత స్పందించాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.రాష్ట్ర బడ్జెట్ పై కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన విమర్శలను ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తిప్పికొడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మరుసటి రోజు సెలవు దినం బడ్జెట్ కాపీలను పూర్తిగా చదివి అవగాహన చేసుకోవడానికేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో రాష్ట్రం అవినీతిమయంగా మారిందన్న విషయం మరిచిపోవద్దన్నారు. అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యతనిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిధులను కేటాయించారని అన్నారు. బడ్జెట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నిధులు కేటాయించారని.. కావాలంటే మరోసారి చదువుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 2685 కోట్ల కేటాయించారని... శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ఫ్లడ్ కెనాల్ కు రూ.548 కోట్లు కేటాయించారని.. ఉమ్మడి జిల్లాకు సంబంధించినవి కావా అని ప్రశ్నించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కింద 101 కోట్లు కేటాయించారని... శాతవాహన యూనివర్సిటీకి 35 కోట్లు కేటాయించారని.. ఇవి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో లేవా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు విద్య, సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేసేందుకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్కరకు రాకుండా పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దాని మరమ్మత్తుల కోసం 2685 కోట్లు బడ్జెట్లో కేటాయించిన సంగతి తెలుసుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచంలోనే అద్భుత ప్రాజెక్టు కట్టామని గొప్పలు చెప్పుకున్న టిఆర్ఎస్ నాయకుల అవినీతి వల్లే కాళేశ్వరం నిరుపయోగంగా మారిందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి రూ.249 కోట్లు, ఎస్సారెస్పీ వరద కాల్వకు రూ.299 కోట్లు కేటాయించిందన్నారు.



శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కేటాయించిన నిధులతో పెండింగ్ లో ఉన్న స్టేజీ 2 పనులు పూర్తయ్యే అవకాశ ముందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ టు ఫేజ్ వన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో 1.51,400 ఎకరాలకు నీరందించే లక్ష్యంతో ఈ నిధులు కేటాయించారని పురుమల్ల శ్రీనివాస్ వివరించారు. గత సర్కార్ హయాంలో నిధుల్లేక నిర్లక్ష్యానికి గురైన శాతవాహన యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించిందని...ఇప్పటికే ఈ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీ, లా కాలేజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారన్న విషయం తెలుసుకోవాలన్నారు. యూనివర్సిటీ పరిధిలో ఎంఫార్మసీ కోర్సుకు కూడా అనుమతులు లభించాయన్నారు.కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ఈ నెలాఖరుతో ముగియనున్నదని... ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ గా 101 కోట్లు కేటాయించిందన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పరిధిలో ఇంకా 14పనులు నిర్మాణంలో ఉన్నందున వాటిని పూర్తి చేసేందుకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. అలాగే స్పోర్ట్స్ స్కూల్ కు 20 కోట్లు కేటాయించారన్నారు. కనీస సౌకర్యాలు లేక అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులకు బడ్జెట్ ఊరటనిస్తున్న విషయం తెలియదా అని ఆయన నిలదీశారు.

### పొన్నంను విమర్శించే స్థాయి లేదు..

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు ఎంపీగా ఉద్యమించి .. నేడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే అర్హత, స్థాయి, రెండూ గంగుల కమలాకర్ కు లేవని పురుమల్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. బీసీ సామాజికవర్గానికి మేలు జరగాలనే ఏకైక లక్ష్యంగా కులగణన సర్వేను, బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయడంలో పొన్నం ప్రభాకర్ ముఖ్య భూమిక పోషించారని వివరించారు. మంత్రి గా ఐదేళ్ళు ఉన్న గంగుల కమలాకర్ ఏనాడైనా తన శాఖ గురించి మాట్లాడారా అని నిలదీశారు. బీసీల కోసం నిరంతరం తపించే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తే సూర్యునిపై ఉమ్మేసినట్లే అవుతుందని ఆయన తేల్చిచెప్పారు. బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి 11405 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. గత సంవత్సరం 9200 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు పెరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని ఆయన స్పష్టం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీలపై వివక్ష చూపడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసే పనిలో ఉందని ఆయన వివరించారు.

# మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

**- మనిషిని మనిషి లాగా ఉండనివ్వదు,మనిషిని మూర□ం గా మారుస్తుంది.**

**- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు.**

హుజురాబాద్ మార్చి 21 (తెలంగాణ పత్రిక)విలాసాగర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు(యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సారథ్యంలో విలాసాగర్ గ్రామంలో గడపగడపకు చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర□ంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే






ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది.అలాగే వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు మరియు కూలీలు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లి నప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, ఎంపీడీఓ బీమేష్ , జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ వరగంటి రవి, డాక్టర్ రాజేష్, డాక్టర్ హీమబిందు, డాక్టర్ కార్తీక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, ఏ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ రత్న కుమారి, సదానందం, పంచాయితీ కార్యదర్శి విష్ణు, ఎ ఎన్ ఎం ఎస్ సౌందర్య, హైమావతి, మనోవికాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, రాజమ్మ, రాజేశ్వరి, సువర్ణ, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి




ముస్తాబాద్ మార్చ్ 21 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలో జై హనుమాన్ ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా చలివేంద్ర ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఎస్సై గణేష్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షులు ముచ్చర్ల నరేష్ గౌరవ అధ్యక్షులు బాల్ ఎల్లం. ఉపాధ్యక్షులు ఎడ్ల దేవయ్య. శీలం దేవయ్య. ఆటో యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో ప్రజా ధనం ఆదా... ఎన్నికల నిర్వహణ సులభతరం..

### - బిజెపి జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహారాజు.

– తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 21.వన్ నేషన్ , వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులు తగ్గుతాయని బిజెపి అన్నారు. వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ వీణవంక కార్యక్రమం శుక్రవారం వీణవంక బిజెపి మండల అధ్యక్షుడు బత్తినీ నరేష్ గౌడ్ ప్రోగ్రాం కన్వీనర్, ముత్యాల రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది అన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని , 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ,అధికారులు ,విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉందన్నారు.కమిటీ సిఫార్సులను



అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి ,ఎనగంటి శ్రీనివాస్ ప్రోగ్రాం ,కో కన్వీనర్ సిహెచ్ కొండల్ రెడ్డి, దాట్ల వీరస్వామి ,మారం తిరుపతిరెడ్డిపార్లపల్లి ,స్వామి ,కర్రె నాని, అజయ్, పోతారవేన శ్రీనివాస్,హరీష్, అప్పని కొమురయ్య ,ముష్కుల రాజి రెడ్డి , రాజు కుమార్ ,ఉడుత కుమార్,ముత్యాల సతీష్ రమణారెడ్డి, వరి కోల్ రాజు, కొండల్ ,కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడి ముందస్తు అరెస్ట్

తెలంగాణ పత్రిక,చందుర్తి మండలం, మార్చ్ 21. ముదిరాజు కులస్తులను బి సి డి నుండి బీసీ.ఏ.లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే పిలుపుతో చందుర్తి మండల ముదిరాజు సంఘ మండల అధ్యక్షుడు తుపాకుల రవి పలువురి నాయకులను కలిసే క్రమంలో అతడిని శుక్రవారం రోజున చందుర్తి ఎస్ఐ అంజయ్య ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అరెస్టుతో ఉద్యమం ఆగదని ముదిరాజ్ కులస్తుల స్థితిగతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలిపారు.



## ఓకే దేశం ఓకే ఎన్నికపై బిజెపి వర్క్ షాప్

తెలంగాణ పత్రిక,చందుర్తి మండలం, మార్చ్ 21. చందుర్తి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజయేందర్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై ఆ పార్టీ శ్రేణులతో వర్క్ షాప్ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా వ్యయం తగ్గి పరిపాలన సామర్థ్యం పెరుగుతుందని ఓటర్ అలసట తగ్గి మెరుగైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాకేష్,మండల కన్వీనర్ పెరుక గంగరాజు,కోకన్వీనర్లు షిరిడి మల్లేశం, పరుశరాములు,నాయకులు హన్మయ్య చారి, చింతకుంట



సాగర్, చింతకుంట గంగాధర్, చింతకుంట శ్రీనివాస్, లోకోజు సతీష్, మట్కాము మల్లేశం, నరేష్ మోత్కుపల్లి రాజశేఖర్ సుధాకర్ పతిపాక శ్రీనివాస్, కమలాకర్,చిర్రం తిరుపతి, సిరికొండ తిరుపతి, లింగారావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యునికి ఆర్థిక సాయం..

### - మాతృమూర్తి మృతి చెందడంతో ప్రెస్ క్లబ్ అండలి

వేములవాడ మార్చి 21తెలంగాణ దినపత్రిక వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ (143 ) ప్రెస్ క్లబ్ సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ప్రెస్ క్లబ్ సభ్యులకి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుడు హరీష్ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని, యూనియన్ తరపున అతనికి అన్ని విధాల అండగా ఉంటామని, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా,



వేములవాడ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య,ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒరగంటి విష్ణు, ప్రచార కార్యదర్శి దెబ్బట్టి ప్రవీణ్ , సోహైల్, రియాజ్ శ్యామ్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపి ఆశీస్సులు తెలియజేసిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్.

గోదావరిఖని:మార్చి 21( తెలంగాణ పత్రిక ప్రతినిధి )స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -2 కు చెందిన 10వ తరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులను సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి.శ్రీనివాస్ కొత్తగూడెం నుండి విచ్చేసి స్వయంగా విద్యార్థులనువారి పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేకంగా కలిసి పరీక్షలు బాగా రాసి 100%ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు. అలాగే పరీక్ష సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా పాటించవలసిన నియమాలను వివరించి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని,ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ %జడవీణ% శ్రీ బలరాం సార్ ఆశీస్సులు అందజేశారు.. వారివెంట పాఠశాల హెడ్మాస్టర్ బి.శ్రీనివాస్ ,తెలుగు ఉపాధ్యాయుని ఎ. శశికళ మరియు పూర్ణ చందర్ ఇతర ఉ



పాధ్యాయులు పరీక్షలు చక్కగా రాయాలని విద్యార్థులను ఆశీర్వాదం అందించారు

## సుస్థిర వ్యవసాయంపై నిపుణుల ప్రసంగం

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 21గ్రీన్ స్కూల్ లో భాగంగా ఈరోజు కథలాపూర్, జిల్లా: జగిత్యాల ప్రాథమిక పాఠశాల పోతారం లో సుస్థిర వ్యవసాయంపై నిపుణుల ప్రసంగం జరిగింది.వ్యవసాయంలో రసాయనాలు మరియు పురుగుమందుల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు బయో మరియు జీవామృతం వంటి ఇతర సంప్రదాయ వ్యూహాలు వ్యవసాయం లో అలవర్చుకోవాలని పోతారం గ్రామం %ూజుూ% శేఖర్ వివరించారు.విద్యార్థులు రసాయన ఆహార ఉత్పత్తులను తగ్గిస్తామని మరియు వారి ఆహారంలో సేంద్రీయ ఆహారాన్ని చేర్చుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో %ఎవీ,ూూఖీఖీ ం%విద్యార్థులు పాల్గొని %ూజుూ% శేఖర్ జ్ఞాపిక తో సత్కరించారు.




## లీగల్ సెల్ ఆధ్వర్యంలో పిల్లలకు కూలర్ల పంపిణీ

మార్చ్ 21 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వారు బాల సదన్ లో పిల్లలకు కూలర్స్ పంపిణి చేశారు.లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు సామాజిక సేవలో భాగంగా బాల సదన్ లోని చిన్నారులకు కూలర్స్ పంపిణీ చేశారు. వేసవి కాలంలో పిల్లలు వేడికి గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ జగిత్యాల కార్యదర్శి కె ప్రసాద్ హాజరయ్యారు. అతిథులుగా చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ కె చంద్ర మోహన్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి సతీష్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్ విజయ కృష్ణ సిఎచ్ అనురాధ డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ బి నరేష్ డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ హరీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె ప్రసాద్ మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి ఈ తరహా సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. సామాజిక



బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారులు అందించిన కానుకలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని వారు సంకల్పించారు.

## పోలీస్ కమిషనర్‌ను కలసిన టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 21: కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అవినీతి, అక్రమాలను అరికట్టాలని సీపీ ని కోరారు. కరీంనగర్ ను నేర రహిత జిల్లా గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా సీపీ కి విజ్ఞప్తి చేశారు. పోలీస్ కమిషనర్ ను కలసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు,



జిల్లా సహాయ కార్యదర్శి జి. కిరణ్, నాయకులు ఎల్ సురేష్, సుదర్శన్ రెడ్డి, శంకర్ రెడ్డి, నరేష్ లు ఉన్నారు.

## మంచినీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

### - గంభీరావుపేటలో 9వ వార్డు కాలనీవాసులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 21 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 9వ వార్డు కాలనీవాసులు మంచినీటి సమస్య పరిష్కరించాలని శుక్రవారం రోజున ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు మా 9వ వార్డు కాలనీవాసులం నీటి సమస్యతో ఎంతో బాధపడుతున్నామని బోరు చెడిపోయి చాలా రోజులు గడిచిన పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మిషన్



భగీరథ నీళ్లు రెండు లేదా మూడు బిందెల కన్న ఎక్కువ రావడం లేదని అవి కూడా ఎప్పుడు వస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు మండలం కేంద్రంలోని పలు వార్డులలో ఇదే పరిస్థితి నెలకొంది మురికి కాలువలు తీయకపోవడంతో సాయంత్రం సమయాలలో దోమలు ఇంట్లోకి చేరుతున్నాయని వాటి వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని మాకు నీటి సమస్యతో పాటు మురికి కాలువ సమస్యను పరిష్కరించేలా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు

# 800 కోట్ల తో కరీంనగర్‌ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే...

- కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ ముఖచిత్రం మారింది..
- కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలేప్పుడువచ్చినఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి..
- 16 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కరీంనగర్ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలే...
- కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది... బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ..
- కరీంనగర్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా రెపరెపలాడాలి..
- ఆ లక్ష్యంతో బిజెపి శ్రేణులంతా పనిచేయండి..
- బిజెపి కరీంనగర్ నగర విస్తృత స్థాయి సమావేశంలో నేతల వ్యాఖ్యలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 21: కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ హెూదాతో కరీంనగర్ రూపురేఖలు, ముఖచిత్రం మారిపోయిందని, దాదాపు 800 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని , కరీంనగర్ ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందని బిజెపి నేతలు వ్యాఖ్యానించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పట్టణ నాయకుల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాసర సత్యనారాయణ రావు మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు, బంగారు రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ లు మాట్లాడి, కరీంనగర్ పట్టణ బిజెపి శ్రేణులకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కరీంనగర్ పట్టణంలోని ప్రధాన రహదారులు, పలు ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లు , డ్రైనేజీలు , నూతన నిర్మాణాలను స్మార్ట్ సిటీ కింద చెప్పటం జరిగిందని, పదేళ్లుగా కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం ఇచ్చిన నిధులతోనేనని, ఈ నిధులను సాధించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రధానంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. ఇటీవలే కేంద్రమంత్రి కట్టర్ చేతుల మీదుగా అమృత్ పథకం కింద కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లో 24 గంటల మంచినీటి సదుపాయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలో కరీంనగర్ పట్టణ వ్యాప్తంగా ప్రజలకు 24 గంటల మంచినీటి సౌకర్యాన్ని అందించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తగిన కృషి చేస్తున్నారన్నారు. ఇన్నేళ్లుగా కరీంనగర్ పట్టణ అభివృద్ధి బిజెపి కంకణం కట్టుకుని పనిచేస్తుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించడం లేదని , ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో ఇది తేటతెల్లమైందని, రోజురోజుకీ కాంగ్రెస్ గ్రాఫ్ దారుణంగా పడిపోతుందన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు . ఇక బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయడానికే భయపడుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేక తోక ముడిచిందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఓ ఔటేటెడ్ పార్టీగా మారిందన్నారు. ప్రజలంతా బిజెపి మోడీ నాయకత్వాన్ని, పాలనను కోరుకుంటున్నారన్నారు. కరీంనగర్లో బిజెపి బలంగా ఉందని, స్థానికంగా కేంద్ర మంత్రి ఉన్నారని , జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో బిజెపి శక్తి చాటి చెప్పడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పై కాషాయ జెండా రెపరెపలాడే లక్ష్యంతో బిజెపి శ్రేణులంతా పనిచేయాలన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు , తాజా మాజీ కార్పొరేటర్లు, కరీంనగర్ జోన్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పోలింగ్ బూత్ బాధ్యులు , పట్టణ ముఖ్య నేతలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



వేములవాడ,మార్చి,21, తెలంగాణ పత్రిక అగ్ని ప్రమాదాల నివారణపై వేములవాడ పట్టణంలోని తెలంగాణ గురుకుల సోషల్ వెల్ఫేర్ బాయ్స్ పాఠశాలలో అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అగ్ని మాపక అధికారీ ఎన్.అనిల్ కుమార్,, సిబ్బంది రాజేంద్ర ప్రసాద్, చంద్ర శేఖర్, ఉపేందర్, ప్రేమ్ చంద్, ప్రిన్సిపాల్, సత్యనారాయణ రెడ్డి, పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అణచివేతలో మోడీ-ట్రంప్ ఇద్దరూ ఇద్దరే

ఇప్పటి వరకైతే భారత్, అమెరికా రెండూ పెద్ద ప్రజాస్వామిక దేశాలే. ఎవరూ కాదనటం లేదు. కానీ ఆచరణ చూస్తే నిరంకుశత్వానికి దారితీస్తున్నట్లుగా వ్యవహరించటం ఆందోళన కలిగిస్తోంది. వ్యవస్థలను దిగజారుస్తున్నారు, కొత్త అర్థాలు చెబుతున్నారు, పాలకులను విమర్శించటాన్ని దేశ ద్రోహంగా చిత్రిస్తూ బ్రిటీష్ వలస పాలకులను గుర్తుకు తెస్తున్నారు. మన గతం గురించి మరచిపోయిన వారికి దాన్ని గుర్తు చేయటం కూడా ఒకందుకు మంచిదేనేమో? ఏదీ ఊరికే రాదు అన్నట్లుగా మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఊరికే రాలేదని కొందరైనా తెలుసుకుంటారు. రెండు చోట్లా చట్టాలు, నిబంధనలకు వక్రభాష్యాలు చెప్పి భావ ప్రకటన, నిరసన తెలిపే హక్కును హరించే ఉదంతాల గురించి చెప్పుకోవటం దేశ వ్యతిరేకతగా పరిగణించినా ఆశ్చర్యం లేదు. రోజులిలా ఉన్నాయి. ఏం జరిగినా ఎదుర్కోక తప్పదు.


## ప్రశాంతంగా ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు

- విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలు రాయాలి
- మండల విద్యాధికారి గంగారాం
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక, మార్చి,21రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ గురించి మండల విద్యాధికారి గంగారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా అందులో మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ బాలుర బాలికల పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలు లింగన్నపేటలోని హైస్కూల్ లో ఒక పరీక్ష కేంద్రం మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో కలిపి 542 విద్యార్థులకు గాను 540 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు మిగతా ఇద్దరు హాజరు కాలేకపోయారని తెలిపారు శుక్రవారం రోజున పదో తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్ష కేంద్రం వద్ద తల్లిదండ్రులు విద్యార్థులను వదలి పలు సూచనలు చేశారు మొదట విద్యార్థులు భయాన్ని వీడి ధైర్యంగా పరీక్షలు రాయాలని ఎలాంటి ఆందోళన చెందకుండా తొందర పడకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకొని పరీక్షలు రాయాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు కీలకమని ప్రశ్నలు పూర్తిగా చదివి సమాధానాలు రాసి మంచి ఫలితాలు సాధించాలనీ అనుకున్న లక్ష్యన్ని సాధించడం కోసం విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా శ్రమించాలని తెలుపుతూ విద్యార్థులందరికీ మండల విద్యాధికారి తో పాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## అధికారంలో ఉండగా రైతులను మరచిన మాజీ ఎమ్మెల్యే



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 21.మండలంలోని మల్లన్నపల్లె గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎండిన పంట పొలాలను పరిశీలించడం పట్ల మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...మీరు అధికారంలో ఉన్నప్పుడు పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు మీ దగ్గరికొస్తే వడగండ్ల వానలు పడి నష్టపోయారు అనుకోండన్న మీ మాటలను ఈ నియోజకవర్గ రైతులు ఇంకా మర్చి పోలేదన్నారు. వరదకాలువకు తూములు ఏర్పాటు చేసి నాన్ కమాండ్ ఏరియాకు నీరు అందిస్తామని అట్టహాసంగా అప్పటి మంత్రి ఈటెల రాజేందర్ తో కలిసి శంకుస్థాపన చేసి తట్టెడు మట్టి కూడా తీయలేని నువ్వు రైతుల కోసం మాట్లాడటం నవ్వొచ్చే అంశమన్నారు. వడగళ్ల వానలతో నియోజకవర్గంలో నష్టపోయిన రైతులకు నష్టరిహారం చెల్లిస్తామని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రామడుగులో ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోలేదని, అప్పుడే రైతుల పట్ల నీకున్న సోయి ఏపాటిదో తెలిసిందన్నారు. కానీ మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గెలిచిన వెంటనే వరద కాలువకు తూము పనులను గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి నియోజకవర్గంలోని 26 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులను ప్రారంభించడంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని నిత్యం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఏదో రైతులు, ప్రజలు నన్ను మర్చిపోయేలా ఉన్నారని కపట ప్రేమ చూపిస్తూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావ్ కానీ నీ హయాంలో ఒక్క రైతును ఆదుకున్న పాపాన పోలేదన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 21 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ భారత ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్, యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వర్తించి, యువత ఆర్థికపరంగా, రాజకీయంగా, విద్యాపరంగా, అభివృద్ధి చెందిన భారత దేశంగా వికసించాలని సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో చదువుతున్న లైఫ్ సైన్స్ విద్యార్థులు ప్రవళిక, కీర్తి,సాగరిక దివ్య జ్యోతి,మనోజ్ఞ కార్యక్రమంలో పాల్గొని జిల్లాస్థాయిలో నోడల్ క్లస్టర్ కరీంనగర్ ఎంపిక అయినందుకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి.ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి విద్యార్థులను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ప్రభాకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వై. ఆంజనేయులు ఎన్ఎస్ఎస్ పిఓ ధర్మపురి, డబ్ల్యు ఈసి కోఆర్డినేటర్ శ్రీమతి. వాణి,ఆది విష్ణువు, కె.వి బిక్షమయ్య శ్రీనివాస్ మనోహర్ సుచరణ్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మాతృమూర్తి మృతి చెందడంతో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యునికి ఆర్థిక సహాయం

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్.**



వేములవాడ,మార్చి,21, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ (143 ) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ప్రెస్ క్లబ్ సభ్యులకి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫిక్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుడు హరీష్ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని, యూనియన్ తరపున అతనికి అన్ని విధాల అండగా ఉంటామని, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక, నర్సయ్య,ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒరగంటి విష్ణు, ప్రచార కార్యదర్శి దెబ్బట్టి ప్రవీణ్ , సోహైల్, రియాజ్ శ్యామ్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న కరీంనగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు




హుజురాబాద్ మార్చి 21 (తెలంగాణ పత్రిక) కరీంనగర్ బార్ అసోసియేషన్ 2025-2026 సం. నాకు గాను ఎన్నికలు ఏప్రిల్ 4న నిర్వహించాలని కోరుతు తెలంగాణ బార్ కౌన్సిల్ పేర్కొంటూ గురువారం ఉత్తర్వులు జారీ చేస్తూ ఎన్నికల నిర్వహణ కు అడాక్ కమిటీ నియమకం చేశారు. ఈ ఆడాక్ కమిటీ లో సీనియర్ న్యాయవాదులు కాసుగంటి మాధవ రావు, పాక సజన్ కుమార్, ఉరుమెట్ల రాజేష్, కటకం శ్రవణ్ కుమార్ ఉన్నారని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ ఒక్క ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 21 న వాలిడ్ ఓటర్ లిస్టు, 22,26 తేదీలలో నామినేషన్లు, 27 స్క్రూట్నీ, 28 నామినేషన్ల ఉపసంహరణ, ఏప్రిల్ 4 ఎన్నికల పోలింగ్, అదే రోజు రిజల్ట్ ప్రకటన, 5 తేదిన కొత్తవారు ఛార్జ్ తీసుకోవాలని షెడ్యూల్ ను పాటించాలని బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ట్రస్మా అధ్యక్షులు




నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 21:- నూతనంగా సోన్ సర్కిల్ సీఐ గా నియమితులైన గోవర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ సోన్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడడంలో విజయవంతం కావాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సోన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



వేములవాడ,మార్చి,21, తెలంగాణ పత్రిక: వేములవాడ బిసి జాతీయ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డివేణి పరశురాం మాట్లాడుతూ. బిసిడి నుండి బీసీ ఏ కు ముదిరాజ్ లను చేరుస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వ నిర్ణయాన్ని ఎండగడుతూ ఈ రోజున ముదిరాజ్ మత్స్యకార సంఘాలుచలో అసెంబ్లీ ముట్టడికిపిలుపు ఇచ్చిన నేపథ్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం. ఈరోజు ముదిరాజుల బిసి డి నుండి బీసీ ఏ మార్పుటకు అసెంబ్లీ ముట్టడి వెళ్లే క్రమం లోరాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షు లు చొక్కాల రాము వేములవాడ టౌన్ ప్రెసిడెంట్ లాల దేవయ్య బిసి జాతీయ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డవేని పరశురాం సంకెపల్లి అరెస్ట్ చేసిన వేములవాడ టౌన్ పోలీస్.

## ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన

# కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 21: పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమవగా, తొలి రోజునే కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం ల నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులకు సూచించారు. ఎక్కడ కూడా



కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా, పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు. కాగా, జిల్లాలో 22,774 మంది విద్యార్థిని, విద్యార్థులకు గాను తొలి రోజున 22,715 మంది పరీక్షకు హాజరయ్యారని, 59 మంది గైర్హాజరు అయ్యారని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కవిత ఉన్నారు.

# కొలోస్ట్రమ్.. గొప్ప ఫుడ్ సప్లిమెంట్!



కొలోస్ట్రమ్ పేరు మనకు అంతగా పరిచయం లేకపోవచ్చు. కానీ, ఆవు ముర్రుపాలు లేదా జున్నుపాలనే ఇంగ్లిష్‌లో కొలోస్ట్రమ్ అంటారు. దూడకు జన్మనిచ్చిన తర్వాత ఆవు పొదుగు నుంచి కొన్ని రోజులపాటు విడుదలయ్యే ముర్రుపాలను 'ద్రవరూప బంగారం' (లిక్విడ్ గోల్డ్)గా భావిస్తారు. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటిబాడీస్ పుష్కలంగా ఉండే ఆవు ముర్రుపాలు మన శరీర కణాల మరమ్మతు, గాయాలు మాన్పడం, రోగ నిరోధక వ్యవస్థ, పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముర్రుపాలను భారతదేశంలో వేల సంవత్సరాల కిందటే ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించారు. వీటిపై శాస్త్రీయ అధ్యయనం 1799లో క్రిస్టఫ్ విల్‌హెల్మ్ హూఫ్‌లాండ్ నిర్వహించాడు. మన ఆరోగ్యానికి అండగా నిలిచే ఆవు ముర్రుపాలు ఇప్పుడు పొడి, ట్యాబ్లెట్ల రూపంలో సప్లిమెంట్లుగా దొరుకుతున్నాయి. వీటి మేలు గురించి తెలుసుకుందాం.

అథ్లెట్ల ప్రదర్శన మెరుగుపడటానికి, వాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకోవడానికి కొలోస్ట్రమ్ సాయపడుతుంది. కొలోస్ట్రమ్‌లో ఇమ్యునోగ్లోబ్యులిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన రోగ నిరోధక వ్యవస్థకు గొప్పశక్తినిస్తాయి. దీంతో మనం ఇన్ఫెక్షన్ల బారినపడే ముప్పు తగ్గుతుంది. రోజుకు ఒకటి చొప్పున కొలోస్ట్రమ్ సప్లిమెంట్ తీసుకునే 79 శాతం మంది లాలాజలంలో యాంటి బాడీస్ మోతాదు పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు. అలా ఈ సప్లిమెంట్లు మన శ్వాసనాళాన్ని ఇన్ఫెక్షన్ల బారినపడకుండా నివారిస్తాయట. అంతేకాదు.. కొలోస్ట్రమ్‌లో లాక్టోఫెరిన్, లైసోజైమ్ అనే యాంటిమైక్రోబియల్ (సూక్ష్మజీవి నిరోధక) ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి మనకు రక్షణను ఇస్తాయి. అయితే కొలోస్ట్రమ్ సప్లిమెంట్లను పాలంటే అలర్జీ ఉన్నవాళ్లు కొంచెం ఆలోచించి తీసుకోవాల్సి ఉంటుంది. పైగా వీటికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) నుంచి అనుమతులు కూడా రాలేదు. ఇక ఈ సప్లిమెంట్లు మోతాదు మించితే కడుపు ఉబ్బరం, డయేరియా లాంటి జీర్ణ సమ స్యలు తలెత్తుతాయి. చిన్నపిల్లలు, బాలింతలు వీటిని తీసుకోకూడదు. ఎవరైనా సరే డాక్టర్ల సలహా మేరకే సప్లిమెంట్లను తీసుకోవాలి. కొలోస్ట్రమ్‌కు ఇదే నియమం వర్తిస్తుంది.

# గసగసాలతో గంపెడు ప్రయోజనాలు..



## వీటితో ఎన్నో సమస్యలు పరార్?

సాధారణంగా అందరి వంటింట్లో మసాలా దినుసులు తప్పకుండా ఉంటాయి. ఇవి వంటలకు రుచి అందించడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తాయి. మసాలా దినుసుల్లో ఒకటి గసగసాలు. ఇవి మంచి పోషక విలువలను కలిగి ఉంటాయి. రోజు వారి ఆహారంలో భాగంగా గసగసాలను చేర్చుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. శరీరంలోని కణాల వాపు తగ్గడానికి, గుండె ఆరోగ్యం పనితీరు మెరుగుపరచడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇన్ని లాభాలు ఉన్న గసగసాల గురించిన మరిన్ని ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

భారతీయులు గసగసాల ప్రత్యేకత తెలుసు. వంట రుచిని ఇవి మార్చేస్తాయి. గసగసాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వంటగదిలో గసగసాలు అందరికీ సుపరిచితమే. కానీ గసగసాలు వంట చేయడానికి మాత్రమే ఉపయోగపడతాయనుకుంటాం.. కానీ గుండె జబ్బులు, జీర్ణక్రియ, జుట్టు, చర్మ సమస్యలు, నిద్రలేమి, మధుమేహం, ఎముక అసాధారణతలు, నరాల సమస్యలు వంటి అనేకవ్యాధులకు చికిత్స చేసే ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి గసగసాలలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాహారాలు ఉన్నాయి. 100 గ్రాముల మొత్తం గసగసాలలో కింది పోషకాలు ఉంటాయి.. పోషకాల మొత్తం శక్తి 536 కేలరీలు, ప్రోటీన్ 21.43 గ్రాములు, లిపిడ్ (కొవ్వు) 39.29 గ్రా, కార్బోహైడ్రేట్ 28.57 గ్రాములు, ఫైబర్ 25 గ్రాములు, చక్కెర 3.57 గ్రాములు, కాల్షియం 1,250 మిల్లీగ్రాములు, ఐరన్ 9.64 మి.గ్రా, మెగ్నీషియం 357 మి.గ్రా, జింక్ 8.04 మి.గ్రా ప్రధానంగా 3 రకాల గసగసాలు ఉన్నాయి. అవి తెల్ల గసగసాలు (వంట కోసం ఉపయోగించే ఆసియా లేదా భారతీయ గసగసాలు అని పిలుస్తారు), బ్లూ గసగసాలు (యూరోపియన్ గసగసాలుగా పిలుస్తారు, బ్రెడ్, ఇతర మిఠాయిలో ఉపయోగిస్తారు), ఓరియంటల్ గసగసాలు (ఓపియం గసగసాలు అని పిలుస్తారు.

**నిద్రలేమి నుండి ఉపశమనం :** గసగసాలలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఒత్తిడి ఉపశమనం, ప్రశాంతమైన నిద్రకు దారితీస్తుంది. పడుకునే ముందు పాలలో గసగసాల టీ లేదా గసగసాల పేస్ట్ వేసి తాగడం వల్ల శరీరంలో మెటబాలిజం పెరిగి నిద్ర వస్తుంది. ఇది నిద్రలేమి వంటి సమస్యను నయం చేస్తుంది.

**మహిళల్లో వంధ్యత్వం :** స్త్రీలలో వంధ్యత్వాన్ని నివారించడంలో గసగసాలు, దాని నూనె చాలా మేలు చేస్తాయి. ట్రైడ్ ఫెలోపియన్ ట్యూబ్స్ ఫలదీకరణ గుడ్డు గర్భాశయ గోడకు అటాచ్ చేయకుండా నిరోధిస్తుంది. గసగసాలతో ఫెలోపియన్ ట్యూబ్‌లను ఫ్లష్ చేయడం ద్వారా,ఏదైనా శిథిలాలు లేదా శ్లేష్మ కణాలు కరిగి, అడ్డంకిని తొలగిస్తాయి. తద్వారా సంతానోత్పత్తి అవకాశాలు పెరుగుతాయి. గసగసాలలోని నార కామోద్దీపన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది లిబిడోను పెంచుతుంది. లైంగిక జీవితాన్ని మెరుగుపరుస్తుంది.

**జీర్ణక్రియలో సహకరిస్తుంది :** ఫైబర్ పుష్కలంగా ఉండే గసగసాలు జీర్ణక్రియను ప్రోత్సహించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది ఆహారం నుండి పోషకాలను గ్రహించడాన్ని పెంచుతుంది. ఇది మలబద్ధకాన్ని నయం చేస్తుంది. మలద్వారం ద్వారా వ్యర్థ పదార్థాలను సులభంగా వెళ్లేలా చేస్తుంది.

**గ్రహణ సామర్థ్యాన్ని పెంపొందించడం:** గసగసాలలో ఐరన్ పుష్కలంగా ఉన్నందున, అవి సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రక్తంలో ఎర్ర రక్త కణాలు,హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. మెదడుకు ఆక్సిజన్, ఎర్ర రక్త కణాల తగినంత సరఫరా న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిని నియంత్రించడానికి, అభిజ్ఞా శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దీని ద్వారా మతిమరుపు వంటి సమస్యలు తగ్గుతాయి.

**గుండెను ఆరోగ్యంగా ఉంచడం:** గసగసాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి.మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇందులోని ఒలీక్ యాసిడ్ రక్తపోటును తగ్గిస్తే, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్ గుండెకు మరింత మేలు చేస్తుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం:** గసగసాలలో ఖనిజాలు, జింక్ పుష్కలంగా ఉన్నాయి. ఇవిఎముక ఖనిజ సాంద్రతను పెంచుతాయి, ఎముకలు,బంధన కణజాలాలను బలోపేతం చేస్తాయి. ఎముక పగుళ్ల నుండి రక్షిస్తాయి. ఇందులోని మాంగనీస్ ఎముకలలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా ఎముకలు దెబ్బతినకుండా కాపాడుతుంది.

**చర్మం, జుట్టు ఆరోగ్యం :** గసగసాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. చర్మం, జుట్టు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే చర్మం మంట, స్కాల్ప్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గసగసాలలోని అధిక మొత్తంలో లినోలిక్ యాసిడ్ దురద, కాలిన గాయాలు, స్కాబ్‌ల చికిత్సలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గసగసాల పేస్ట్‌ను ఫేస్ మాస్క్‌గా ముఖానికి అప్లై చేయడం వల్ల మొటిమలు తొలగిపోయి, శుభ్రమైన, మెరిసే చర్మాన్ని అందిస్తాయి. మీ అందాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గేందుకు..బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా గసగసాలు తినాలి.గసగసాలలో ప్రొటీన్, ఫైబర్, ఎనర్జీ, కార్బోహైడ్రేట్స్, ఐరన్, కాల్షియం, జింక్, విటమిన్ బి-6, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ప్రొటీన్ వంటి పోషకాలు ఉన్నాయి. గుండె, జీర్ణవ్యవస్థ, జుట్టు, చర్మం, నిద్రలేమి, మధుమేహం, ఎముకలు, నరాల సమస్యలతో సహా అనేక వ్యాధులలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** గసగసాలలో కాల్షియం ,కాపర్ ఎక్కువగా ఉంటాయి. మీ ఎముకలు బలహీనంగా ,నొప్పిగా ఉంటే గసగసాలు తినడం మంచిది. గసగసాలు ఎముకలను బలపరుస్తాయి. ఇందులోని మాంగనీస్ ప్రొటీన్ కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన ఎముక నష్టాన్ని నివారించవచ్చు.


**రోగనిరోధక శక్తిని పెంచుతుంది :** గసగసాలలో బయోయాక్టివ్ పదార్థాలు ,యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో, జింక్ జ్వరం, చలి, గొంతు నొప్పి ,ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌లను నివారించడంలో అత్యంత ప్రభావవంతమైనది.

# రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్రలు

## మాజీ మంత్రి ప్రస్తుత బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 21: ఏఐసీసీ పిలుపు పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,మాజీ ఎమ్మెల్యే ఆరికల నర్సారెడ్డి, సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సంతోష్, నుడ చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జై బాపు జై భీం జై సంవిధన్ అనే కార్యక్రమం అందరి భవిషత్ కొరకు చేపట్టడం జరిగిందని, దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి నాయకుల తీరును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తీసుకుంది అని, అందులో భాగంగా ఈ నెల 19వ తేదీన రాష్ట్రస్థాయిలో, ఈరోజు జిల్లా స్థాయిలో, 28వ తేదీ వరకు మండల స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశాలు నిర్వహించి గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజలకు అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం చేస్తుంది అని, రాజ్యాంగ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ పరిపాలన కొనసాగిస్తుందని దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత భారత పౌరులు అందరి పైన ఉంది అని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఎండగాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరే వేసే విధంగా పాదయాత్రలు కొనసాగాలని మండల అధ్యక్షులకు కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ సమయాన్ని కేటాయించి ప్రజలకు రాజ్యాంగ విలువలు అందించే విధంగా అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేరవేసే విధంగా ప్రతి మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం అనేది కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎంతో ముఖ్యమైనది అని, రాజ్యాంగ పరిరక్షణ అనేది మన బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయడం ద్వారా దేశంలో బిజెపి చేస్తున్న కుట్రలు ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల కు చేరవేయాలని, అదేవిధంగా గ్రామ గ్రామాన క్షేత్రస్థాయిలో పాదయాత్రలు చేస్తూ ప్రజలకు వద్దకు వెళ్లడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వాటిని పరిష్కరించే విధంగా దోహద పడడానికి ఉపయోగపడుతుంది అని అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా తరువాత కాంగ్రెస్ నాయకు లకు ప్రజలకు మధ్య వచ్చిన కొంత దూరాన్ని తగ్గించే విధంగా పాదయాత్ర ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు కావున ప్రతి మండలంలో ఈ నెల 28వతేదీ వరకు రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో అన్నిటికంటే ముందు నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ రూరల్ బాల్కొండ నియోజకవర్గంలో ఈ కార్యక్రమము పూర్తిచేసే విధంగా కంకణ బద్ధులమై పని చేయాలని ఆయన అన్నారు. నిజామాబాద్ రూరల్ బాల్కొండ నియోజకవర్గంలోని అందరూ నాయకులను సమన్వయపరుస్తూ అందరితో మాట్లాడుతూ కార్యక్రమాన్ని పూర్తి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి,ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి,ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ ఏబీ శ్రీనివాస్,పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి,ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,మాజీ పీసీసీ కార్యదర్శి రం భూపాల్,మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు అవెజ్ ఖాన్,ఈసా,సుమన్,సాకినాల శివ కుమార్, పి గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,వివిధ మండలాల అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




### బహిరంగ ప్రకటన

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, సిరిసిల్ల గారి సన్నిధిలో

**S.O.P. No.7 of 2025**

బండి శ్రేష్ఠ (మైనర్) వారి సమీప స్నేహితురాలు,
బండి శంకరవ్వ (నాయనమ్మ)

...పిటిషనర్

మరియ

1. మేనేజర్, కరీంనగర్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా.
2. ఇన్ రే.

...రెస్పాండెంట్స్

**ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న పిటిషనర్ బండి శ్రేష్ఠ (మైనర్) వారి సమీప స్నేహితురాలు బండి శంకరవ్వ (నాయనమ్మ) నివాసం: 4-72/1, కోనరావుపేట్ గ్రామం %డ% మండలం, రాజన్న సిరిసిల్ల గారు రెస్పాండెంట్ నెం. 1 వద్ద తాకట్టు పెట్టిన ఆభరణాలు 1. బంగారు గొలుసులు (2) లోన్ ఖాతా 20.203050400013095 విలువ 5.28,560/- 2. బంగారు ఉంగరం (1) లోన్ ఖాతా 30.203050400013351 2 5.13,600/- 3. బంగారు గొలుసు (1) 5 5 30.203050400013351 విలువ రూ. .14,620/-తీసుకొను నిమిత్తం పై న్యాయస్థానంలో "సక్సేషన్ సర్టిఫికేట్ (వారసత్వ ధృవీకరణ పత్రం)" కొరకు పై దావా తేది: 19-11-2024 రోజున పై న్యాయ స్థానంలో వేసియున్నారు. ఇట్టి కేసులో ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో తగు దస్తావేజుల ఆధారముగా పై న్యాయ స్థానంలో తేది: 24-03-2025 రోజున ఉ. 10-30 నిలకు స్వతహాగా కానీ లేదా ప్లీడర్ ద్వారా గాని హాజరు అయి జవాబు ఇవ్వగలరు. లేనిచో పిటిషనర్ గారు దాఖలు చేసిన కేసును విచారించి పిటిషనర్ గారికి "సక్సేషన్ సర్టిఫికేట్ (వారసత్వ ధృవీకరణ పత్రం) "జారి చేయబడును అని తెలియజేయనైనది.**

//న్యాయస్థానం వారి ఉత్తర్వు క్రమము//

Sd/-
గుర్రం ఆంజనేయులు న్యాయవాది,
సిరిసిల్ల.
సెల్ : 94931 11341.


Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# స్థానిక సంస్థల ఎన్నికల పై హై కోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం




మందమర్రి టౌన్ మార్చి 21 (తెలంగాణ పత్రిక)మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు లేక గత 32 సంవత్సరాలుగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. దింతో మందమర్రిలో ఎన్నికలు నిర్వహించాలని. మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభించి .. రాష్ట్ర హైకోర్ట్ లో ప్రజా ప్రయోజనవ్యాజ్యం దాఖలు చేయడం జరిగింది.ఈ ఎన్నికలకు సంబంధించిన పోరాటంలో ప్రజలను భాగస్వామ్య చేయలని వారి నుండి జేఏసీ స్వచ్ఛందంగా విరాళాలు సేకరిస్తుంది. ప్రజలు ఇచ్చిన డబ్బులతో కోర్టు సంబంధించిన అన్ని ఖర్చులను భరించి. విజయం సాధించే వరకు పోరాటం చేయాలని జేఏసీ గట్టి సంకల్పంతో ఉంది. ప్రజలారా మెల్కోనండి.. సమయం వచ్చింది. ఎన్నికలు జరిగే వరకు వెనక్కి తగ్గవద్దు.మి అందరి సహకారంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకపోతాము.

# వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం భైంసా గ్రామీణ పోలీస్ స్టేషన్ తనిఖీ

**- ప్రజల మన్ననలు పొందేలా విధులు-క్రైమ్ రేటు తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలి**
**- "పోలీస్ అక్క" మరియు "నారీశక్తి" ప్రోగ్రాంల విధులను సిబ్బందిని అడిగి తెలుసుకున్న- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 21:– శుక్రవారం రోజున భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో బాగంగా తానికి చేయటం జరిగింది. జిల్లా ఎస్పీ మొదట పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో పని చేసే సిబ్బంది యొక్క డ్రిల్ సమీక్షించారు మరియు ప్రతి శనివారం జరిగే డ్రిల్ పరేడ్ లో పాల్గొనాలని తెలిపారు. సిబ్బంది యొక్క జనరల్ కిట్ లో ఉండే వస్తువుల వివరాలు, వాటి యొక్క ఉపయోగాలు సిబ్బందికి వివరించారు. వాటిని భద్ర పరిచే విదానాన్ని పరిశీలించటం జరిగింది. వెనువెంటనే పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్రభుత్వ వాహణాలను మరియు వాటి రికార్డ్స్ ను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. "నారి శక్తి" ప్రోగ్రాంలో పాల్గొంటున్న మహిళా కానిస్టేబుల్లను ప్రోగ్రాంలో చేసే విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. "పోలీస్ అక్క" లో పాల్గొన్న మహిళా సిబ్బంది తో మాట్లాడి వారు వెళ్తున్న పాఠశాల గురుంచి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని వారికి తగిన సూచనలు చేశారు. నారి శక్తి లో పాల్గొనే సిబ్బంది బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పి పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఎస్పి వెంట అవినాష్ కుమార్ ఐపిఎస్, సి.ఐ నైలు మరియు గోపినాథ్ , ఎస్.ఐ లు రవీందర్ , భాస్కరా చారి మరియు ప్రొబేషనరీ ఎస్ఐ సుప్రియ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# రైతులు పంట మార్పిడి పద్ధతులు పాటించాలి



**- ఎడిఎ బానోత్ ప్రసాద్**

చెన్నూర్/మార్చి 21 (తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని రైతులు తమ పంట పొలాల్లో పంట మార్పిడి విధానాలు పాటించి అదిక దిగుబడి సాధించాలని చెన్నూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు భానోత్ ప్రసాద్ కోరారు. మండలంలోని మామిడిగట్టు గ్రామంలో శుక్రవారం పంట మార్పిడి విధానంపై గ్రామ రైతులకు అవగాహన కలిగించారు. పంట మార్పిడి ప్రయోజనాలు, పంట మార్పిడి, పప్పు ధాన్యాల సాగు విధానాలపై రైతులకు అవగాహన కలిపించారు. ఆయిల్ పామ్ తో పంట మార్పిడి చేసినప్పుడు కలిగే ప్రయోజనాలను వివరించి ప్రభుత్వ సబ్సిడీ, మద్దతు ధర తదితరాలపై వివరించారు. ఆనంతరం వ్యవసాయ యాంత్రీకరణ పథకం, పంటల నమోదు, వరి తో పాటు వివిధ పంటలపై వచ్చు చీడపీడలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, ఉద్యాన అధికారి కల్యాణి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, అజయ్, మాజీ సర్పంచ్ కోట రాయలింగు, మాజి ఉప సర్పంచ్ సత్తయ్య, రైతులు గజ్జె రాజేష్, దుర్గం లింగయ్య, శంకరయ్య, లక్ష్మణ్, పోశం లు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డులు అందేలా చర్యలు ఉంటాయి

**-కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 21:– శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూ.డి.ఐ.డి కార్డుల జారీపై మార్గదర్శకాలు, దివ్యంగుల సమస్యలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగులతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సదరం సర్టిఫికెట్ కు బదులుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి యూనిక్ డిసెబిలిటీ ఐడీ (యూ.డి.ఐ.డి) నంబర్‌ను కేటాయించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మార్చి 1, 2025 నుండి దివ్యాంగుల పునరావాసం, సాధికారత కోసం డైనమిక్ వెబ్ ఎనేబుల్ సిస్టమ్‌ను రూపొందించిందని తెలిపారు. మీసేవా కేంద్రాల ద్వారా నూతనంగా యూ.డి.ఐ.డి కార్డులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్నవారు, నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ కార్డులు 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగులకు అందించడం జరుగుతుందని, స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల ఇంటి చిరునామాకు అందుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన దివ్యంగులకు ప్రభుత్వ పథకాల లబ్ది, పునరావాసం, సాధికారతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం యూ.డి.ఐ.డి కార్డుల జారీ మార్గదర్శకాలపై సంబంధిత విభాగాల వైద్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, దివ్యాంగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 21:– శుక్రవారం నుంచి ప్రారంభం అయిన పదవ తరగతి బోర్డు పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్, సోన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావ్, అధికారులు పరమేశ్వర్, తహసీల్దార్ లు మల్లేష్, రాజు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బొక్కలగుట్టలో ఎల్ఆర్ఎస్ పథకం పై అవగాహన సదస్సు



చెన్నూర్/మార్చి 21 (తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని వివిధ గ్రామాల్లో అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు తమ ప్లాట్లను ఎల్ఆర్ఎస్ ద్వార క్రమబద్దీ కరించుకోవాలని ,మండల తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ రాజేశ్వర్ లు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ ఆర్ ఎస్ పథకంపై మండలంలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీ లోని రైతు వేదికలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లే అవుట్ లేని ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు నష్టపోకుండా ఉండేందుకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనిని సద్వి నియోగం చేసుకోవాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాలలో లే అవుట్ లేని ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ఎల్ఆర్ఎస్ కింద తమ ఫ్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. తద్వారా ప్లాట్ల యజమానులకు ప్రభుత్వ తరపున మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి సత్యనారాయణ, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ సునీత, వ్యవసాయ శాఖ అధికారి కనకరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మర్చి 21:– తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు తేది: 21.03.2025 నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో గల పరీక్ష కేంద్రం జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి బందోబస్తు ఏర్పాట్లను మరియు పరీక్షా రాయడానికి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఉండవలసిన కనీస సదుపాయాలు, అత్యవసర మెడికల్ సేవల గురించి పర్యావేక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 10వ తరగతి పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్ యాక్ట్ -2023 అమలులో వుంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీ చేసి, మూసివేయించడం జరిగింది అన్నారు.పరీక్షా కేంద్రం వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నైలు, గోపినాథ్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఆడే గజేందర్



తెలంగాణ పత్రిక–(బోథ్)–ఇచ్చోడ–మర్చి 21:– ఇచ్చోడ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద ఎన్ ఆర్ఈజీఎస్ నిధుల నుంచి 14 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్ నుండి అయ్యప్ప ఆలయం వద్దకు కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 8 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి ఇచ్చోడ వ్యవసాయ శాఖ అధ్యక్షులు సత్యవతి కోటేష్ ,(వి )ఎంపీపీ జలైజాకు బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి, మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా,యువజన మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ కాంత్ ప్రవీణ్, బూతి లక్ష్మణ్, గణేష్ ,కోటేశ్, చౌలె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడి గట్టులో భలే దొంగలు



చెన్నూర్ /మార్చి 21 (తెలంగాణ పత్రిక):మందమర్రి మండలం లోని మామిడి గట్టు, గ్రామ పంచాయతీ లో విద్యుత్తు దీపాల ఏర్పాటు కొరకు ప్రభుత్వ అధికారులు తీసుకువచ్చిన ఏడు ఇనుప స్తంభాలు మాయం అయినాయి. మాయమైన విషయాన్నిగుర్తించిన స్థానికులు గురువారం ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన అధికారి స్తంభాలను మాయం చేసిన వ్యక్తులుతక్షణమే పంచాయతీ కార్యాలయం ఆవరణ లో వేయాలని రాత్రి డబ్బు చాటింపు నిర్వహించారు.కాగా శుక్రవారం ఉదయం మాయమైన ఏడు స్తంభాలు ప్రత్యక్షమయ్యాయి.భలేగా ఉంది కదూ యవ్వారం.సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల గ్రామంలో గుడుంబా తయారీ, టేకు దుంగల దొంగతనం, రేషన్ బియ్యం అక్రమ రవాణా ఇతరాత్రలు జరుగు తున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు దృష్టి తీసుకువెళ్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 21:- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామంలో రూ. 20 లక్షలు, లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాలా రాజేశ్వర్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,రత్నాపూర్ కాండ్లి మాజీ సర్పంచ్ కొండ్రు రాంరెడ్డి ,మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి ,మాజీ జెడ్పీటీసీ లు ఓసా రాజేశ్వర్ ,నారా గౌడ్ ,మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి ,గంగాధర్ గౌడ్ ,భీమన్న ,తునికి నారాయణ ,మేకల రాజేందర్ ,మాజీ సింగల్ విండో చైర్మన్ పోతారెడ్డి పాల్గొన్నారు.



# జీవితాలను కబళించే ఆన్లైన్ గేమ్స్ జోలికి వెళ్లకండి

**- ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు**

ఇబ్రహీంపట్నం మార్చ్ 21 (తెలంగాణ పత్రిక):-జీవితాలను కబళించే ఆన్లైన్ గేమ్స్ జోలికి వెళ్లవద్దు అని ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు అన్నారు.రమ్మీ సర్కిల్,ఆన్లైన్ కార్డ్ గేమ్స్ జోలికి వెళ్లొద్దన్నారు.ఆకర్షించే ఆఫర్లతో వల వేసి సర్వం దోచేస్తారని,మొదట లాభాలు చూపించి గేమ్కు బానిసల్ని చేస్తారన్నారు.మీ అత్యాశను ఆసరాగా చేసుకొని ఖాతా ఖాళీ చేస్తారని,జీవితాలను నాశనం చేసే ఇలాంటి యాప్స్ ని అస్సలు డౌన్లోడ్ చేసుకోవద్దు అన్నారు.వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది అని ఈ సందర్భంగా ఏసిపి రాజు విద్యార్థులకు,యువతకు పిలుపునిచ్చారు




# అక్రమ నిర్మాణాల నిర్లక్ష్యానికి చిన్నారి బలి





తెలంగాణ పత్రిక/శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊట్‌పల్లి ఇంద్రనగర్ దొడ్డిలో విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద ఆడుకుంటున్న కీర్తి (2) అనే చిన్నారిని సిమెంట్ లోడుతో వచ్చిన ఆటో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది.కుటుంబంలో విషాదంనాగర్ కర్నూల్ జిల్లా పెద్దకుంటపల్లికి చెందిన శివకుమార్-రేణుక దంపతులు జీవనోపాధి కోసం శంషాబాద్ వచ్చి కూలీ పనులు చేస్తున్నారు. వీరి ఏకైక సంతానం కీర్తి. చిన్నారి కీర్తి తన తల్లిదండ్రులతో కలిసి భవన నిర్మాణ ప్రాంతానికి వచ్చి ఆడుకుంటుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.అక్రమ నిర్మాణాలు %-% అధికారులు మౌనమేనుకా?ఊట్‌పల్లి మాజీ కౌన్సిలర్ కొంద ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ, “111 జీఓ ఉల్లంఘించి శంషాబాద్ పరిధిలో వందల అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిపై మున్సిపల్ అధికారులకు అనేక ఫిర్యాదులు చేసినా చర్యలు లేకపోవడం దిగ్భ్రాంతికరమే. చిన్నారి మృతికి అక్రమ భవనమే కారణమైతే, నష్టపరిహారం ప్రకటించడం సరైన పరిష్కారం కాదు” అని ఆవేదన వ్యక్తం చేశారు.సీపీఐ మండల కార్యదర్శి నర్రగిరి విమర్శలు“మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగింది. అనుమతుల్లేకుండా అక్రమ నిర్మాణాలు ఊహించని ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు అక్రమ భవనాలను కూల్చివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని నర్రగిరి డిమాండ్ చేశారు.ప్రజల డిమాండ్లుబాధ్యులైన ఆటో డ్రైవర్, భవన యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలి.అక్రమ నిర్మాణాలపై తక్షణమే విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను కూల్చివేయాలి.చిన్నారి కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.ప్రశ్నించాల్సిన సమయంప్రతి దుర్ఘటనకు అనంతరం పరిష్కారాల మాటలు వినిపిస్తాయి. కానీ, ప్రతి ప్రాణం విలువైనదని గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా, ఇలాంటి ఘటనలపై స్పందించకుండా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# మరణించిన సిబ్బంది కుటుంబానికి చెక్ పంపిణీ చేసిన పోలీస్ కమీషనర్

పి. శంకర్, ఎ.ఆర్ కానిస్టేబుల్ 1277 పోలీస్ హెడ్ క్వార్టర్స్ గారు సారంగపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్స్ రెన్స్ రూపంలోగల చెక్కు రూ.5,00,000/- ( ఐదు లక్షల రూపాయల ) చెక్కును నేడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., చేతుల మీదుగా కీ|| శే|| పి. శంకర్ సతీమణి అయిన విజయ కి చెక్కును అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె. రామచంద్రరావు, ఎ.ఓ అనిసాబేగం, రిజర్వు ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్ ) శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు షకిల్పాషా, డి.పి.ఓ సీనియర్ అసిస్టెంటు పి. రాజేశ్వర్




మరియు వారి కుటుంబ సభ్యులు హాజరు కావడం జరిగినది.

# పరీక్ష అట్టలు పెన్నులు పంపిణీ...

**- లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో...**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 21.కోటగిరి లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ ఆధ్వర్యంలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులను పంపిణీ చేశారు శ్రీ వేద హైస్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లయన్ ఉమాకాంత్ కులకర్ణి విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులను అందించారు విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల మేరకు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి గురువులను తల్లిదండ్రులను గౌరవిస్తూ చదువులో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ టైమ్ అండ్ కోటగిరి అధ్యక్షులు తెల్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు పటేల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం నిర్మల నఫీస్ సాయి పవన్ సాయినాథ్ భీమ్రావు విద్యార్థులు పాల్గొన్నారు.



# పలు సీసీ రోడ్లకు రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 21,(తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 25 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.తారానగర్, బాపునగర్, నెహ్రూనగర్, గోపినగర్, శ్రీ మారుతీ నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్-1 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్,మాట్లాడుతూ,శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు, ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాదాగౌడ్, రాంచందర్, రాజు, ఆంజనేయులు, గోవింద్ చారీ, గోపాల్ యాదవ్, నారాయణ, బసవయ్య, వార్డ్ మెంబర్ కవిత గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్ రాము, లక్ష్మణ్, సత్యనారాయణ, సుబ్బరెడ్డి, అరుణాచలం, రాజ్ కుమార్, సుధాకర్, పవన్, పద్మారావు, సుధాకర్ రెడ్డి, రవీందర్, రమణయ్య, చారీ, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నటరాజ్, నర్సింహా, కుటుంబరావు, అలీం, పవన్, దస్తగిర్, తుకారామ్, శశాంక్, ఎజాజ్, నాని, గఫర్, దానయ్య, శ్రీశైలం, సాయి, వెంకటేష్, రియాజ్, రజాక్, ఖాజా, ఎలియాస్, రవి, అబ్దుల్, మహిళా నాయకురాళ్లు తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో చేసిన అప్పు రూ 1,58,000 కోట్లు





**- అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలోలి**
**- శాసన మండలి ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసనలి**

తెలంగాణ పత్రిక /షాద్ నగర్కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో రు 1,58,000 కోట్ల అప్పు చేసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆరోపించారు. ఈ అప్పులు చేయడంతోపాటు ప్రభుత్వం తన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసన మండలి ఆవరణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్రకటించిన ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో ₹1,58,000 కోట్ల అప్పు చేసినట్లు తెలిపారు. అయితే, ఈ అప్పులు చేయడంతోపాటు ప్రభుత్వం తన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు ₹2,500, వృద్ధులకు ₹4,000 పెన్షన్, ఆడపిల్లలకు స్కూటీలు, తులం బంగారం వంటి ప్రజాసంక్షేమ పథకాలను సరిగా అమలు చేయకుండా, అప్పులు చేసి ఏం చేస్తున్నారో ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఈ విషయంపై శాసన మండలి ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల డబ్బును సరిగా ఉపయోగించకుండా, అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టకుండా ఉన్నారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేయడం మరియు హామీలను అమలు చేయడంలో విఫలమైనట్లు ఆరోపించారు. ఈ నిరసన ద్వారా ప్రభుత్వం ప్రజల డబ్బును సరిగా ఉపయోగించకుండా, అభివృద్ధి పనులు చేపట్టకుండా ఉన్నారని వారు ఎత్తిచూపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తన బాధ్యతలను సరిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# హెచ్ పి బీడీ కర్కానా నుండి 1 లక్ష 1000 రూపాయలు ప్రాపర్టీ టాక్స్ వసూలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-21మూడవవ జోన్ పరిధిలోని హెచ్ పి బీడీ కారకాన నుండి నోడల్ ఆఫీసర్ సాజిద్ అలీ సానిటరీ ఇన్స్పెక్టర్ మహిపాల్ కలెక్షన్ టీం విజయ్ సింగ్ తదితరులు పాల్గొని లక్ష ఒక వెయ్యి ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయడం జరిగిందని సానిటరీ ఇన్స్పెక్టర్ మహిపాల్ తెలిపారు. కేవలం పది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రాపర్టీ టాక్స్ లను వసూలు చేస్తామని ప్రాపర్టీ ల యజమానులు మాతో సహకరించాలని తద్వారా నిజామాబాద్ నగర అభివృద్ధికి తోడ్పాటు అందించిన వారవుతారని తెలిపారు.



# పోచారం శ్రీనివాస్ రెడ్డి పై కలెక్టర్ కు ఫిర్యాదు...

**- భారీగా కలెక్టరేట్ కు తరలి వచ్చిన ఏనుగు వర్గీయులు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-21బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏనుగు రవీందర్ రెడ్డిల మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. తన అనుచరులకి కాంట్రాక్టులు ఇప్పిస్తున్నారు అంటూ మండిపడ్డ ఏనుగు వర్గీయులు భారీగా నిజామాబాద్ కలెక్టరేట్ కు తరలివచ్చారు. గ్రామ ప్రతిపాదనలు లేకుండానే తన అనుచరులకు కాంట్రాక్ట్ పనులు అప్పగిస్తున్నారంటూ కలెక్టర్కు ఫిర్యాదు చేయడానికి నిజామాబాద్ కు వచ్చారు. ప్రధాన గేటు వద్దే వారిని అడ్డుకొని లోనికి రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. తమను లోనికి ఎందుకు అనుమతించలేదు అంటూ పోలీసులతోవాగ్వివాదానికి దిగారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గేట్ వద్దకు వచ్చి ఫిర్యాదులను స్వీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా కాంటాక్ట్ పనులు అప్పగించడం పై విచారణ జరుపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బాన్స్ వాడ నియోజకవర్గం నుండి దాదాపుగా 150 వాహనాలు 500 మంది వరకు కలెక్టరేట్ కు తరలిరావడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది.



## నుడా చైర్మన్ కేశ వేణును కలిసిన జిల్లా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు



నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 21 నిజామాబాదు నుడా చైర్మన్ కేశ వేణు ను నిజామాబాదు జిల్లా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షురాలు బైస సంగీత నుడా చైర్మన్ కేశ వేణు ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛముతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కార్యదర్శు బైస సంగీత,అనిత,సోను వెంకట్, మరియు సభ్యులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో బడ్జెట్ లోపాలపై హరీష్ రావు సుదీర్ఘ ప్రసంగం

**- సమాధానం చెప్పలేక చతికిలపడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం**
**- ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టిన హరీష్ రావు**
**- హరీష్ రావు ప్రసంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన - ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, తాత మధు, దేశపతి శ్రీనివాస్**

తెలంగాణ పత్రిక/రంగారెడ్డి జిల్లా బ్యూరోహైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కానీ, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్లోని లోపాలను ఎత్తి చూపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి హరీష్ రావు గంటన్నర పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అతని ప్రసంగంతో బడ్జెట్‌లోని పూర్తి లోపాలను ఎత్తి చూపించడంతో, ప్రభుత్వం వద్దగానీ, మంత్రుల వద్దగానీ, ఎమ్మెల్యేల వద్దగానీ సమాధానం లేకుండా పోయింది. బడ్జెట్‌పై తన అద్భుత ప్రసంగంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీష్ రావు ఇరకాటంలో పెట్టడంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేసి అతనిని అభినందించారు. అలాగే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, తాత మధు, దేశపతి శ్రీనివాస్ లు కూడా తన అద్భుత ప్రసంగంతో బడ్జెట్‌లోని లోపాలను ఎత్తి చూపించినందుకు హరీష్ రావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

### హరీష్ రావు ప్రసంగం యొక్క ముఖ్య అంశాలు:..

**- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని లోపాలను వివరంగా వివరించారు.**
**- ప్రభుత్వం ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని ఆరోపించారు.**
**- బడ్జెట్‌లోని లోపాలపై ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోవడం విడ్డూరంగా ఉందని హరీష్ రావు ఎత్తి చూపారు. లిబీఆర్ఎస్ నాయకుల ప్రతిస్పందన:లి**
**- హరీష్ రావు ప్రసంగానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.**
**- బడ్జెట్‌లోని లోపాలను ఎత్తి చూపించినందుకు హరీష్ రావును అభినందించారు.**



**- ప్రభుత్వం తన బడ్జెట్‌లోని లోపాలను సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు.**

హరీష్ రావు ప్రసంగం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా నిలిచింది. బడ్జెట్‌లోని లోపాలను ఎత్తి చూపించడంతో ప్రభుత్వం ఇరకాటంలోకి వెళ్లింది. బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు ప్రసంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రభుత్వం తన బడ్జెట్‌లోని లోపాలను సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు.

## వర్ని ఎస్ హెచ్ ఓగా మహేష్ బాధ్యతల స్వీకరణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-21 వర్ని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా మహేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బోధన్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై వర్ని కి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రమేశ్ సీసీఎస్ నిజామాబాద్ కు బదిలీ అయ్యారు.

## ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం

నిజామాబాదు జిల్లా కేంద్రంలోని స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రే కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ పి పద్మావతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ పిల్లలు పుట్టడానికి నివారణ చర్యలు లేవని గర్భ విచ్ఛిత్తి మాత్రమే మార్గమని తెలిపారు. డౌన్ సిండ్రోమ్ పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ప్రేమ అనురాగాలు, ఎక్కువ శ్రద్ధ పిల్లల పట్ల చూపించినట్లయితే ఆ పిల్లల్లో మార్పు వస్తుందని, ఆ పిల్లల పట్ల చిన్నచూపు చూడవద్దని కోరారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లయితే ఇద్దరు పిల్లలకు సమానమైన తెలివితేటలు ఉండవని, అట్లాగే డౌన్ సిండ్రోమ్ పిల్లలు కొంచెం తెలివి తక్కువగా ఉంటారని, వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. డౌన్ సిండ్రోమ్ పిల్లల అభ్యున్నతికి జ్యోతి, సిద్దయ్యలు, స్నేహ సొసైటీని ఏర్పాటు చేసి ఇలాంటి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అభినందించారు. పిల్లలు వారు వేసిన డ్రాయింగ్స్, పెయింటింగ్స్ చాలా బాగున్నాయని, నార్మల్ పిల్లలు కంటే కూడా బాగా వేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ పిల్లలు దేవుడిచ్చిన వరమని తల్లిదండ్రులు భావించినప్పుడు ఆ పిల్లల అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని ఇలాంటి పిల్లలను ప్రత్యేక పాఠశాలలో చేర్పించినప్పుడు వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని మనం ఈరోజు చూసినట్లయితే స్నేహ సొసైటీలోని పిల్లలు యోగా చేశారు డాన్స్ చేశారు. డ్రాయింగ్ చేశారు ఇంకా ఎన్నో రంగాల్లో ముందున్నారని వారికి విద్యాబుద్ధులు అందించిన స్నేహ సొసైటీని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ స్త్రీ పురుషుల్లో 23 జతల క్రోమోజోములు ఉంటాయని 21వ క్రోమోజోములోని ట్రైజోమ్ వల్ల డౌన్ సిండ్రోమ్ పిల్లలు పుడతారని ఒక క్రోమోజం అధికంగా ఉండటం వల్ల డౌన్ సిండ్రోమ్ పిల్లలు పుడతారన్నారు డౌన్ సిండ్రోం పిల్లల్లో సాధారణంగా మైల్ స్టోన్స్ అన్ని ఆలస్యంగా అభివృద్ధి చెందుతాయని కానీ వారికి సహకారాన్ని అందిస్తే వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. అవినాష్, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి పిల్లల తల్లిదండ్రులు మానసిక మానసిక వికలాంగ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న డౌన్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.





## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-21ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. పట్టణంలోని ఆర్మూర్, పెర్కిట్ ఉన్నత పాఠశాలలతో పాటు మాత జ్యోతి రావు పూలే పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ ఉన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మార్చి 21 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, సలహాలు, సూచనలు అందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా, ఎన్రోల్మెంట్, మార్పులు చేర్పులు, తొలగింపుల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జనవరి 1, 2024 నుండి ఇప్పటి వరకు జిల్లాలోని జుక్కల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి మూడు శాసన సభ నియోజక వర్గాలలో ఫారం 6, 6ఏ,7, 8 లు కలిపి 58,501 ఫారాలు అందగా వాటిని పరిశీలించి పలు కారణాల వలన 6310 ఫారాలు తిరస్కరించడం జరిగిందని , 51,969 ఫారాలు ఆమోదించడం, మిగతా 222 ఫారాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఇందులో జుక్కల్ నియోజక వర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో 15611, ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని 274 పోలింగ్ కేంద్రాల్లో 16,510, కామారెడ్డి నియోజక వర్గంలోని 266 పోలింగ్ కేంద్రాల్లో 26,304 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా ఈఆర్ఓ లు వారి పరిధిలో పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఓటరు జాబితా లపై సలహాలు, సూచనలు అందించవచ్చని తెలిపారు. పార్టీల ప్రతినిధులు వారి పార్టీ తరపున బూత్ స్థాయి ఏజంట్ల ను నియమించాలని కోరారు. ఆయా బూత్ లలో జరిగే విషయాలు బూత్ స్థాయి ఏజెంట్లకు తెలియపరచడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ కే.వీణ, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఎన్నికల విభాగం సిబ్బంది,రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద స్థల మలుపులను పరిశీలించిన ఏఎస్పీ



కామారెడ్డి, మార్చి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ప్రమాద స్థల మలుపులను కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కరెంటు షాక్ తో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన బస్వాపూర్లో జరిగినందున ఆ భవనాన్ని ఆమె పరిశీలించారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట బిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి ...

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

కామారెడ్డి , మార్చి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కామారెడ్డికలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తో కలిసి కామారెడ్డి పట్టణం, నియోజకవర్గం లో త్రాగునీటి సమస్య పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు చేయాలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ఏరియాలో అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆయన సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఏరియాలో రోజుకు రెండు సార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పట్టణంలో 33/11 కే.వి. అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించి కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, త్రాగునీటి అవసరాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, అవసరమేరకు ఉన్నతాధికారులకు వివరించి నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. కామారెడ్డి పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, రంజాన్ పండుగ నేపథ్యంలో రోజుకు రెండుసార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో 33/11 కే.వి. సబ్ స్టేషన్ కోసం అవసరమైన భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పాక్ జట్టులో కొత్త స్టార్ వచ్చాడు...

ఇటీవల కాలంలో పాకిస్థాన్ జట్టు క్రికెట్ జట్టు వరుస పరాజయాలతో కళ తప్పింది. స్టార్ ఆటగాళ్లెవరూ రాణించకపోవడంతో పాక్... విజయాలకు ఆమడదూరంలో ఉంటోంది. తాజాగా న్యూజిలాండ్ పర్యటనలోనూ వరుసగా రెండు టీ20 మ్యాచ్ ల్లో ఓటమిపాలైంది. మూడో మ్యాచ్ లో కూడా పాక్ కు ఓటమి తప్పదు అని అందరూ భావించినా... యువ ఆటగాడు హసన్ నవాజ్ మాత్రం చిచ్చరపిడుగులా ఆడి పాకిస్థాన్ ను గెలిపించాడు. ఆక్లాండ్ లోని ఈడెన్ పార్క్ మైదానం హసన్ దూకుడుకు వేదికగా నిలిచింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 19.5 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌట్ అయింది. కివీస్ జట్టులో చాప్ మన్ 44 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులతో 94 పరుగులు చేశాడు.

# అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు సువర్ణ అవకాశం

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**- ఈ నెల 31లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తింపు**

నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 21:అనధికార లే ఔట్ల క్రమబద్దీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి వెంటదివెంట అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు. ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో



పెట్టుకొని అర్హులైన వారందరు ఈ నెల 31వ తేదీ లోపు క్రమబద్దీకరణ చేసుకోవాలని,,ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)నేటి నుండి ప్రారంభం అయిన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజున ప్రశాంతంగా జరిగాయని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరీక్ష కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించారు. మాల్ ప్రాక్టీస్ జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులకు గాను, 12,552 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, 27 మంది గైర్



హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.

# పార్టీ కార్యకర్త పరివారాన్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్ టౌన్ ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 21: ఈరోజు ఆర్మూర్ లోని ఆశ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కమ్మర్ పల్లి మండలం హాస కోత్తురు గ్రామానికి చెందిన అబ్దుల్ రఫీ కూతురును పరామర్శించిన మానాల మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరామర్శించిన వారిలో కమ్మర్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు రవి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగా ప్రసాద్ , జిల్లా నాయకులు శ్రీను ,మెండోరా మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి , రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దోమకొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి, మార్చి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్ ను రాజేష్ చంద్ర శుక్రవారం తనిఖీ చేశారు. దోమకొండ మండలంలోని గ్రామాలు జనాభా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు రికార్డులను పరిశీలించారు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది వివరాలు నూతనంగా వీధిలోకి చేరిన పోలీస్ సిబ్బంది సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ విధుల్లో చేరిన కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు సూచించారు ఆయన వెంట సిఐ సంపత్ కుమార్ ఎస్సై స్రవంతి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వంజరి టుడే డైరీ ఆవిష్కరణ...

తెలంగాణ పత్రిక మార్చ్ 21 జగిత్యాల జిల్లా ప్రతినిధిరావుజి మంజరి సంక్షేమ సంఘం కృష్ణానగర్ జగిత్యాల లో వంజరి టుడే డైరీ ని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరె శంకర్ ఆధ్వర్యంలో వంజరి టుడే డైరీ ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వంజరి సంఘం మాజీ జాయింట్ సెక్రెటరీ అమందు లింగం , మాజీ రాష్ట్ర డైరెక్టర్స్ ముల్లె లింబాద్రి , సాల్వేర్ రాజేశం , తుదిగేని రాములు , జానపద గాయకులు భానుక మహేష్ , పృథ్వి పత్రిక విలేకరి ఆముద లింగారెడ్డి , వంజరి సంఘం సభ్యులు కొండేరు గంగాధర్ టీచర్ , కొండేరి రాజేందర్ లెక్చరర్ , కొండ గంగారం , వంజరి సంఘం మాజీ సెక్రటరీ పాపంకా శ్రీనివాస్ పాపంక రాజేందర్ తదితరులు



పాల్గొన్నారు వంజరి టుడే డైరీ ని ప్రచురించిన కాలేరు సురేష్ - రూప గార్లను అభినందించారు.

# నూతన కమిటీని సన్మానించిన మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి, మార్చి 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ నూతన కమిటీని శుక్రవారం మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు పెద్దమ్మ ఆలయం ఆవరణలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పున్న లక్ష్మణ్, అధ్యక్షుడు నాగారపు ఎల్లయ్య, ఉపాధ్యక్షులు అబ్రబోయిన పురుషోత్తం, కార్యదర్శి అబ్రబోయిన రాజేందర్, క్యాషియర్ గంప సంతోష్, జాయింట్ సెక్రెటరీ బట్టు రాజయ్య, శివరం మందిర్ ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ అంజయ్య, పెద్దమ్మ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు గాండ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు చేసింది కానీ: భట్టివిక్రమార్క

**- లక్షల కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ ఏం నిర్మించిందని ప్రశ్న**

**- ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పులు తెచ్చిందని ఆరోపణ**

**- లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయిందన్న ఉప ముఖ్యమంత్రి**

తెలంగాణలో గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 16.70 లక్షల కోట్ల నిధులు ఖర్చు చేశారని, అయితే ఆ మొత్తంతో ఏం నిర్మించారో, ఏం సాధించారో చెప్పాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేశారో చెప్పాలని నిలదీశారు.నాగార్జున సాగర్ నిర్మించారా? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారా? ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించారా? విమానాశ్రయం నిర్మించారా? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక్కదానికే లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, అదీ కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. సింగరేణికి కూడా రూ. 77 వేల కోట్లు బకాయిలు పెట్టి పోయారని ఆరోపించారు.అసెంబ్లీ ఆమోదం లేకుండానే రూ. 2.30 లక్షల



కోట్లను ఖర్చు చేసిన విషయాన్ని కాగ్ వెల్లడించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లలో ఏ గ్రామంలో అయినా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించారా? అని ఆయన ప్రశ్నించారు.గత ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డును రూ. 7 వేల కోట్లకే 30 ఏళ్ల కాలానికి అమ్మేశారని ఆరోపించారు. తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కూడా ముందే తీసుకున్నారని విమర్శించారు. నెరవేర్చలేని హామీలు ఇచ్చి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.2016-17లో రూ. 8 వేల కోట్లు, 2018-19లో రూ. 40 వేల కోట్లు, 2021-22లో రూ. 48 వేల కోట్లు, 2022-23లో రూ. 52 వేల కోట్లు, 2023-24లో రూ. 58,571 కోట్లు ఖర్చు చేయలేదని ఆయన పేర్కొన్నారు.

# మరణించిన సిబ్బంది కుటుంబానికి చెక్ పంపిణీ చేసిన పోలీస్ కమీషనర్..

పి. శంకర్, ఎ.ఆర్ కానిస్టేబుల్ 1277 పోలీస్ హెడ్ క్వార్టర్స్ గారు సారంగపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్స్ రెన్స్ రూపంలోగల చెక్కు రూ.5,00,000/- ( ఐదు లక్షల రూపాయల ) చెక్కును నేడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., చేతుల మీదుగా కీ|| శే|| పి. శంకర్ సతీమణి అయిన విజయ కి చెక్కును అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె. రామచంద్రరావు, ఎ.ఓ అనిసాబేగం, రిజర్వు ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్ ) శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు షకిల్పాషా, డి.పి.ఓ సీనియర్ అసిస్టెంటు పి. రాజేశ్వర్




మరియు వారి కుటుంబ సభ్యులు హాజరు కావడం జరిగినది.

# డీఈవో చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం అందుకున్న విద్యార్థిని సాత్విక...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి: 21యు. ఎన్. ఎస్. ఎఫ్. ఐ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వారు జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ప్రతిభా పరీక్షలలో 3000 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 30 మంది మాత్రమే ఉత్తీర్ణులు అయినారు, అందులో నుంచి స్థానిక వర్ని రోడ్ ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా గల సెయింట్ జేవియర్'స్ పాఠశాలకు చెందిన "సాత్విక" ఉత్తీర్ణురాలై డీఈవో అశోక్ గౌడ్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నందుకు ప్రిన్సిపాల్ మేడం లతాగౌడ్ అండ్ చైర్మన్ అండ్ ఫౌండర్ ఆఫ్ జేవియర్స్ పాఠశాల " పాకాల నరసింహారావు" అభినందించారు.నిజామాబాద్ నుండి ఒకే విద్యార్థిని ప్రతిభా పురస్కారానికి సెలెక్ట్ కావడం అది కూడా మా పాఠశాల విద్యార్థిని కావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.




# నాడు చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకుని పాదయాత్ర ప్రారంభించాను

వివిధ రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకుపోతున్న నేపథ్యంలో, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మీడియా ముందుకు వచ్చారు. ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. 1997లో తాను చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకుని పాదయాత్ర ప్రారంభించానని గుర్తుచేసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేశారని చెప్పారు. 1997-98లోనే తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఇచ్చిన మాట కోసం చంద్రబాబు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా న్యాయం వైపే నిలబడ్డారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. దీన్ని చారిత్రక విజయంగా భావిస్తున్నామని తెలిపారు. 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి ఈ విజయం అంకితం ఇస్తున్నామని చెప్పారు. తమ ఉద్యమంలో న్యాయం ఉందనే దానికి ఈ ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తమకు అండగా నిలిచారని మంద కృష్ణ మాదిగ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబు చతురత ఉందని, ఎస్సీ వర్గీకరణ అంశం ద్వారా చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.ఎస్సీ వర్గీకరణపై వైసీపీ ఇప్పటికీ తమ అభిప్రాయాన్ని చెప్పలేదని అన్నారు. గతంలో కనీసం వినతిపత్రం ఇచ్చేందుకు కూడా జగన్ తమకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. జగన్ ఉండి ఉంటే ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లమే కాదని మంద కృష్ణ వ్యాఖ్యానించారు.

## ఏకరూపం... పంపిణీకి సిద్ధం



హుజూర్‌నగర్: అంగన్‌వాడీ చిన్నారులకూ రాష్ట్ర ప్రభుత్వం ఏకరూప దుస్తులు ఇచ్చేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు వివిధ డిజైన్లను ఎంపిక చేసి మహిళా సంఘాల వారితో కుట్టించే కార్యక్రమం పూర్తి కావొచ్చింది. ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మాత్రమే విద్యార్థులు ఏకరూప దుస్తుల్లో కనిపించేవారు. ఇక నుంచి అంగన్‌వాడీ విద్యార్థులూ ఏకరూప దుస్తులతో అంగన్‌వాడీ కేంద్రాలకు రానున్నారు. ఇప్పటికే ప్రభుత్వం వస్త్రాన్ని ఎంపిక చేసి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు అందజేసింది. వారు మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చి దుస్తులు కుట్టిస్తున్నారు. వీటిని కొద్ది రోజుల్లోనే పిల్లలకు పంపిణీ చేయనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలందరికీ కాకుండా మూడు నుంచి ఆరు సంవత్సరాల వారికి ఏకరూప దుస్తులు ఇవ్వనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పిండి బదులుగా కాకుండా ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కేంద్రాల బలోపేతానికి ఇప్పటికే సొంత భవనాలు నిర్మించి అన్ని వసతులు కల్పిస్తున్నారు. ప్రస్తుతం పౌష్టికాహారం అందిస్తూనే వయసును బట్టి పిల్లలకు విద్యనందిస్తున్నారు. మూడు నుంచి ఆరేళ్ల చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నారు. వీరికి త్వరలో ఏకరూప దుస్తులూ అందించనున్నారు. ఆట వస్తువులు అందుబాటులో ఉంచారు. కథల పుస్తకాలు చదివి వినిపించడం, తదితర విద్యా కార్యక్రమాలను కూడా నిరంతరం నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించడానికి కుట్టు పనులు పూర్తి చేశాం. సిద్ధంగా ఉన్న వస్త్రాలను ఆయా ఆయా కేంద్రాలకు పంపించి పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తాం.

## నిబంధనల ప్రకారం పక్కాగా

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






ఏటూరునాగారం(ములుగు) మార్చి21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డి ఎం జి సి సి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల విదేశీ విద్యకి 100కోట్లు

# కేటాయింపు-ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



పాలకుర్తి,మార్చి 21(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలో బ్రాహ్మణ సేవా సమితి నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బ్రాహ్మణుల ఉన్నత చదువుల కోసం ,విదేశాలకు పోయిన విద్యార్థులకు 100 కోట్ల రూపాయలను కేటాయించినందుకు బ్రాహ్మణుల మేలుకోరే ప్రభుత్వంగా ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా ప్రభుత్వం ఈ బడ్జెట్లు కేటాయించినందుకు , విదేశీ విద్య విద్యార్థుల కొరకు 30 కోట్ల రూపాయలను మంజూరు చేసినందుకు బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు గంగు నవీన్ కుమార్ శర్మ గూడ జయరాం ధూప దీప నైవేద్యం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ లక్ష్మీనరసింహ శర్మ అమర్నాథ్ శర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు

## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని

# పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) మార్చి21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదటి రోజు సెంటర్లో విద్యార్థులు పూర్తి గా హాజరు, తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపరిండెంట్ వజ తిరుపతి మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగ ఝాన్సీని సూచించారు.

## గ్రామానికి 10డప్పులు..భారీగా తరలాలి

# నేడు నెల్లికుదురులో ర్యాలీ.. ఎమ్మార్పీఎస్ పిలుపు



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 21 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ ల చిత్రపటాలకు పాలాభిషేకం, విజయోత్సవ ర్యాలీ కి గ్రామానికి 10 డప్పులు చొప్పున తీసుకొని నెల్లికుదురుకు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న మాదిగలకు, ఎస్సి ఉప కులాలకు పిలుపునిచ్చారు.స్థానిక విశ్రాంతి భవనంలో మాదిగ మాదిగ ఉపకులాల నాయకుల ర్యాలీ విజయవంతం సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. ఆయా గ్రామాల నుంచి ఉదయం 10 గం.ల వరకు మండల కేంద్రానికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో బైండ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి జిలకర యాలాద్రి ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మాతంగి హరీష్,మండల సహాయ కార్యదర్శి గాదె కృష్ణ,బొల్లంపల్లి విజేందర్, గడ్డమీది వేణు,తూళ్ళ వెంకన్న,ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొలువుల గ్రంథాలయం



సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకేంద్ర గ్రంథాలయం కొలువులకు నిలయంగా మారింది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అభ్యర్థులు వచ్చి చదువుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారు. 400 మందికిపై సభ్యత్వాలు పొందగా.. రోజూ 300 పైగా యువకులు, విద్యార్థులు వస్తుంటారు. విశాలమైన గదులతోపాటు, అన్ని రకాల వసతులు, వివిధ దినపత్రికలను అధికారులు సమ కూర్చుతున్నారు. ఈ గ్రంథాలయంలో 28 వేలకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవడం విశేషం. సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్న వారిలో ఇటీవల వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో 25 మంది ఉద్యోగాలు సాధించారు. కొంతమంది మహి ళలకు వివాహాలు జరిగినా భర్తల ప్రోత్సాహంతో రోజూ వచ్చి చదు వుకొని తమ కొలువు కలను నెరవేర్చుకున్నారు. మాది నిరుపేద కుటుంబం. పెయింటింగ్ పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. మా నాన్న మరణంతో మా కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి చేరుకుంది. క్రీడలపై మక్కువతో బీపీఈడీ, ఎంపీఈడీ పూర్తి

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల

# నిరోధానికి కలిసికట్టుగా

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం(ములుగు) మార్చి21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో జిల్లా స్థాయిమాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకుచేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్నినియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రోబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ పోడు పట్టాల తయారీ ముఠా అరెస్టు




ములుగు :నకిలీ పోడు పట్టా పాసుపుస్తకాలు తయారు చేసిన ఇద్దరిని అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి పోడు పట్టా పాసుపుస్తకాలు తయారు చేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి ఎఫ్ఆర్వో డోలి శంకర్ తెలిపిన వివరాలు ఇలా.. ఈ నకిలీ పోడు పాసుపుస్తకాల వ్యవహారంలో ఏడుగురు వ్యక్తులు సూత్రధారులుగా ఉన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముగ్దుంపురం గ్రామానికి చెందిన చాందావత్ భద్రు ములుగు మండలంలోని పలు మండలాల రైతుల నుంచి డబ్బులు తీసుకుని ఈ తతంగాన్ని నడిపించాడు. వరంగల్ నగరానికి చెందిన గణేష్ ప్రింటర్స్ యజమాని తాటిపాముల రాజు ఒక్కో పాసు పుస్తకానికి రూ.2 వేలు తీసుకుని నకిలీ పుస్తకాలు తయారు చేసేవాడు. ఆన్‌లైన్ సెంటర్ నడుపుతున్న నర్సంపేటకు చెందిన భూక్య వెంకన్న క్యూఆర్‌కోడ్ సృష్టించాడు. మహబూబాబాద్‌కు చెందిన బానోత్ హరినాయక్ హెూలోగ్రామ్ తయారు చేశాడు. నర్సంపేటకు చెందిన ధారావత్ కిషన్ బ్యాంకు రుణాల కోసం అటవీశాఖ రేంజ్ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి క్లియరెన్స్ ధ్రువీకరణ పత్రాన్ని రూపొందించాడు. వెంకటాపూర్ మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి చెందిన జాటోత్ రాజ్‌కుమార్ (ఎఫ్ఆర్సీ ఛైర్‌పర్సన్) అటవీ హక్కు పత్రం పాసు పుస్తకం నమూనా పంపించాడు. ములుగు మండలం కాసిందేవ్‌పేట గ్రా మానికి చెందిన వాంకుడోత్ రవి ఏజెంటుగా వ్యవహరిస్తూ.. పాసు పుస్తకం కావాలన్న వారి దగ్గర డబ్బులు వసూలు చేసి వివరాలను భద్రుకి పంపించేవాడు. ఏడుగురు వ్యక్తులు ఈ దందాలో కీలకంగా వ్యవహరిస్తున్నారని, బ్యాంకులో రుణం పొందడానికి నకిలీ పోడు పట్టాల పుస్తకాలు తయారు చేసినట్లు విచారణలో తేలిందని ఎఫ్ఆర్వో తెలిపారు. మిగతా వారిని అదుపులోకి తీసుకుని విచారించిన నమోదు చేస్తామన్నారు.

# జలసేద్యం.. ఆరోగ్య భాగ్యం



మిర్యాలగూడ: అతనో సాధారణ రైతు కుటుంబంలో జన్మించాడు. డిగ్రీ వరకు చదివినప్పటికీ వ్యవసాయంపై మక్కువతో తమకున్న భూమిలో పలు రకాల పంటలు సాగిస్తున్నాడు. అందరిలా కాకుండా.. వినూత్నంగా, ఆరోగ్యకరంగా ఆకుకూరలు పండించాలని సంకల్పించి.. ఇది వరకే సాగు చేస్తున్న వారి సలహాలతో జలసేద్యాన్ని ప్రారంభించాడు. ఇటీవలే పంట వినియోగానికి సైతం వచ్చింది. జలసేద్యం కోసం మిర్యాలగూడలోని బైపాస్ రహదారి పక్కన పది గుంటల స్థలంలో సుమారు రూ.50లక్షల వ్యయంతో ప్రత్యేకంగా పాలీ హౌస్ ఏర్పాటు చేశాను. వీటి ప్రత్యేకత ఏంటంటే కాలమేదైనా వాతావరణం మారకుండా చూసుకుంటాయి. దీంట్లో భాగంగా తొలుత ఆకుకూరల విత్తనాలను చిన్న చిన్న ట్రేలలో కోకోపిట్(కొబ్బరి పీచు పొడి)లో 15 రోజుల పాటు ఉంచుతాం. అనంతరం ఆ మొక్కలను పైపు ఛాంబర్లలోకి మార్చుతాం. ఇందులో ఎటువంటి మట్టి, కోకోపిట్ ఉండదు. వీటికి పైపుల ద్వారానే కావాల్సిన పోషకాలు అందిస్తాం. మొత్తం మూసి ఉంచడం వల్ల ఎటువంటి పురుగులు, దోమలు లోపలికి రావు. మరీ అవసరమైతే వేప నూనె మాత్రం కొడతాం. నిరంతరం 30డిగ్రీల సెల్సియస్ లోపు ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాం. సాధారణ పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో అధిక శాతం వృథాగా పోతుంది. జలసేద్య పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో ఎటువంటి వృథా ఉండక పోగా.. కాడలు సైతం తినొచ్చు. ఆరోగ్యంతో పాటు రుచిలో ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం పాలకూర, తోటకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, చెర్రీ టమాట వంటి పంటలు సాగు చేస్తున్నాం. నా పేరు పడిగపాటి వెంకట్‌రెడ్డి. మాది దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామం. నాకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టం.

## 'ఆశా'లకు రూ.26 వేలు చెల్లించాలి..




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 21: ఆశా కార్యకర్తలకు నెలకు రూ.26వేల చొప్పున వేతనం చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ప్లకార్డు లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గుజ్జునూరి లలిత కేత%శీ% మంజుల రాముడు శ్యామల గుగులోతు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ నిర్మూలనకు కృషి చేయాలి:అక్కినపల్లి సురేష్

మంగపేట,మార్చి 21(తెలంగాణ పత్రిక) ఐపీఎల్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో యువత క్రికెట్ క్రీడపై ఉన్న మోజుతో భారీ ఎత్తున బెట్టింగ్ పాల్పడే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు బెట్టింగ్ నిర్మూలనకు గట్టిగా కృషి చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల నాయకుడు అక్కిన పెల్లి సురేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అప్పుల ఊబిలోకి దించి జీవితాలను తుద ముట్టించే బెట్టింగ్ కు బెట్టింగ్ ఆప్ లకు యువత దూరంగా ఉండాలని సురేష్ పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఎంతోమంది యువకులు బెట్టింగ్ మత్తులో లక్షల రూపాయలను పోగొట్టుకొని తుదకు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడ్డ ఉదంతాలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు ఆవేదన మిగిల్చే పనులకు యువత దూరంగా ఉండి బెట్టింగ్ భూతాన్ని తరమడంలో భాగస్వామ్యం వహించాలని అన్నారు. చట్ట వ్యతిరేకమైన బెట్టింగ్ ను నిర్వహించి జీవితాలతో చెలగాటమాడే వారి సమాచారాన్ని పోలీసులకు తెలపాలని కోరాడు.

## శ్రీసోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.14,79,121



పాలకుర్తి,మార్చి21(తెలంగాణ పత్రిక):శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.14,79,121 సమకూరినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025 జనవరి 18 నుంచి 2025 మార్చి 21 వరకు భక్తులు హుండీలో సమర్పించిన 62 రోజుల కానుకల ఆదాయాన్ని శుక్రవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ ఎం వెంకటలక్ష్మి పర్యవేక్ష ణలో లెక్కించారు. అమెరికా కరెన్సీ నోట్లు 5 (14 డాలర్లు), ఇంగ్లాండ్ 3(15 పౌండ్స్), ఒమెన్ 1(100) బైసా వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది,మహబూబాద్ చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి అప్లై చేసుకోవాలి.. నిరుద్యోగ ఎస్సీ యువతకు ఎంపీడీవో సూచన

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 21: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సీ నిరుద్యోగ యువత ఉపాధి కోసం సాధించడానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తు ప్రక్రియ మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్హత ప్రమాణాలు ఇతర వివరాల కోసం సంబంధిత వెబ్సైట్లో చూడాలని,ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఎం జె పి బాలుర బాలికల స్కూళ్లను సందర్శించిన ఎంఈఓ శ్రీధర్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చి21)కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు (బాలుర ) కమలాపూర్, ఎం జె పి (బాలికల) పాఠశాలలను ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో భాగంగా పిల్లలు పాఠశాలలోని సైన్స్ ల్యాబ్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లో, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ పాఠశాల వాతావరణన్ని కమలాపూర్ ఎంఈఓ పరిశీలించడం జరిగింది. ఇందులో భాగముగా వివిధ విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్ మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి అర్ పి లు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా మొక్కజొన్న నకిలీ విత్తనాల అమ్మకం

### ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్.



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 21 :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మండలరైతులు నకిలీ మొక్కజొన్న సీడ్స్ తీసుకుని పంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో మధు అనే రైతు మనస్తాపానికి గురై నిన్న పురుగుల మందు తీసుకోని మరణించడం జరిగింది అని అన్నారు .ఈ సమస్య పరిష్కారం కొరకు వెంకటాపురం మండల రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ పాల్గొని మొక్కజొన్న రైతులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్కజొన్న నకిలీ విత్తనాలు ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెంట్లుగా ఉంటూ నకిలీ విత్తనాలు ఆదివాసి రైతులకు అమ్ముతున్నారని అన్నారు . దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని దాదాపు700 నుండి 1000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాలలో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్క జొన్న కంకి గింజలు కాలేదని అన్నారు . రైతులు కొన్ని రోజుల గడిచిన తర్వాత రైతుల పొలాలు మొత్తం మొక్కజొన్న పంట నష్టం కావడం జరిగింది. నకిలీ సీడ్స్ విత్తనాల అయిన సింజంట ,హైటెక్ ,మొంఏంటా మోదలగు కంపెనీకి యజమాన్యాన్ని అడగగా వాళ్ళు ఈ యొక్క సమస్య నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు . మరణించిన వ్యక్తికి కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 1000 ఎకరాల పంట నష్టం చేసిన మొక్కజొన్న సీడ్స్ విత్తనాల కంపెనీలు అన్ని ప్రతి ఒక్కరైతుకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి నిందితులను శిక్షించే వరకు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఒక ఏజెన్సీ ప్రాంతంలో 1/70 ఆక్ట్ అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఈ విధంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు అంటే అది ఎటునాగారం ఐ టి డి ఏ పి ఓ యొక్క బాధ్యత రహితమే అని అన్నారు. ములుగు జిల్లా అధికారుల యంత్రాంగం ఆదివాసి లపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఒక విత్తన ఏజెన్సీ ఎటునాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో డిస్టిక్ బ్యాట్ చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ ఆక్ట్ ప్రకారం ఐటీడీఏ పీవో అనుమతులతోనే మాత్రమే ఈ యొక్క సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు 1960 మనీ లెండర్ ఆక్ట్ ఏమైందని అన్నారు. ఆదివాసి చట్టాలపై భారత రాజ్యాంగంలో రాయడమే తప్ప ఆదివాసి ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఆ యొక్క చట్టాలను అమలు చేయడంలో ములుగు జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ఎటునగరం పీవో అధికారులు విఫలం అయిన అన్నారు పనికిరాని కంపెనీలు అన్నీ అమాయకపు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసులపై వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని అన్నారు ఇక్కడున్న అధికారుల యంత్రాంగం రాజకీయాలకు లోబడి భాంచంద్ దొర అనే పరిపాలన చేస్తున్నారని అన్నారు. మా హక్కులు మాకు ఇవ్వండి లేకపోతే ఇక్కడ నుండి వెళ్ళిపోండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటునగరం మండల అధ్యక్షుడు వినుకోలు చక్రధర్ ములుగు బిజెపి జిల్లా నాయకులు విష్ణు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) మార్చి 21 : ములుగు(జిల్లా) ఏటూర్ నాగారం(మం) కేంద్రంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఐదవ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి చట్టాలు 1/70,పేసా, అటవీ హక్కుల చట్టం వాటిని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు,అధికారులకు ఉన్నప్పటికీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు అన్ని విధాలుగా అభివృద్ధి ఫలాలు, హక్కులు కల్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతానికి విపరీతంగా 03-02-1970 తరువాత మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వలసలు వస్తున్న గిరిజనేతరులపై ఎందుకు చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 1970 సంవత్సరం తర్వాత ఏజెన్సీ ప్రాంతానికి వలస గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ధనసరి రాజేష్, ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్, వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, తాటి రాంబాబు, మంగపేట మండల అధ్యక్షులు కుర్సం శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్సా విద్యార్థులకు బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని



పాలకుర్తి మార్చి 21(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ పండుగ సందర్భంగా మదర్సా విద్యార్థులకు మాజీ జడ్పీ కో అప్షన్ సభ్యుడు,కాంగ్రెస్ నాయకుడు ఎండి మదార్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని రంజాన్ పండుగ సందర్భంగా పాఠశాలలో చదువుకుంటున్న 25 మంది విద్యార్థులకు కొత్త బట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,మదర్సా విద్యార్థులు,ఉపాధ్యాయులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వేద పాఠశాలలో మరియు మద్రాస పాఠశాలలో విద్యను అభ్యసించే పిల్లలు మనసంస్కృతిని,సంప్రదాయాలను కొనసాగిం చేందుకు కీలకంగా ఉంటారని,మనం వారినికాపాడుకుంటే,భవిష్యత్తులో వారు సమాజాన్ని కాపాడగలుగుతారని,ప్రతి విద్యార్థి చదువుకు సమాన అవకాశాలు లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తోందని,విద్యార్థులకు మంచి బవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.విద్యార్థులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని,మరిన్ని సహాయ కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు కోరారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా అన్ని వర్గాలకు మద్దతు అందించేందుకు తాము ముందుండి పనిచేస్తామని,పాలకుర్తిలో విద్య,ఆరోగ్యం,సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామనే సంకల్పంతో ఉన్నామని అన్నారు.పేద విద్యార్థులకు బట్టలు అందజేసిన మదార్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,ఆయా మండలాల అధ్యక్షులు,మండల నాయకులు,మద్రాసా అధ్యాపకులు,మైనారిటీ నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానిక ప్రముఖులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్సాహంతో పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థిని విద్యార్థులు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చి 21): కమలాపూర్ మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రం వద్దకు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులతో వచ్చారు. పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ మొదటి రోజు కావడంతో పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు విద్యార్థుల పాఠశాల ఉపాధ్యాయులు పరీక్ష కేంద్రాలకు చేరుకొని హాలిటికెట్ పరిశీలన చేసి విద్యార్థులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రం మొత్తం పదవ తరగతి పరీక్షలు మొదటి రోజే కావడంతో విద్యార్థులు ఉత్సాహంతో పరీక్ష కేంద్రానికి వచ్చారు. ఇందులో భాగంగా కమలాపూర్ మండల పరిధిలో ఏర్పాటు చేయబడిన నాలుగు పరీక్ష కేంద్రాలు అయిన జెడ్పిహెచ్ఎస్ (బాలుర ) పాఠశాలలో యందు 200 మంది విద్యార్థులు, జెడ్ పి ఎస్ హెచ్ కమలాపూర్ ( బాలికల )పాఠశాల యందు 142 మంది, టీఎస్ ఎంఎస్ కమలాపూర్ నందు 180 మంది, జెడ్పి హెచ్ ఎస్ శనిగరం నందు 98 మంది పరీక్షలకు హాజరు కావుచున్నారు. ఇందులో ప్రభుత్వ పాఠశాల నుండి 513 హాజరవుతుండగా. బాలురు 280 మంది,బాలికలు 233మంది హాజరవుతున్నారు. ప్రైవేటు పాఠశాల నుండి 107 మంది హాజరవుతుండగా ఇందులో బాలురు 58 మంది కాగా బాలికలు 49 మంది చొప్పున పరీక్షకు హాజరయ్యారు.



## మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్ష



నార్సింగి మార్చ్ 21 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రం వద్ద స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహినుద్దీన్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని,పరీక్ష కేంద్రాల వద్ద %దీచీూ% 163 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల వరకు గుంపులుగా ఉండకూడదని ఎస్సై తెలిపారు.మండల వ్యాప్తంగా ఒకటే పరీక్షా కేంద్రాన్ని మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు.ఉదయం 8:30 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులకు క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.శుక్రవారం జరిగిన మొదటి పరీక్షకు 100 శాతం విద్యార్థులు హాజరు అయ్యారని,నార్సింగి పాఠశాల కు చెందిన 105 మంది,శేరిపల్లి చెందిన 10 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారని తెలిపారు.పరీక్షా సమయంలో మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో జరుగుతున్న పరీక్షా సరళిని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం పరిశీలించారు.పరీక్షా సరళి,వసతుల కల్పన పై సంతృప్తిని వ్యక్తం చేశారు.


## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆగ్రహం



వెల్దుర్తి, మార్చి 21, (తెలంగాణ పత్రిక):నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని, అభివృద్ధికి సహక రించాల్సిన ఎమ్మెల్యే రాజకీయ స్వార్థంతో పనులను అడ్డుకోవడం దారుణం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం సెహగల్ స్వచ్ఛంద సంస్థ నియోజవర్గంలో కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే ప్రోటోకాల్ పేరిట నియోజకవర్గంలోని అధికారులపై బెదిరింపులకు దిగడం శోచనీయమని ముఖ్యంగా అన్నదాతలను దృష్టిలో ఉంచుకొని వాగులపై చెక్ డ్యామ్, చెరువులు కుంటల్లో పూడికతీత పనులు, కట్ట వెడల్పు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల రక్షణకోసం పాఠశాలలో ప్రహరీలు సెహగల్ స్వచ్ఛంద సంస్థ చేపడుతుంటే వాటిని అడ్డుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చేతనైతే రాజకీయంగా ఎదురుకోవాలి కానీ అభివృద్ధి పనులను అడ్డు కోవద్దన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన వైఖరి మార్చుకొని స్వచ్ఛందంగా అభివృద్ధి పనులకు సహకరించాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి హెచ్చరించారు

## రిలయన్స్ స్మార్ట్ పాయింట్ లో ఐస్ క్రీమ్ లో పురుగులు




సదాశివపేట, మార్చి 21,( తెలంగాణ పత్రిక ) ఐస్ క్రీమ్ తిందామంటే పురుగులు వచ్చాయి ఇదేమిటని యజమానిని ప్రశ్నిస్తే దౌర్జన్యానికి పాల్పడుతున్న ఘటన సదాశివపేట పట్టణంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ లో చోటుచేసుకుంది, శుక్రవారం నాడు ఆత్మకూరు గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ఐస్ క్రీం కొనుగోలు చేయడానికి స్మార్ట్ పాయింట్ లోకి వెళ్ళాడు ఫ్రిజ్ నుండి ఐస్ క్రీమ్ బాక్స్ ను ఓపెన్ చేసి చూసేసరికి దానిపైన పురుగులు ఉండడంతో ఒక్కసారిగా కంగుతున్నాడు, ఇదేమిటని సిబ్బందిని ప్రశ్నించగా అతనిపై దాడికి ప్రయత్నించి స్మార్ట్ పాయింట్ నుండి బయటకు నెట్టి వేయడం జరిగిందని సదరు బాధితుడు ఆరోపించాడు. ఇప్పటికైనా జిల్లా ఫుడ్డు ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులు ఇట్టి షాపింగ్ మాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు ఆరోపిస్తున్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్ అద్దంకి నరేష్

పినపాక,.మార్చి 21(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తాసిల్దార్ అద్దంకి నరేష్ తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లోని సౌకర్యాలను పరిశీలించి, ఏప్రిల్ 4 వరకు జరగబోయే పదవ తరగతి పరీక్షల కోసం హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా ఉండాలని, దీనిపై స్థానిక సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.పదో తరగతి పరీక్షా కేంద్రాలను యు డి సి శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణేష్, జూనియర్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పరిశీలనలో పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా బయో మందులు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**- 6లక్షల రూపాయల బయోమందులు స్వాధీనం..-వివరాలు వెల్లడించిన ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ-ఏటూరునాగారం(ములుగు) మార్చి21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

నకిలీ విత్తనాలు, అనుమతులు లేకుండా బయో మందులు విక్రయిస్తున్న వారిపై పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపే దిశగా చర్యలు చేపట్టింది. కాగా ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్సై తాజుద్దీన్ గురువారం రోజున పోలీస్, అగ్రికల్చర్ శాఖ అధికారులు సంయుక్తంగా అనుమతులు లేకుండా బయో మందులు నిలువ చేసి ఉంచిన ఒక ఇంటి లో అర్ధ రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 6 లక్షల విలువ గల బయోమందులను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశారు కాగా ఇందుకు సంబంధించిన వివరాలను ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఏటూరు నాగారం ఏ ఎస్ పి కార్యాలయంలో శుక్రవారం రోజున మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కందిచర్ల గ్రామం కు చెందిన రావూరి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఆకుల వారి ఘనపురం కాలనీలోని (ఇంటి నెంబరు.12-364) అనే ఇంటిలో అద్దెకు ఉంటూ ఎలాంటి అనుమతులు లేకుండా బయోమందులు నిల్వచేసి వెంకటాపురం చెర్ల ప్రాంతాలలో విక్రయాలు జరుపుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు గురువారం రోజు అర్ధ రాత్రి సమయంలో పోలీస్, అగ్రికల్చర్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించి అనుమతులు లేకుండా నిలువ చేసి ఉంచిన 410 లీటర్ల ద్రవపదార్థం, 30 కేజీల ఘనపదార్థం గల బయోమందులను పట్టుకోవడం జరిగింద న్నారు. వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అనుమతులు లేకుండా విక్రయిస్తున్నబయోమందులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని,



అలాగే అనుమతులు లేకుండా విక్రయిస్తున్న వ్యక్తిపై శాఖా పరమైన కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. ఈ ఆకస్మిక దాడులలో అనుమతులు లేకుండా బయోమందులు విక్రయిస్తున్న వ్యక్తి వద్ద నుండి AP39DG 3287 అనే వ్యానును స్వాధీనం చేసుకోవడం జరిగిం దని అలాగే పట్టుబడిన బయోమందుల విలువ ఆరు లక్షలు ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలు, నకిలీ మందులు, అనుమతులు లేకుండా బయోమందులు విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అలాగే యువత ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగులు పాల్పడిన, నిర్వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు మొదలు



వట్టి పల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 21వట్టిపల్లి మండల కేంద్రంలో ప్రశాంతంగా మొదలైన 10వ తరగతి పరీక్షలు మండలం లోనీ దేవునూర్ పరీక్ష కేంద్రం మరవెల్లి పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సజావుగా సాగగాయి పరీక్షా కేంద్రాల చుట్టుపక్కన ఉన్న జిరాక్స్ షాపులు, బుక్ స్టోర్లని మునివేయాలని వట్టిపల్లి మండల ఎం.ఆర్.ఓ.సూచించారు పరీక్ష నిర్వహణ కేంద్రాలలో విద్యార్థులకు ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ అవసరమైతే ప్రతి పరీక్ష కేంద్రంలో అవసరమైన మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారు విద్యార్థులకు కల్పించావాల్సిన సదుపాయాలు అన్ని కల్పించాలి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పరీక్ష కేంద్రాల్లో ని ఇన్విజిలేటర్లకు వట్టి పల్లి ఎం.ఆర్.ఓ.సూచించారు పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాల అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలన్నారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు వట్టి పల్లి మండల ఎం.ఆర్.ఓ.చెప్పుకొచ్చారు.

# భారత దేశం గొప్ప మహా మెదడును కోల్పోయింది

## పి డి యస్ యూ, పి వై ఎల్.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 21 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహ మెదడు ను దేశం కోల్పోయిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ అన్నారు.పి డి యస్ యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు పట్టణంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంపాటి పృథ్వీ, వాంకుడోత్ అజయ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి,మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుం దని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్




అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు మంగయ్య, పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి, పార్థసారథి,పట్టణ కోశాధికారి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**విప్లవాభి వందనాలతో...**
**పార్థసారథి పట్టణ కార్యదర్శి**
**బి.సాయి-పట్టణ అధ్యక్షులు**

# తడికమళ్ల జయమ్మకు మట్టా దయానంద్ ఆర్థిక సహాయం



సత్తుపల్లి, మార్చి 21 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం, ఎన్టీఆర్ కాలని లో ప్రమాదవ శాత్తు ఇల్లు కాలిపోయిన బాధితురాలు తడికమళ్ల జయమ్మ కాలిన ఇల్లును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం పరిశీలించి ఆర్థిక సహాయం అందజేశారు. సత్తుపల్లి తహసీల్దార్ కు ఇల్లు కాలిన తడికమల్ల జయమ్మ కి తక్షణ ప్రభుత్వ సహాయం అందించాలని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీ లో అనారోగ్యం తో బాధపడుతున్న ఖమ్మంపాటి సురేష్ ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ మాజీ కౌన్సిలర్స్, చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా మరియు సత్తుపల్లి పట్టణ మరియు ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ లు, యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు..

## డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి

# పాదయాత్ర కు ఘన స్వాగతం

**- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు - కేసీఆర్ కు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు - సేవ చేయడం ఇష్టం లేకపోతే తప్పుకోండి - ఎమ్మెల్యేగా గెలిపించడమే గజ్వేల్ ప్రజలు పాపమా!? మాజి ఎమ్మెల్యే నర్సారెడ్డి**





కుకునూరుల్లి, మార్చి 21,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కు గెలిపించిన ప్రజలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి అన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల డబ్బును జీతంగా తీస్కుంటూ, ప్రజలకు సేవ చేయకపోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి ఆధ్వర్యంలో దుద్దెడ కలెక్టరేట్ నుండి రాజభవన్ వరకు పాదయాత్ర మొదలైంది.ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పట్టని కేసీఆర్కు ఎమ్మెల్యే గా కొనసాగే అర్హత లేదన్నారు. ప్రజలకు సేవ చేయడం ఇష్టం లేకపోతే రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు.ఆ శుక్రవారం కుకునూరుపల్లి మండలం వరకు చేరుకుంది. ర్యాలీ గా వచ్చిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగా రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్ల భానుప్రియ శ్రీధర్ రావు,మాజీ సర్పంచ్లు ఐలం శివ, తూం శ్రీకాంత్ రెడ్డి, మిట్టపల్లి ఋషి, కందుకూరి ఐలయ్య,కాచం నవీన్, మాజీ ఎంపీటీసీ లు తూం మహేందర్, ఇండ్ల కనకయ్య, మైనార్టీ ప్రెసిడెంట్ అబేద్ అలీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్, సంతోష్ రెడ్డి,ఉ డేం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సమీర్,తాడూరి రమేష్, కొంతం కర్ణాకర్, గొడుగు బాబు, బురమైన మల్లేశం, తిరుపతి, భూపాల్, వెంకట్ రెడ్డి, బచ్చలి బాబు, మారపాక శివ, మలగల బాలనర్సు,వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకుల పాల్గొన్న ఈ కార్యక్రమంలో డప్పు చప్పుల్లు, కార్యకర్తల నినాదాలు మార్మోగాయి.

# ఆరుగాలం కష్టించి పండించిన పంటలను దళారులు సిండికేట్లు గా మారి దోచుకుంటున్నారు

**-వ్యవసాయ రంగానికి నిర్వీర్యం చేస్తున్న పాలకులు. - పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి**

పినపాక,, మర్చి 21(తెలంగాణ పత్రిక):పినపాక మండలం: సమాజ మనుగడులో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని పినపాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం నాడు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకులు కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు, ఇప్పటికి 70 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ పాలకులు మాత్రం వ్యవసాయ రంగంపై పట్టింపు లేకుండా ఉ న్నారన్నారు, ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పండించిన పంటలకు సరైన ధర రాక తెచ్చుకున్న అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతు ల బాధను పట్టించుకోవడం లేదు అన్నారు, రైతుల భూములను కార్పొరేషన్



కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి ప్రభుత్వాల తమ నైజాన్ని చాటుకుంటున్నాయని విమర్శించారు చిన్న సన్నకారు రైతులకు తగిన ప్రోత్సాహాలు ప్రకటించడం లేదు అన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి(7.57%)కేటాయింంపు తీవ్ర అన్యాయం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేటటువంటి బడ్జెట్

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 21 మార్చ్ ( తెలంగాణ పత్రిక) రాష్ట్ర బడ్జెట్లో ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ చరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ విద్యా రంగం అభివృద్ధికి నోచుకోని విద్యార్థి వ్యతిరేక బడ్జెట్గా ఉందన్నారు. విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పగా ఇటీవలే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినటువంటి కనీసం 15 శాతం నిధులు కూడా కేటాయించలేదన్నారు. ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కేటాయించబడినటువంటి బడ్జెట్ విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కల్పనకు, విద్యారంగం అభివృద్ధికి, అద్దె భవనాల్లో నిర్వహి స్తున్నటువంటి గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మాణానికి, కాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయడానికి సరిపోదన్నారు. విద్యారంగానికి 7.57% బడ్జెట్ కేటాయించడం అంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేయడమే అని అన్నారు.




కావున బడ్జెట్ ని సవరించి అభివృద్ధికి నోచుకునే నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థులతో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోదెబోయిన సాయి, హైస్కూల్ నాయకులు స్వాతి, కల్పన, రాజేశ్వరి, వాణి, కృష్ణవేణి, చరణ్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కులాంతరాలు లేని సమాజానికై ముందుకు సాగుదాం

నల్గొండ :మనిషిని మనిషి ఇష్టపడి కలిసి జీవిస్తామనే చేసుకున్న ఒప్పందమే పెళ్లి అని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో కు లాంతర వివాహితుల సంక్షేమ సంఘం, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదవూర మండలం దళిత సామాజిక వర్గానికి చెందిన హరి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం బిసి సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరి ల వివాహం చేయడం జరిగింది. వీరిద్దరు పరస్పరం ఇష్టపడి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘాన్ని ఆశ్రయించడంతో ఆదర్శ వివాహం చేయడం జరిగింది.ఈ కులాంతర వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరి నరేష్ మాట్లాడుతూ పెళ్లి అనే బంధం ఈ సమాజాన్ని ముంధుకు తీసుకుపోయే విధంగా ఉండాలని,సమాజానికి ప్రాథమిక మెట్టు కుటుంబం అన్నారు. వివాహ బంధాలను కు..లంతో ముడిపెట్టి మానవ సంబంధాలలో అంతరాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి కులాంతర వివాహాల ద్వారానే కుల నిర్మూలన జరిగి సమసమానత్వం సాధ్యమైతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేసారు.భారతదేశం లో కులం అన్ని రంగాలలో పట్టిపీడిస్తుందని వారన్నారు.మనువాదులు సృష్టించిన నిచ్చనమెట్ల కుల వ్యవస్థే ఈ దేశంలో పెద్ద జబ్బును సృష్టించిం దన్నారు.ఈ దేశంలో వివాహాలు ఆర్థికంతో ముడిపడి ఉన్నాయని వాటికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. కులాంతర వివాహాలు చేసుకు న్న జంటలపై ఆధిపత్య వర్గాల వారి దాడులు పెరిగిపోతున్నాయని అలాంటి వారికి రక్షణ కల్పించడంలో పాలనా వ్యవస్థలు వైఫల్యం చెందుతున్నాయన్నారు. ఈ సమాజంలో ఉన్న కులం, అంతరాలను, చాదస్థాలను చంపడానికి ఆదర్శ వివాహం చేసుకున్న జంట తమ ప్రయా



ణాన్ని కొనసాగించాలన్నారు. ఈ దేశంలో ఎంతోమంది ఆదర్శమూర్తులు తమ పిల్లలకు కులాంతర వివాహాలు చేసిన సంఘటనలు అనేకం ఉ న్నాయన్నారు. శాస్త్రీయమైన ఆలోచన విధానాల ద్వారానే సమాజంలో మార్పు తధ్యమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణ గురు లాంటి మహనీయులు అంతరాలు మాజీ మున్సిపల్ చైర్మన్ బొర్ర సుధాకర్, కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బొల్లెపల్లి రిటైర్డ్ ఉద్యోగి దున్నా యాదగిరి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధన్ గౌడ్,ఏఈ చిట్యాల రాజు,పి.డి.ఎస్.యు పూర్వ అధ్యక్షులు ఇందూరి సాగర్, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము లక్ష్మీనారాయణ,తెలంగాణ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి,కెవిపిఎస్ నాయకులు బొల్లు రవీందర్, గాదె నర్సింహ్మా పాల్గొన్నారు.

# గంగమ్మ ఆశీస్సులతో మండల ప్రజలకు పాడి పంటలు సమృద్ధిగా పండాలి

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు, మార్చి 21, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతర మహోత్సవనికి కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, సంఘము సభ్యుల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలతో చిన్నకోడూరు మండల ప్రజలు ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషలతో ఉండాలని పాడి పంటలు అభివృద్ధి చెందాలని గంగమ్మ దేవిని వేడుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదలు స్వీకరించారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చొరవతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గంగపుత్ర సంఘము సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఎస్సీ సెల్



మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు మాసం శేషు, ఉడుత వేణు, ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సింగీతంలో బీరప్ప స్వామి జాతర




తెలంగాణ పత్రిక మార్చ్ 21 రాయికోడ్: ఈ నెల 22 నుంచి 26 వరకు సింగీతం గ్రామ శివారులోని బీరప్ప స్వామి దేవాలయంలో జాతర ఉత్సవాలను నిర్వహించనున్నట్లు కుర్మ సంఘం అందోల్ నియోజకవర్గ అధ్యక్షులు రాజు కుర్మ గ్రామ కురుమ సంఘం నాయకులు తెలిపారు శుక్రవారం సింగీతం శివారులోని బీరప్ప స్వామి ఆలయ ఆవరణలో జాతర మహోత్సవ గోడపత్రిక అయన చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 22న గంగమ్మ తల్లికి బోనం తీయుట, లింగాలను గుడికి చేర్చుట, 23న బియ్యం సుంకించుట, గ్రామ పుర వీధులగుండా బోనాలు తీయుట, అన్నదాన ప్రసాదం, 24న బీరప్ప స్వామి, కామరాతి కళ్యానోత్సవం, 25న దేవునికి పాలు పొంగించుట, 26న జాతర ముగింపు సందర్బంగా ఒగ్గు కలకారుల చేత నాగవెల్లి బోనాలు, ఒగ్గుకథలు చెప్పుట వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జిల్లా కుర్మ సంఘం అధ్యక్షులు పుష్ప నగేష్ కుర్మ, కుల పెద్దలు హాజరైవుతారన్నారు. ఈ సందర్బంగా ఆలయ ఆవరణలో గుడిసెలు, సమియానాలు ఏర్పాటు చేసే కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి

# ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



వెల్దుర్తి, మార్చి 21, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, కుకులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 159 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్ ఇండెంట్ లు సాంబయ్య, తులసి రామ్, తెలిపారు. మాస్ కాఫీ జరగకుండా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంవద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు సాంబయ్య, తులసి రామ్ తెలిపారు.


# మెయిన్ రోడ్డుపై సెంట్రల్ లైటింగ్ లైట్లు వెలిగేది ఎప్పుడో..!



చేర్యాల, మార్చి 21, (తెలంగాణ పత్రిక):చేర్యాల పట్టణంలో కొన్ని రోజుల నుండి మెయిన్ రోడ్లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ లైట్లు వెలగడం లేదు. పురపాలక సంఘం అధికారులు కాని, నాయకులు కాని పట్టించుకోవడం లేదు. రాత్రి వేళల్లో ప్రమాదాలకుగురై పలువురు ప్రయాణికులు గాయల పాలవుతున్నారు. మరణాలు కూడా సంబంధించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వ్యాపారస్తులు చీకటి వేళలో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనదారులు ప్రయాణిస్తున్నారు. ప్రజలు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న మున్సిపల్ అధికారులకు నిమ్మకు నీరు ఎత్తినట్టులేదు. సాయంత్రం వేళల్లో రోడ్లపై రద్దీఎక్కువ ఉండవల్ల, ప్రయాణికులకు ప్రమాదాలకు నిలయంగా రోడ్డు మారింది. సెంట్రల్ లైటింగ్ లైట్లు రోడ్డు మీద అన్ని వెలిగే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ప్రమాదాల నుండి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉపాధ్యాయునిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

కుకునూరుపల్లి, మార్చి21,(తెలంగాణ పత్రిక):డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇప్పిస్తానని మాయ, మాటలు చెప్పి డబ్బులు వసూలు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై సిద్దిపేట త్రీ టౌన్ పోలీసు స్టేషన్ లో బాధితుడు ఫిర్యాదు చేశాడు.సదరు ఉపాధ్యాయుడు కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్లుగా బాధితుడు తెలిపాడు.



# గజ్వేల్ పోలీసుల ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం

## - పాల్గొన్న సీఐ బానోతు సైదా



గజ్వేల్ రూరల్, మార్చి21,(తెలంగాణ పత్రిక): ఆశ, భయము అనే పేరుతో సైబర్ నేరస్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని గజ్వేల్ సీఐ బానోతు సైదా అన్నారు.గజ్వేల్ మండలం సంగుపల్లిలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దని, అకౌంట్ డీటెయిల్స్,పర్సనల్ డీటెయిల్స్ ల్ వ్యక్తులకు షేర్ చేయవద్దన్నారు.ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దని,ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖసాగరంలోకి ముంచవద్దన్నారు.స్కూల్ కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులదన్నారు.అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుగ్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, ప్రకాష్, ప్రసాద్, కనకయ్య, బిక్షపతి నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కాంప్లెక్స్ కోసం స్థల అన్వేషణ చేసిన కలెక్టర్

దుబ్బాక ప్రతినిధి, మార్చి 21 (తెలంగాణ పత్రిక):దుబ్బాక పట్టణంలో కొత్తగా కోర్టు కాంప్లెక్స్ నిర్మించడం కోసం కావలసిన స్థల అన్వేషణ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీతో కలిసి జిల్లా జడ్జి సాయి రమాదేవి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.జిల్లా జడ్జి మరియు జిల్లా కలెక్టర్ సంయుక్తంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు కమిటి మేరకు కోర్టు కంప్లెక్ కి 4 ఎకరాల స్థలం కేటాయించాలని దీనివల్ల న్యాయం కోసం వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపిన విధంగా దుబ్బాక జిల్లా న్యాయ, రెవెన్యూ, మున్సిపల్, ఆర్ అండ్ బి ఇతర అధికారులందరూ కలిసి ఇదివరకు కేటాయించిన 1.32 ఎకరంలలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భవనాలను అవసరమైన మేరకు ఆవరణలో గల స్థలాన్ని కుదించడమో లేక ఇక్కడ నుండి మార్చడం జరిపి అన్ని విధాల అనుకూలమైన స్థలాన్ని న్యాయస్థానం అధికారులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సర్వే అధికారులు దీనికి సంబంధించిన పూర్తి ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్అండ్ బి శాఖ వారు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారమే కోర్టు కాంప్లెక్స్ డిజైన్ ను రూపొందించాలని తెలిపారు. అతి త్వరలో స్థలాన్ని సేకరణ పూర్తి చేసి భవన నిర్మాణం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



అనంతరం జిల్లా కలెక్టర్ దుబ్బాక పట్టణంలోని పాత తహసిల్దార్ కార్యాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దుబ్బాక సమీకృత కార్యాలయ సముదాయాలను పరిశీలించి ఖాళీగా ఉన్న గదులలో ఇతర కార్యాలయాలకు కేటాయించేందుకు సంబంధిత అధికారులతో చర్చించాలని తహాశీల్దార్ సంజీవ్ కుమార్ కి తెలిపారు. వారి వెంట ఆర్డిఓ సదానందం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహాశీల్దార్ సంజీవ్ కుమార్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారానికి దూరమైన జాతులను రాజ్యాధికారంలోకి తీసుకు రావడమే బీఎస్పీ లక్ష్యం

## బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ) లో విద్యావంతులు బోరం లక్ష్మీ చేరిక బీ ఎస్ పీ జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్



చర్ల మార్చి 21(తెలంగాణ పత్రిక)మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆద్వర్యంలో కొత్తపల్లి పంచాయతీ, దాండుపేట గ్రామానికి చెందిన విద్యావంతురాలు బోరం లక్ష్మిని పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మహిళలు రాజకీయాలు చెయ్యడం ద్వారానే మహిళా సాధికారాత ఏర్పడుతుందని, అధికారానికి దూరమైన జాతులను రాజ్యాధికారంలోకి తీసుకు రావడమే బీ ఎస్ పీ లక్ష్యమని అన్నారు. విద్యావంతులైన బోరం లక్ష్మీ ఎస్ సీ, ఎస్ సీ, బీ సీలను ఐక్యం చేస్తుందని, పార్టీని బలోపేతం చెయ్యడినికి, బహుజనులు చైతన్యం చేస్తుందని, ప్రజలకు ఉన్నత మైనా సేవ అందిస్తుందని, వారికి అపారమైన నమ్మకం ఉందన్నారు. బోరం లక్ష్మీ కుటుంబానికి బీఎస్పీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్, పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎకుల వేంకటేశ్వర్లు, పార్టీ మండల కోశాధికారి పంభి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 80 లక్షల వ్యాయామంతో నూతన ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవం

## ఖమ్మం జిల్లా సూపరింటెండిగ్ ఇంజనీర్ ఇ .శ్రీనివాసచారి

ముదిగొండ తెలంగాణ పత్రిక ప్రతినిధి ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండలంలోని 33/11 కేవీ లక్ష్మీపురం విద్యుత్ ఉపకేంద్రం నందు సుమారు ఎనభై లక్షల వ్యయంతో "విద్యుత్ శాఖ వేసవి ప్రణాళికలో" భాగంగా ఐదు ఎం .వి .ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ను ను ఏర్పాటు చేయడమైనది.ఇట్టి పవర్ ట్రాన్స్ఫార్మర్ను ను ఖమ్మం జిల్లా సూపరింటెండిగ్ ఇంజనీర్ ఇ .శ్రీనివాసచారి ఈరోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ రానున్న వేసవి లో ఈ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వలన లక్ష్మీపురం ఉపకేంద్రం పరిధి లో నాణ్యమైన మరియు అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ను చేయడానికి దోహదపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ వేసవికాలంలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా జిల్లా వ్యాపితంగా కూడా ట్రాన్స్ఫార్మర్స్ మరియు లైన్స్ ఏర్పాటు చేసినట్లుగా



తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్/ఆపరేషన్ శ్రీ సిహెచ్ నాగేశ్వరరావు మరియు శ్రీ జె. భద్రు పవార్ డివిజనల్ ఇంజనీర్ యం. ఆర్. టి , శ్రీ ఏ రామదాసు ఏడిఈ ,భోజ్య ఏఇ ఏఈ ఏ. రాజేష్ ఎఇ మరియు స్థానిక ఎఇ ఎం శ్రీనివాస్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులు పవర్ ట్రాన్స్ఫార్మ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆనంద నిలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఎం. మను చౌదరి



కొండపాక, మార్చి21,(తెలంగాణ పత్రిక): శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కొండపాక లోని ఆనంద నిలయమును సందర్శించారు. ఆనంద నిలయం సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని చేరుకోగా ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కలెక్టర్ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా, పూలదండతో జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద నిలయంలో ఆవాసం ఉంటున్న వృద్ధుల గదులను, పరిసరాలను, వసతులను, డైనింగ్ హాల్ ను పరిశీలించి వృద్ధులతో సంభాషించి వారు ఆనంద నిలయంలో పొందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆనంద నిర్ణయం లోని బాలసధనంలో చిన్నారులు ఉండడానికి గల సౌకర్యాలను పరిశీలించి చిన్నారులతో సంభాషించి వారు భవిష్యత్తులో ఏం కావాలో అడిగి తెలుసుకుని భవిష్యత్తులో ఏ ఏ రంగాలలో విజయం సాధించాలన్న ఇప్పటినుండి కష్టపడి చదవాలన్నారు. క్రమశిక్షణ పాటిస్తూ వార్తాపత్రికల పఠనం చేయాలన్నారు.కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. ఒక కంప్యూటర్ ను విద్యార్థులకు అందిస్తానని తెలిపారు. ప్రధాన రహదారి నుండి ఆనంద నిలయం వరకు రోడ్డు నిర్మించాలని ట్రస్ట్ సభ్యులు కోరడంతో తాత్కాలిక గ్రావెల్ రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఈఈ గజ్వేల్చి రంజీవికి సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపాక తహసిల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీవో, ఆనంద నిలయం ట్రస్టు సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫారెస్ట్ డే



గజ్వేల్ టౌన్, మార్చి 21,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ ఫారెస్ట్ డే సందర్భంగా కళాశాల ఐక్యూఏసి ఆధ్వర్యంలో అడవుల ప్రాముఖ్యతపై అవగాహనాసదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం అధ్యక్షత వహించారు. అడవుల సంరక్షణ మన సమాజానికి, ప్రకృతికి, మానవజాతికి ఎంత ప్రధానమో ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ రఘువీర్ అడవులు ఆక్సిజన్ సరఫరాకు,వాయు కాలుష్యం తగ్గించుటకు,జల వనరులను పర్యవేక్షించేందుకు, అనేక వన్యప్రాణులకు ఆధారాన్ని కల్పిస్తూ కీలకపాత్ర పోషిస్తున్నాయి అని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కో ఆర్డినేటర్ ఎం ఎం లక్ష్మి,వైస్ ప్రిన్సిపల్ కమల క్రిస్టియన్ ,శ్రీలత ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి జయరాజు , టీఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ జె ఉమా రాణి,డాక్టర్ బాలచంద్రంతర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ హనుమంతు జన్మదిన వేడుకలు ఘనంగా



తెలంగాణ పత్రిక మార్చ్ 21రాయికోడ్ మండల కేంద్రము లో హస్నాబాద్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ హనుమంతు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు ప్రవీణ్ నాగార్జున శ్రీనివాస్ రెడ్డి సంతోష్ కుమార్ పటేల్, ఎంపిటిసి నిరంజన్ రాధాకృష్ణ స్కూల్ కరస్పాండెంట్ పాండు యువ నాయకులు మధుకర్ పటేల్ అంజి కురుమ

# ఫార్చున్ టయోట షోరూం ప్రారంభోత్సవం పాల్గొన్న వంటేరు ప్రతాప రెడ్డి

గజ్వేల్ టౌన్, మార్చి 21,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని ఐఓసి బిల్డింగ్ బ్యాక్ సైడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఫార్చ్యూన్ టయోటా షోరూమ్ గ్రామీణ మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి హాజరై, ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సీ రాజమౌళి,గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య,గుంటుకు రాజు,గంశెట్టి రవీందర్,మోసిన్,సిద్దిపేట షోరూం జనరల్ మేనేజర్ అశ్విన్, సిద్దిపేట షోరూం ఇన్చార్జి నరేష్తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం: కాంగ్రెస్



కొండపాక, మార్చి21,(తెలంగాణ పత్రిక): ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరంలాంటిదని,ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజా అఖిల్ యాదవ్ పేర్కొన్నారు. దుద్దెడ గ్రామానికి చెందిన కొప్పునూరు శివలీల భర్త వీరయ్య కుటుంబానికి శుక్రవారం దుద్దెడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 42500 వేల రూపాయల చెక్కును వాళ్ళ కుమారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఆరేపల్లి మహాదేవ గౌడ్,కొండపాక మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి,ఆరేపల్లి శ్రీనివాస్ గౌడ్,బూరుగుల రాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి నూరుద్దీన్,ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బూరుగుల కనకారావు,బాకీ రాజశేఖర్,గాజులపాటి కార్తీక్,మిద్దె సురేష్,దయ్యాల బద్రి,జిగురు యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను సందర్శించిన సీఐ




గజ్వేల్ రూరల్, మార్చి 21,(తెలంగాణ పత్రిక):పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో శుక్రవారం గజ్వేల్ మండలం అహ్మదిపూర్ జిల్లా ఉన్నత పాఠశాలను గజ్వేల్ సీఐ బానోతు సైదా సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు.

## అడిషనల్ కలెక్టర్ ను కలిసిన బీజేపీ నాయకులు



కుకునూరుపల్లి, మార్చి 21,(తెలంగాణ పత్రిక): ఇళ్ల మధ్యలో ఉన్న చర్చ విషయంలో చర్యలు తీసుకోవాలని కుకునూరుపల్లి బీజేపీ నాయకులు శుక్రవారం అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ కు ఫిర్యాదు చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ కు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మంద రాజు, రెడ్డమైన లింగం, కోరే సంతోష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల విషయంలో స్పందించిన కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి

సత్తుపల్లి, మార్చి 21 (తెలంగాణ పత్రిక)బీజేపీ బీజేఎంసీ ఆధ్వర్యంలో కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కి ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ మరియు ములుగు జిల్లాలకు సంబంధించి ఇళ్లు లేని బడుగు బలహీన వర్గాలకు ఇళ్లు మరియు పలు మౌలిక వసతులు కల్పించాలని లేఖ రాయడం జరిగింది. స్పందించిన కేంద్ర మంత్రి సెంట్రల్ హౌసింగ్ బోర్డు కి ఫార్వార్డ్ చేయడం చేయగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు.

## ఉచితంగా ఉచిత మిషన్స్, బ్యూటీ పార్లర్ శిక్షణ

పినపాక, మార్చి 21(తెలంగాణ పత్రిక) మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మిషన్స్, బ్యూటీ పార్లర్ శిక్షణను అందించడం అభినందనీయమని తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్ అన్నారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మహిళలకు టైలరింగ్,బ్యూటీపార్లర్ నిర్వహణలో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేము సైతం ట్రస్ట్ చైర్మన్ దోసపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కోర్స్ అనంతరం సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి, రెవిన్యూ సూపర్డెంట్ శీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, స్థానికులు పల్లవి, మూర్తి ,తదితరులు పాల్గొన్నారు



## జర్నలిస్టులకు నిరసన కార్యక్రమానికి

# వివిధ పార్టీల , సంఘాల మద్దతు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 21 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. గంగా హుస్సేన్ బస్తీ ప్రాంతంలో. జర్నలిస్టుల నిరసన కార్యక్రమాలకు మద్దతు తెలిపిన. వివిధ పార్టీ నాయకులు. జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం జర్నలిస్టు లు చేస్తున్న నిరసన కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపి, మద్దతు ప్రకటించాయి. బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు నవతన్ మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను వెంటనే తీర్చాలని, వారికి ఉచితంగా ఇండ్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. అవసరమైతే వారి పక్షాన ఆమరణ దీక్షకైన సిద్ధమని ప్రకటించారు. ఢిల్లీ నుండి గల్లి దాక నిత్యం సమాజంలో జరిగే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ , చాలి చాలని వేతనాలతో జీవితాన్ని గడుపుతున్న జర్నలిస్టు లకు ఇండ్ల స్థలం ఇచ్చి , రు. 5లక్షలు మంజూరు చేయాలన్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి , బీ సీ సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల రామనాధం, జర్నలిస్టు ల కార్యక్రమానికి హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఇండ్ల స్థలాలు జర్నలిస్టు ల హక్కు అని, వారికి సాధారణ రేట్ తో ఇండ్ల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ. 2.30కోట్లు కట్టాలని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అరకొర జీతాలతో సంస్థలలో పనిచేస్తున్న వారికి కోట్ల రూపాయలు చెల్లించాలనడం మూర్ఖత్వామన్నారు. జర్నలిస్టు ల న్యాయమైన కోరికను పార్టీ అధ్యక్షులు ఎం ఎల్ సీ కోదండరాం దృష్టికి తీసుకు వెళ్లి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ,రాష్ట్ర నాయకులు కె.వి, రంగా కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టు లు గత 10 సంవత్సరాలుగా ఆనేక ఉద్యమాలు చేస్తున్నారని, కానీ ఎకరానికి రూ. 2.30కోట్లు చెల్లించలనడం దుర్మార్గమని , వారికి పూర్తిగా ఉచితంగా స్థలం ఇవ్వాలని అదే విధంగా పీఎం,అవాస్ యోజన పథకం వర్తింపజేయాలి అని డిమాండ్ చేశారు. ఈ అంశం పై బీజేపీ అగ్ర నాయకుల దృష్టికి తీసుకు వెళతానని జర్నలిస్టు లకు హామే ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, రాయుడు నాగేశ్వర్ రావు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు జనుమల రమేష్, కల్లోజీ శ్రీనివాస్ , టీవీ, నాగ చారి, వి, సతీష్, జాన్సన్, సింగం అరుణ్ కుమార్, బి .రాందాస్, కే . శ్రీనివాస్, జోగాం తారక్, వట్టికొండ రవి, ఇళ్ళందుల దుర్గ, కొట్టే శివ శంకర్ ప్రభాకర్ రెడ్డి, రాము, ప్రవీణ్, కృష్ణారావు, రుద్ర రాజ శేఖర్, పోలిశెట్టి రాజశేఖర్, వీరు నాయక్, అఫ్జల్ పఠాన్, ఈశ్వర్, పురం శ్రీనివాస్, పిట్టల రమేష్, ఆనంద్, చింతల చిరంజీవి, బీర రవి, ఖాజా , సత్య ప్రకాష్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 21మార్చ్ ( తెలంగాణ పత్రిక) కొత్తగూడెంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థినిలకు అందిస్తున్న సదుపాయాల, వసతి గృహంలో ఉంటున్న వారి సంఖ్య గురించి హాస్టల్ వార్డెన్ మరియు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని అన్ని గదులను, మరుగుదొడ్లను, కిచెన్, త్రాగునీటి సౌకర్యం తదితర అన్ని సదుపాయాల్ని కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 140 మంది విద్యార్థులు కు కలిపి ఒకటే పెద్ద హాలు లో ఉండటం గమనించిన ఆయన గదులుగా పార్టీషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని హాల్లో ఎండ వేడి అధికంగా ఉండటం గమనించిన కలెక్టర్ థర్మకోల్ తో సీలింగ్ ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అన్ని గదులలో కూలర్లు రేపటిలోగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు త్రాగునీటి కొరకు ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడను పరిశీలించిన కలెక్టర్ ఎత్తు తక్కువగా ఉండటానికి గమనించి, విద్యార్థినిల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రహరీ గోడ పైన అదనంగా షీట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లో విద్యార్థులు భద్రతకు గాను సీసీ కెమెరాలు



ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థినిలు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం,శుద్ధ జలం అందించాలని వార్డెన్ కు సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎటువంటిఅసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట వసతి గృహం వార్డెన్, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి - ఆరోగ్య మహాసభలను జయప్రదం చేయండి

### టీజీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 21 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని.ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఈనెల 23న కొత్తగూడెం క్లబ్ లో జరుగనున్న ప్రకృతి - ఆరోగ్య మహాసభలను విజయవంతం చేయాలని, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, సంగం వెంకట పుల్లయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆశ్రమం ముఖ్య సలహాదారు వెంకట పుల్లయ్య పాల్గొని మాట్లాడారు. శారీరక, మానసిక ఆరోగ్యాలతో పాటు, పర్యావరణ ప్రకృతి పరిరక్షణలపై వక్తలు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్. జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజు ఐపీఎస్, శ్రీమతి జి.కవిత నాయుడు సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్), ఎల్ భాస్కర్ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అబ్దుల్ రహమాన్ కొత్తగూడెం డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ సుజాత లు పాల్గొని తమ సందేశాలు ఇస్తారని వెల్లడించారు. ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఒత్తిడిని జయించడం ఎలా, జల సంరక్షణ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం, ఆనందమయ జీవితం మొదలైన అంశాల పైన, ముఖ్య వక్తలుగా ప్రముఖ ప్రకృతి కవి, కాళోజీ అవార్డు గ్రహీత, కొత్తగూడెం ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు జయరాజు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్ట్, రెండు తెలుగు రాష్ట్రాల 'స్టెప్' సమన్వయకర్త, డా. ప్రత్యూష సుబ్బారావు., ప్రముఖ సీనియర్ సర్జన్, జాతీయ బాలోత్సవ్ కన్వీనర్ డా.వి. రమేష్ బాబు, సీనియర్ ఆకుపంచర్ తెరపిస్ట్ డా. అనిల్ కుమార్ తెంబరేని., జాతీయ జల సాధన సమితి అధ్యక్షులు, ఫ్లోరోసి స్ నివారణ ఉద్యమ నేత, సహజ అడవి సృష్టికర్త దుశర్ల సత్యనారాయణ, ప్రముఖ ప్రకృతి వ్యవసాయకులు, వరల్డ్ మిలీనీర్ రైతు అవార్డు గ్రహీత లోకసాని పద్మా రెడ్డి, సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వరరావు, లు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అన్ని రకాల ఆరోగ్యాల పైన, సమగ్ర మైనటువంటి అవగాహన పెంచుకునేందుకు, ప్రధానంగా మానసిక ఒత్తిడీలను జయించేందుకు, నాలెడ్జ్ సమూపార్జనకు ఈ సభలలో పాల్గొనాలని వెంకట పుల్లయ్య విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం క్లబ్లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరుగుతాయన్నారు. భోజన వసతులు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మహాసభ పర్యంతం ఆరోగ్య కార్యకర్తల, గాయకుల, గేయాలు పాటలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆశ్రమ సలహాదారు జినుగు బాలశౌరి, కోఆర్డినేటర్ జి. సుగుణ రావు, కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, తుంపురు శివ,సబ్బన రాజేష్, కొత్తపల్లి రమేష్ బాబు, శంకర్ బంగారి, దయానంద సాగర్, కృష్ణకుమారి లు పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండల

# కేంద్రంలో అక్రమ ఇసుక తోలకాలు

### చోద్యం చూస్తున్న రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది-మామూలు మత్తులో అధికారులు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 21 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. రాఘవాపురం వాగు నుండి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తుండగా. అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వివరిస్తున్నారు. ఒకపక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇసుక అక్రమార్కులపై. ఉక్కు పాదం మోపాలని. ఆదేశించిన గాని. అధికారులు చూసినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా సుజాతనగర్ తాసిల్దారు చొరవ తీసుకొని. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న దళారులపై చర్య తీసుకోవాలని. ట్రాక్టర్లను సీజ్ చేసి. జరీ మన విధించే విధంగా చర్య తీసుకోవాలని. ఈ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారి వెంబడి. నిత్యం ఇసుక సరఫరా చేస్తుండగా. పోలీసులు కనుసనల్లో జరుగుతున్న. చూసి ఉన్నట్టుగా వివరిస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని. ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నా రు.



## మొదటి రోజు ప్రశాంతంగా ముగిసినవి పది పరీక్షలు

### - మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్



దుబ్బాక ప్రతినిధి, మార్చి21 (తెలంగాణ పత్రిక): పదవ తరగతి వార్షిక పరీక్షలకు గాను దుబ్బాక లో నాలుగు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించినట్లు శుక్రవారం దుబ్బాక మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక బాలికల ఉన్నత పాఠశాల, దుబ్బాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లచ్చపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లచ్చపేట ఆదర్శ మోడల్ పాఠశాల నాలుగు పరీక్ష కేంద్రాలలో 859 మంది విద్యార్థులు హాజరయ్యారని ఒకరు గైరు హాజరు అయ్యారనీ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ యాదవరెడ్డి మండలంలో పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారని తెలిపారు.

## భవిష్యత్తు తరాల కోసం అటవీ వ్యవస్థ కీలకం : ఎఫ్ ఆర్ వో తేజస్విని.




పినపాక., మార్చి 21(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, భూపాలపట్నం గ్రామంలో గల అటవీశాఖ కార్యాలయం నుంచి కార్యాలయ సిబ్బంది ఎఫ్ ఆర్ ఓ తేజస్విని ఆధ్వర్యంలో మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం క్రాస్ రోడ్డు కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవుల ప్రాముఖ్యత , వాతావరణంలోని మార్పులు, జీవన వైవిధ్యంలోని సమతుల్యత దెబ్బతినకుండా అడవులు ఎంతో తోడ్పడతాయని, అడవుల పెంపకం వలన సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు ఎంతో సహకారంగా ఉంటుందని, గ్రామాల్లో మొక్కల పెంపకం, నేటి మానవ అవసరాలకు కనుమరుగైపోతున్న అటవీ విస్తీర్ణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ ర్యాలీలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



వేంసూరు, మార్చి 21, (తెలంగాణ పత్రిక),వేంసూరు మేజర్ పంచాయతీ గ్రామం లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 42% బిసి రిజర్వేషన్ ను అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన సందర్భంగా మరియు ఎస్సి, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ లకు కార్పొరేషన్ ద్వారా 6 వేలు కోట్ల రూపాయలు రాజీవ్ యువ వికాస్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు అందిస్తున్న సందర్భంగా వేంసూరు మండలం బీసీ సంఘం మరియు వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు ఎస్సి, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దిశెట్టి సామేలుని కలిసిన అన్నపురెడ్డిపల్లి మండల బీజేపీ మాజీ అధ్యక్షులు



సత్తుపల్లి, మార్చి 21 (తెలంగాణ పత్రిక)బీజేపీ అన్నపురెడ్డిపల్లి మాజీ మండల అధ్యక్షులు ఈదురి దేవి బాల కిరణ్ శర్మ మరియు బీజేపీ అన్నపురెడ్డిపల్లి మండల జనరల్ సెక్రటరీ వడ్లనపు సాయి కుమార్ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, సరోజనపురం గ్రామంలో బీజేపీ బీజేఎంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బీజేఎంసి అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షులు గాదె సత్యం తదితరులు పాల్గొన్నారు.

